RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :113 శుక్రవారం , ఆగుష్టు 08, 2025, పేజీలు -20 వెల :5/-

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

-సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ



వివరాలు2లో

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం



2లో..

-కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం-



## బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

- మిగతా2లో

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

-చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ- 2లో..

-పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల





## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

-అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే

-కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి



**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శిశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

-వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం

-ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



వివరాలు2లో

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

-సిఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్స్‌లర్-

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ- ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్స్‌లర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

-నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహరణ

-సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక




**న్యూఢిల్లీ ,ఆగస్ట్7(ఆర్ఎన్ఎ):** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ ప్రక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. - మిగతా2లో

## ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

-బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జన్నార్ హెచ్చరిక 2లో..

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్7:

చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్ధిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్7:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

# కరెంటు మోటార్ దొంగల్ని పట్టుకున్న కూసుమంచి పోలీసులు



(తెలంగాణ పత్రిక )జూన్ 8

తేదీ. 7.08.2025 న ఉదయం కూసుమంచి నుండి నాను తండా వెళ్ళు రోడ్డు శివాలయం దగ్గర వాహనములు తనికి చేస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ పైన ప్లాస్టిక్ బస్తాలతో వస్తూ మమ్మల్ని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, మాకు అనుమానం వచ్చి వారిని పట్టుకొని విచారించగా కరెంటు మోటార్లు మరియు వాహనం టైర్లు దొంగతనం ఒప్పుకొనగా ఈశ్వరమాదారంలో దొంగతనం చేసిన 5 కరెంటు మోటార్లు మరియు హట్యా తండ పరిదిలోని పాలేరు చిన్న కాలువ మీద దొంగతనం చేసిన 7 కరెంటు మోటార్లు ఒప్పుకోనగా వారి వద్ద నుండి 14 KG ల కాపర్ వైర్, 7 కరెంటు మోటార్లు, 3 టైరులు మరియు వారు దొంగతనంకు ఉపయోగించిన 3 మోటార్ సైకిల్ స్వాదిన పర్చుకొని అట్టి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనది. కరెంటు మోటార్లు మరియు వాహనం టైర్లు దొంగతనం నిందితుల వివరాలు: 1). పుట్ట నరేష్ ఏ శ్రీను S/O రాములు, 27సం.లు, కులం: ముదిరాజ్, కూలి R/o వెంకటాపురం పోచారం, కూసుమంచి మండలం 2). యాట రాజు S/O అంజయ్య, 24సం.లు, కులం: ముదిరాజ్, కూలి, R/o వెంకటాపురం పోచారం, కూసుమంచి మండలం టైర్లు దొంగతనం నిందితుడు వివరాలు 3).నిమ్మల రమేష్ S/O వెంకన్న,40సం., ముదిరాజ్, కూలి R/o వెంకటాపురం పోచారం, కూసుమంచి మండలం

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ

# బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

-మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్7:

టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడ నుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని,ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్దంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే అని మోడీ స్పష్టం చేశారు.

# సరోగసి ఎర వేసి సర్వం దోచేసింది.అందర్నీ వాడేసిన డాక్టర్ నమ్రత

**-వెలుగులోకి వస్తున్న సృష్టి ఫెర్టిలిటీ' అకృత్యాలు..!**
**-సరోగసి పేరుతో 80 మంది పిల్లలను విక్రయించిన డాక్టర్ నమ్రత**
**-సృష్టి తో రూ.20 కోట్ల వరకు నమ్రత వసూళ్లు..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్07తెలంగాణ పత్రిక :**

తన స్వార్థం కోసం అందర్నీ అడ్డగోలు గా వాడేసుకుంది నమ్రత. కాసులకు కక్కుర్తి పడి కొందరు,తెలియకుండామరి కొందరు కేసులో ఇరుక్కున్నారు.వీరంతా ఎంతోమంది చిన్నారులను తల్లి ఒడికి దూరం చేశారు. సరోగసీ ఎరవేసి ఎందరోదంపతులను మనోవేదనకు గురిచేశారు.అనస్తీసియా, గైనాకాలజీ డాక్టర్లు,ఏఎన్ఎంలు వీరంతా క్రిమినల్సే. మరి ఎవరెవరు.ఏ స్థాయిలో ఇరుక్కున్నారో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..! అద్దెగర్భం ముసుగులో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు చేసిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.తాను చేసిన పాపాల్లో చాలా మంది డాక్టర్స్‌ని భాగస్వామ్యం చేసింది నమ్రత.ఈ కేసులో తాజాగా వెలుగులోకి వచ్చిన మరో కొత్త విషయం ఏమిటంటే, నమ్రత సికింద్రాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ గైనకాలజిస్ట్‌కు తెలియకుండానే ఆమె లెటర్ హెడ్‌లను ఉపయోగించింది.ఆ డాక్టర్ పేరు మీద నమ్రత పలువురికి ఇంజెక్షన్లు, మందులు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన పేరుతో ఉన్న లెటర్ హెడ్ చూసి గైనకాలజిస్ట్ ఆశ్చర్యానికి గురయ్యారు. నమ్రతపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.ఇలా తన స్వార్థం కోసం అందర్నీ అడ్డగోలుగా వాడేసింది నమ్రత. కొంతమంది డాక్టర్స్ నమ్రత విసిరే కాసులకు కక్కుర్తి పడి కేసుల్లో ఇరుక్కుంటే, మరికొందరు డాక్టర్లను తన స్వార్థం కోసం వాడుకొని బుక్ చేసింది.ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ కేసులో పలువురు డాక్టర్స్ అరెస్ట్ అయ్యారు.ఈ కేసులో గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేసిన 8 మందిలో డాక్టర్స్ కూడా ఉన్నారు. రవి ఇతను అనస్థీషియా డాక్టర్. రమ్య విశాఖలో పనిచేస్తున్న డాక్టర్,




అనుశ్రీ ఇమే కూడా ఓ డాక్టరే.అంతకంటే ముందు డాక్టర్ విద్యాలత ను అరెస్ట్ చేశారు పోలీసులు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పర్మిషన్లు కూడా విద్యాలత పేరు మీదనే తీసుకున్నట్లు గుర్తించారు. గాంధీ ఆస్పత్రిలో అనస్థీషియా డాక్టర్‌గా కొనసాగుతున్న సదానందానికి కూడా ఈ కేసులో కీలకపాత్ర ఉంది. ప్రతీ ఆపరేషన్ వెనక అనస్తీసియా డాక్టర్ సదానందం పాత్ర ఉన్నట్లు తేలింది. అనస్తీసియా,గైనాకాలజీ డాక్టర్లు, ఏఎన్ఎం లు,ఏజెంట్లు,ఆశా వర్కర్లు ఇలా మొత్తం 27 మందిని నమ్రత క్రిమినల్స్‌గా మార్చేసింది. తాజాగా పలు రాష్ట్రాలకు చెందిన 9 మంది ఏజెంట్లను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్టులు 26కి చేరాయి.వీరంతా నమ్రత ఇచ్చే డబ్బులకు ఆశ పడి ఎంతోమంది చిన్నారులను తల్లి ఒడికి దూరం చేశారు.సరోగసీ ఎరవేసి ఎందరో దంపతులను మనోవేధనకు గురి చేశారు. కాసుల కక్కుర్తితో అడ్డదారి తొక్కారు.తల్లి పిల్లల్ని వేరు చేస్తున్నామనే మానవత్వం మరిచారు.తప్పొప్పుల విచక్షణ గాలికొదిలేసి సంతానలేమిని సొమ్ము చేసుకునేందుకు ఎన్నో అక్రమాలకు తెరలేపారు.పోలీసులు దర్యాప్తులో వెలుగుచూస్తున్న కొత్త విషయాలు ప్రస్తుతం ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. ఇన్నేళ్లుగా సరోగసీ ముసుగులో బాధితులకు అందజేసిన శిశువులను ఎక్కడ నుంచి తీసుకొచ్చారు..? ఎంత మందికి ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు..




**-సరోగసి పేరుతో 80 మంది పిల్లలను విక్రయించిన డాక్టర్ నమ్రత..**

సరోగసి పేరుతో 80 మంది పిల్లలను విక్రయించిన డాక్టర్ నమ్రత సృష్టి ఫర్టిలిటీ మోసం కేసులో డాక్టర్ నమ్రత పాపాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నమ్రత సరోగసీ పేరిట దంపతుల నుంచి రూ.30-40 లక్షలు వసూలు చేసి, అక్రమంగా శిశువులను కొనుగోలు చేసి అప్పజెప్పినట్లు అధికారులు వెల్లడించారు.ఇప్పటివరకు 80 మంది దంపతులకు ఇదే తంతు సాగినట్టు దర్యాప్తులో వెల్లడైంది.80మంది పిల్లల వ్యవహారం బయటపడటంతో ఆ వివరాలు రాబట్టేందుకు ఆమెను మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ వేశారు.

**-సృష్టి కేసు.. రూ. 20 కోట్ల వరకు నమ్రత వసూళ్లు..**

హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ ఒక్కో శిశువును రూ.4లక్షల నుంచి రూ.5లక్షలకు కొని సరోగసి పేరుతో రూ.30 నుంచి 50 లక్షలకు విక్రయించింది.నమ్రత బ్యాంక్ ఖాతాలపై పోలీసులు ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేయనున్నారు.నమ్రత ఇప్పటి వరకు రూ. 20 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసుల నిర్ధారణకు వచ్చారని సమాచారం..సృష్టి ఫెర్టిలిటీ పై మరిన్ని విశేషాలతో మరో సంచికలో

# తెలంగాణను దోచుకుంటున్న 20 మంది సీమాంధ్రులు..!!

**-సోషల్‌మీడియాపై సీఎం తీరు సరికాదు**
**-రేవంత్ పై రాజగోపాల్‌రెడ్డి మళ్లీ ఫైర్...**
**-టైం వచ్చినప్పుడు బండారం బయటపెడ్త..**
**-భూములు, కాంట్రాక్టులు, ఇసుక లూటీ...**
**-మూడున్నరేండ్లే రేవంత్ ముఖ్యమంత్రి..!**
**-ప్రతిపక్షాన్ని తిట్టడం తప్ప చేస్తున్నదేంది..?**
**-సీఎం తన భాషను మార్చుకోవాలి..**
**-ఆవేశపూరిత ప్రసంగాలతో ఒరిగేదేంది..?**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్07 తెలంగాణ పత్రిక :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే తెలంగాణలోనూ 20 మంది సీమాంధ్ర పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని దోచు కుంటున్నారని,సమయం వచ్చినప్పుడు వారి బండారం బయట పెడతానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.వారందరూ కలిసి తెలంగాణ సంపదను లూటీ చేస్తున్నారని, కాంట్రాక్టులు,భూములు,ఇసుక మాఫియా విషయాల్లో కానీ,తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు అన్యాయం చేసే పని ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతానని చెప్పారు. గతంలో మాదిరిగా సీమాంధ్ర పెట్టుబడి దారులు వచ్చి తెలంగాణలో కోట్ల రూపాయలు దోచుకుంటామంటే కుదరదని స్పష్టంచేశారు.అవసరమైతే ఇంకో పోరాటం చేస్తాం కానీ భయపడేది లేదని తేల్చి చెప్పారు.పదవుల కోసం దిగజారి ప్రవర్తించలేమని చెప్పారు.తెలంగాణ ప్రజల కోసం ఎటువంటి త్యాగమైనా సిద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు రజనీకాంత్ ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండేది మరో మూడున్నరేండ్లు మాత్రమేనని, ఆ తర్వాత ఎవరు అనేది ఎన్నికల తర్వాత చూద్దామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప ప్రభుత్వం ఏర్పడిన ఈ 20 నెలల్లో ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రతిపక్షాన్ని తిట్టడం, ఆవేశపూరిత ప్రసంగాల వల్ల ఉపయోగమేంటని నిలదీశారు. ప్రజలు కూడా ఇదే విషయాన్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మాటలు తగ్గించి, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా ఏం చేస్తారో చెప్పాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీఎం




రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ప్రజలు చెప్పిందే తాను చెప్తున్నానని, తాను వ్యక్తిగతంగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. సీఎం ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలని సూచించారు. రేవంత్‌రెడ్డి తన భాష మార్చుకోవాని సూచించారు. తనకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసిందని మరోసారి గుర్తుచేశారు. తన మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తెలియదని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

**బీఆర్ఎస్‌లోకి వెళ్తే ఎప్పుడో మంత్రి పదవి వచ్చేది...**

తాను బీఆర్ఎస్‌లోకి వెళ్లి ఉంటే కేసీఆర్ తనకు ఎప్పుడో మంత్రి పదవి ఇచ్చేవారని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తినైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉండేవాడినే కాదని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడుకు తీసుకొచ్చానని చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానం హామీ మేరకే కాంగ్రెస్‌లోకి వచ్చి పోరాటం చేస్తున్నానని, ప్రజల పక్షాన పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి 20 నెలలైనా తనకు మంత్రి పదవి రానందుకు బాధలేదని చెప్పారు. ఖాళీగా ఉన్న మంత్రి పదవులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా జరిపించాలని పేర్కొన్నారు. భాష, హావభావాలు మార్చుకుని మంత్రివర్గంలో అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని రేవంత్‌కు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారని, అవినీతికి పాల్పడిన వారిని శిక్షిస్తామని అన్నారని, కాబట్టి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.రేవంత్‌ను విమర్శించడం లేదు సీఎం రేవంత్‌రెడ్డికి తాను సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తున్నానని, విమర్శలు చేయడం లేదని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సీఎం అయినా, మంత్రులైనా డిజిటల్ మీడియా సోదరులను అవమానించ కూడదని హితవు పలికారు.ఉద్యమంలో బాసటగా నిలిచిన సోషల్ మీడియాపై సీఎం వ్యాఖ్యలు సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో డిజిటల్ మీడియా పని చేసిన తీరును ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. పోరాడిన డిజిటల్ మీడియా ప్రతినిధులను గౌరవించుకోవాలి తప్పితే అవమానించడం సబబు కాదని పేర్కొన్నారు. సోషల మీడియా విషయంలో 'ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న' అన్నట్టు రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ఎవరి సొత్తు కాదని, అహంకారపూరిత పాలన చేయడం మంచిది కాదని హితవు పలికారు.ఇది త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రమని, రాష్ట్ర సాధనలో ప్రతి ఒకరి పాత్ర ఉందని గుర్తుచేశారు. అధికారం, పదవులు శాశ్వతం కాదని అన్నారు. తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని కోరుకుంటున్నదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌కు వచ్చానని, బీజేపీలో తనకు మంచి గౌరవం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వచ్చానని చెప్పారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి డిజిటల్ మీడియాను ఉద్దేశించి చులకనగా అవమానకరంగా మాట్లాడితే బాధనిపించి మంచి పద్ధతి కాదని ట్వీట్ చేశానని స్పష్టం చేశారు. అవినీతి రహిత పాలన సాగించే ప్రభుత్వమే మనకు కావాలని, అటువంటి పాలకులే కావాలని రాజగోపాల్‌రెడ్డి వివరించారు.

**డీకే శివకుమార్‌తో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి భేటీ**

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు.ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం హైదరాబాద్ వచ్చిన డీకే శివకుమార్ తో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయాల గురించి వీరు చర్చించినట్టు సమాచారం.ఎన్నికల సమయంలో పార్టీలో చేరేటప్పుడు అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని తన తర్వాత పార్టీలోకి వచ్చిన వారికి కూడా పదవులు ఇస్తున్నప్పటికీ తనకు మాత్రం ఇవ్వడంలేదని ఈ సందర్భంగా డీకే కు వివరించినట్టు తెలిసింది.అధిష్ఠానమే మాటతప్పితే పార్టీ క్యాడర్‌కు నమ్మకం పోతుందన్న విషయాన్ని హైకమాండ్‌కు గుర్తుచేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు..

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ

**రాయికల్ ఆగష్టు 07(తెలంగాణ పత్రిక):**

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733



లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు. 1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని



సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మ్యాకల కాంతారావు,గాజంగి అశోక్,బొమ్మ కంటి గోపాల్, సభ్యులు మచ్చ నారాయణ,మామిడాల లక్ష్మీనారాయణ,వాసం స్వామి,దాసరి గంగాధర్, మచ్చ శేఖర్ ,దిలీప్,లక్ష్మీనారాయణ,ప్రభాకర్,గంగన్న,మధు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపాకలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**ఇల్లంతకుంట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్ వాడి టీచర్ మీసాల హంసలీల మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవని అందుకే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.డబ్బా పాలు వాడేవారు కొంచెం జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తల్లులకు, బాలింతలకు, గర్భవతులకు తల్లి పాల విశిష్టత గూర్చి అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ తో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆయా అంజలి మరియు తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్07తెలంగాణ పత్రిక :**

ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గురువారం గాంధీ ఆసుపత్రి పిల్లల వైద్య విభాగం,ఐఎపిటిసిబి ఆధ్వర్యంలో బ్రెస్ట్ ఫీడింగ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు..ఈ ర్యాలీలో గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి,పిల్లల విభాగాధిపతి డాక్టర్ కె.వాసుదేవ్,డాక్టర్ జార్జ్,డాక్టర్ ఆర్.సత్యనారాయణ,గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్ జానకి,డాక్టర్ శిరీష,ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్,ఆర్ఎంఓ డాక్టర్ సుధార్ సింగ్,నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ ,పిల్లల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు,పీజీవిద్యార్థులు, హౌస్ సర్జన్లు,నర్సింగ్ విద్యార్థినిలు,బ్రెస్ట్ ఫీడింగ్ కౌన్సిలర్,ఇతర సిబ్బంది ఉత్సాహం గా పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతని వివరించి నినాదాలిస్తూ బ్రెస్ట్ ఫీడింగ్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు..

# ఓల్డ్ హైస్కూలును తనిఖీ చేసిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 7**





జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఓల్డ్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ గురువారం తనిఖీ చేశారు.ఉదయం విద్యార్థుల ప్రార్థన సమయంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.పాఠశాలలో లైబ్రరీ,ల్యాబ్ యొక్క వినియోగంపై ఆయన ఆరా తీశారు.గత మే మాసంలో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పై ఇచ్చిన శిక్షణ పాఠశాలలో ఏ మేరకు అమలు అవుతుందని తనిఖీ చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెస్సన్ ప్లాన్స్, టీచింగ్ డైరీలు, బేస్ లైన్ జవాబు పత్రాలను,భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు.అనంతరం ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గా ప్రసాద్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,మండల విద్యాధికారి చంద్రకళ,సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్,రాజేష్ పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**




**నేరేడుచర్ల: ఆగస్టు 7 తెలంగాణ పత్రిక**

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి ,హాస్పిటల్ మానేజ్మెంట్ బృందం వీరేంద్ర చారి ,క్లబ్ జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కీత కనకయ్య ,గ్యాట్ మెంబెర్ చిత్రం విశ్వనాథ్ ,క్లబ్ సభ్యులు గంధం శావయ్య,తుమ్మలూరి సైదిరెడ్డి,గ్రామపంచాయతి సెక్రటరీ మరియు సిబ్బంది,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగస్టు 07 :-**



బీసీ లకు 42% రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ లో తలపెట్టిన కాంగ్రెస్ పోరుబాట కార్యక్రమం లో భాగంగా రెండవ రోజునా మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, తలమడుగ మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తదితరులు.

# అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు



రాయికల్ ఆగస్టు 07 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సెక్టర్ అంగన్వాడీ కేంద్రం ఐదవ సెంటర్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేశారు .ముందస్తు రాఖీ పండగ సందర్భంగా రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు . ఈ సందర్భంగా భాగంగా తల్లిపాల గురించి మరియు ముర్రుపాల గురించి వాటి ప్రాముఖ్యత గూర్చి తల్లులకు వివరించారు.పోషకాహారం గూర్చి సలహాలు సూచనలు ఇచ్చారు . వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు గూర్చి మరియు దోమల నివారణ గూర్చి తీసుకునే ముందు జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కుంట సుజాత, మామిడి బుజ్జమ్మ, ఆశా కార్యకర్తలు రమాదేవి, సుమలత , గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే రోగనిరోధక శక్తి పెంపొందుతుంది



దేవరుప్పుల, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):

బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే ఆ బిడ్డకు రోగనిరోధక శక్తి పెంపొందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ వడ్లకొండ సావిత్రి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కామారెడ్డి గూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ సావిత్రి హాజరు కాగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి ముర్రు పాలు ఇవ్వాలని, ఆ బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు. ముర్రు పాలు బిడ్డకు సంజీవిని వంటి దన్నారు. బాల్యవివాహాలు జరపడం వల్ల ఆ కుటుంబాలు జీవితక

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు





తెలంగాణ పత్రిక,చందుర్తి మండలం,ఆగష్టు 07.(రిపోర్టార్ వంకాయల కార్తీక్)

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశ వర్కర్ గసికంటి జ్యోతి మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు మురిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు కలిసి తల్లుల ఇళ్లను సందర్శించి తల్లిపాల వారోత్సవాలు ప్రాధాన్యతను క్లుప్తంగా వివరించారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులకు సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని చెప్పుకొచ్చారు.అనంతరం అంగన్వాడీ సిబ్బంది గ్రామానికి చెందిన పోతుగంటి రఘుపతి పద్మ కూతురు పూజిత కు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత. ఎంపీ పిఎస్ రజిత,ఎ ఎన్ ఎం వజ్ర ఆశ జ్యోతి తల్లులు ఆశా వర్కర్ గసికంటి జ్యోతి తో పాటు తల్లులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వృక్షా బంధన్

-మొక్కలకు కూడా ప్రాణం ఉంటుందని

- ఆ మొక్క మనకు ప్రాణం పోస్తుందని ప్రతి ఒక్కరు గ్రహించాలి

-వృక్షో రక్షితి రక్షితః

-మొక్కలతోనే మానవ మనుగడ

కోదాడ : ఆగస్టు 07 ( తెలంగాణ పత్రిక )



పి ఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలకు ముందస్తుగా రాఖీ కట్టి వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మనుషులలోనే కాకుండా మొక్కలను కూడా సోదర భావంతో మన అన్న చెల్లెల్లను ఎలా చూసుకుంటామో మొక్కలను కూడా ఆ విధంగానే ప్రేమిస్తూ సోదర భావంతో చూడాలని ఆకాంక్ష భావంతో రక్షాబంధన్నీ ముందస్తుగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మానవ మనుగడకు మొక్కలే మూలం, వృక్షో రక్షతి రక్షితః , పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని తెలియజేస్తూ సందేశాత్మకంగా వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ తెలియజేశారు. పాఠశాలలో పుట్టినరోజు పండగలు ప్రత్యేక దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటి వాటిన రక్షించే బాధ్యతను స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు దానిని కొనసాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థులే గ్రీన్ టీమ్ గా ఏర్పడి పాఠశాలల మొక్కలు నాటి, వాటికి నీరు పోసి సంరక్షణ బాధ్యత స్వీకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో( సిజిఎన్) కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ కె. కోటయ్య ఉపాధ్యాయులు ఈ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కె ఖాజా మియా, ఎం .చిన్నప్ప, రవి , బడుగుల సైదులు, ముక్తార్, పద్మ ,సరిత,గ్రీన్ కమిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సోనాల మండలం కోట కే గ్రామంలో రూ 8 లక్షల నూతనంగా స్థాపించిన పౌల్ట్రీ మదర్ యూనిట్

-స్వయం సహాయక సంఘంలోని ఆదివాసి గిరిజన కుప్స్ శకుంతలను అభినందించిన...

-జిల్లా కలెక్టర్ రాజీర్ష షా

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 07 :-






గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద మహిళలు యూనిట్లు స్థాపనకు ముందుకు రావాలి......కలసి కట్టుగా సాగాలి.....రూ 8 పౌల్ట్రీ మదర్ యూనిట్ ను స్థాపించిన స్వయం సహాయక సంఘంలోని ఆదివాసి గిరిజన కుప్స్ శకుంతలను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజీర్ష షా ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలం లో కోట కే గ్రామంలో రూ 8 లక్షల నూతనంగా స్థాపించిన పౌల్ట్రీ మదర్ యూనిట్ ను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజీర్ష షా పిడి డిఆర్డిఓ రవీందర్ రాథోడ్ తో కలిసి కలిసి పౌల్ట్రీ మదర్ యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక స్వయం ఉపాధి కోసం యూనిట్ లూ పెట్టుకోవడానికి. ముందుకు బ్యాంక్ కాన్సెంట్ అనుసంధానంతో పీఎం ఎఫ్ఎంఈ పి ఎం ఈ జి పి ట్యాంక్ లింకేజ్ స్త్రీనిధి ముద్రా రుణాలతో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు. పౌల్ట్రీ మదర్ యూనిట్ స్థాపన కోసం కష్టపడి టి జి బి సోనాల బ్యాంక్ కాన్సెంట్ సహాయంతో పి ఎం ఈ జి పి రూపాయలు 5 లక్షలు ఈజీఎస్ నిధుల రూ 3 లక్షలు పౌల్ట్రీ షెడ్ నిర్మాణం కోసం మంజూరు కావడంతో.రూ 8 ఇంత పెద్ద షెడ్ నిర్మించుకోవడం చాలా గొప్ప విషయమని ఒక గిరిజన మహిళ ముందుకు పౌల్ట్రీ మదర్ యూనిట్ షెడ్ నిర్మించి స్థాపించుకోవడం సంఘములోని గిరిజన మహిళ కుప్స్ శకుంతల ఒక విజయాన్ని సాధించిన వారిగా ఆమెను జిల్లా కలెక్టర్ అభినందించారు. శకుంతల బాయి లాగానే అందరు మహిళలు అభిరుచి నైపుణ్యం ఉన్న రంగంలో యూనిట్లు స్థాపనకు తమ కాలపై తాము నిలిచి ముందడుగు వేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించే సంఘాలకు వడ్డీ లేని రుణాలను వర్తింప చేస్తుందని. సరియైన పద్ధతిలో వినియోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చెడు అందుబాటులకు దూరంగా ఉండాలని గ్రామంలో అందరూ పెట్టుకొని చెడు వ్యాసానాలకు తరిమికొట్టాలని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి నెల గ్రామ సంఘాల సమావేశాలు సక్రమంగా నిర్వహించుకొని బ్యాంకు నుంచి ప్రతి సంఘం తీసుకునే స్థాయికి ఎదగాలని అన్నారు. నెలకొన్న సమస్యలను కృషి చేస్తామని రేషన్ కార్డ్ పింఛన్లు రైతులకు పానాది వెళ్ళడానికి రోడ్ల నిర్మాణం కల్వరిట్ల ప్రాబ్లం పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు పి డి డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ఒక మారుమూల ఆదివాసి గ్రామాలలో పౌల్ట్రీ మదర్ యూనిట్ స్థాపనకు గిరిజన మహిళ అయినా కుప్పి శేకుంతల చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. కుప్స్ కుంతలాబాయిని ఇల్లు పెట్టుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ టీజీబీ సోనాల బ్యాంక్ మేనేజర్ నరేంద్ర శర్మ పీఎం ఎఫ్ఎంఈ పి ఎం ఈ జి పి స్కీమ్స్ గ్రౌండ్లో లో కృషి చేసిన టీజీబీ సోనాల బ్యాంక్ మేనేజర్ నరేంద్ర శర్మను జిల్లా కలెక్టర్ అభినందించారు. సోనాల బ్యాంక్ మేనేజర్ నరేంద్ర శర్మ మాట్లాడుతూ పీఎంఈజీపి స్కీం కింద రూపాయలను జిల్లా కలెక్టర్కు వివరించారు. కోటా కే మాజీ సర్పంచ్ రాజేశ్వరి మాట్లాడుతూ. 80% అంతేగా గిరిజనులు ఉన్నారని గ్రామంలో వారికి మౌలిక వసతులు కల్పన కోసం ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ప్రహరీ గోడ వాగుదాటడానికి కల్వర్ట్ నిర్మాణం అర్హులైన వికలాంగులకు పెన్షన్ మంజూరు. జిల్లా కలెక్టర్ ని కోరారు. మహిళా సంఘాలు గ్రామానికి వచ్చిన కలెక్టర్ ను బ్యాండ్ మేళ్లతో స్వాగతం పలికారు. అనంతరం పౌల్ట్రీ మదర్ యూనిట్ కేంద్రంలో పిడిడిఆర్డిఓ ఎంపీడీవో తాసిల్దార్ తో కలిసి జ్యోతినీ పౌల్ట్రీ మదర్ యూనిట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్. ఎస్ వి ఈ పి ఎ పి యం మాధవ్ బోథ్ మండల సమాఖ్య ఏపీఎం రతన్ సింగ్ ఈజీఎస్ ఏపీవో జగదేవ్ రావు ఐకెపి సిసిలు గంగాధర్ విజయలక్ష్మి శకుంతల పోసమ్మ గంగాధర్ సుభద్ర లక్ష్మయ్య సంజీవ్ ఐకెపి వివో ఏలు మాజీ సర్పంచ్ పూజ మహిళా సంఘాల సభ్యులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేత్వాన్ బౌద్ధ విహార్ గోపుర నిర్మాణం కొరకు పలు గోపురాల నమూనాల పరిశీలన

వాంకిడి.ఆగష్టు 7 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న జేత్వాన్ బౌద్ధ విహార్ గోపుర నిర్మాణం కొరకు మహారాష్ట్రలోని బౌద్ధ విహార్ పలు గోపుర నిర్మాణాలను బుధవారం భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు పరిశీలించారు. మహారాష్ట్రలోని రాజురా తహశీల్ లోని విరూర్ పంచాయతీలో గల కవీడ్ పేట్, సింధీ గ్రామాలలో ఇటీవల బౌద్ధమత సాంప్రదాయం ప్రతిబింబించే విధంగా నిర్మించిన బౌద్ధ విహారాలను పరిశీలించి, వాంకిడి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్నా జేత్వాన్ బౌద్ధ విహార్ కు సరిపడు గోపురం నిర్మాణంకు ఎత్తు వెడల్పు ,పొడవు ను బౌద్ధ సమాజ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కార్, వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాసకులు రమేష్ డోంగ్రె, బౌద్ధ విహార్ గుత్తెదారుడు నానాజీ మరియు సమాజ పెద్దలు ఉన్నారు.కొనసాగుతున్న వర్ష వాష్ మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బౌద్ధ మహాసభ వాంకిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34 వ వర్ష వాష్ విజయవంతం గా కొన...సాగుతున్నది. వర్షవాష్ లో భాగంగా 28 వ రోజు బుధవారం భంతేజి భరద్వాజ్ ద్వారా "బుద్ధుడు





మరియు అతని ధర్మము" గ్రంథ పఠనము చేశారు. అంబేద్కర్ యువజన ,సిద్ధార్థ యువజన, రమ బాయి మహిళా సంఘం నాయకులు మరియు శ్రావణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల రక్త నమూనా నిర్ధారణ

-శాస్త్రీయ చైతన్యానికి ఒక ముందడుగు

కోదాడ : ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక )



పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో బయాలజీ సబ్జెక్టు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రత్యేక శాస్త్రీయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రక్త నమూనాలు సేకరించబడిన తర్వాత, వారి వారి బ్లడ్ గ్రూపులు గుర్తించి తెలియజేయడం జరిగింది. కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య పరంగా అవగాహన, అలాగే శాస్త్రీయ దృష్టికోణం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల బాయి తెలిపారు.రక్తగ్రూప్ లను తెలుసుకోవడం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర వహిస్తుంది. శాస్త్రీయ బోధనకు ఇది ఒక ప్రాక్టికల్ ఉదాహరణ అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్ ధనమ్మ, శ్రీ కొండా వెంకయ్య, సమర్థవంతంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై విద్యార్థులకు సహకారం అందించారు.విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో సంతోషంగా పాల్గొని, తమ రక్త గ్రూప్‌ను తెలుసుకొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. వారికి ఈ సమాచారం లిఖిత రూపంలో అందజేయడం జరిగింది, తద్వారా భవిష్యత్తులో అవసరమైన సందర్భాల్లో ఉపయోగపడుతుంది పేర్కొన్నారు.

# మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో కోరుట్ల వ్యవసాయ సంచాలకులు ఆకస్మిక తనిఖీ



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 7

గురువారం రోజున కోరుట్ల వ్యవసాయ సంచాలకులు డి రమేష్ ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులు మరియు పిఎసిఎస్ గంభీర్ పూర్ తనిఖీ చేయడం జరిగింది దీనిలో భాగంగా ప్రైవేట్ షాప్ డీలర్లు యూరియాని ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ అమ్మకూడదని చెప్పారు రైతులు యూనియన్ అధికంగా వేయకుండా మోతాదులో వరికి ఎకరానికి సిఫారసు చేసిన మేరకు వాడాలని అది కూడా మూడు విడుదలుగా వేసుకోవాలని తెలియజేశారు డీలర్లు యూరియాతోపాటు ఎలాంటి వేరే ఇతర మందులు ఇవ్వవద్దు అని తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి

-బీజేపీ మండల అధ్యక్షుడు సౌళ్ళ క్రాంతి కుమార్

ముస్తాబాద్ ఆగష్టు 07(తెలంగాణ పత్రిక):

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో చేపట్టినంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మండల పార్టీ నాయకులతో కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశభక్తి మార్గంలో దేశ ప్రజలు నడవాలని,సంకల్పంతో దేశ ప్రధాని హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ నెల 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు.బూతు స్థాయి అధ్యక్షులు తప్పనిసరిగా ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో హర్ ఘర్ తిరంగ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 15వ తేదీన గ్రామాలలోని ముఖ్య కూడలిలు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేసేలా చూడాలని సూచించారు.దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గత నాలుగు ఏళ్లుగా హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని చేపడుతున్నారని వెల్లడించారు.ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా మండల నాయకులు కృషి చేయాలని మండల అధ్యక్షుడు సూచించారు.ఈ కార్యక్రమం లో హర్ గర్ తిరంగా జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,ప్రధాన కార్యదర్శి ఎదునూరి



గోపి,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,కోశాధికారి జిల్లెల్ల మల్లేశం,కార్యదర్శులు సర్దని నందం, ప్రశాంత్ రెడ్డీ,కుడుకల జనార్ధన్, మీసా శంకర్,కామిటికారి పద్మ,బాధ నరేష్,చిగురు వెంకన్న,ధీటి సత్తయ్య,మీసా స్వామి,పీరాల విజయ్,పిట్ల ఏల్లం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# "దాం" పత్యం" అనివార్యమేనా...?

**-పచ్చని కాపురంలో చిచ్చులెందుకు?**
**-అక్రమ సంబంధాలతో పెరిగిపోతున్న హత్యలు...**
**-అవగాహన లోపమే అగ్ని కేతనంగామారుతుందా?**
**-కాలం మారిందా లేక మనమే మారిపోయామా?**
**-నాడు హరిత కాపురాలు నేడు ఎందుకు వెల వెల బోతున్నాయి?**
**-ప్రేమ పేరుతో ప్రాణాలు పోతున్నాయా?**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

ఒకప్పుడు "పెళ్లి అనేది జీవితాంతం కలిసి ఉంటామనే భావన ఉండేది", కానీ ఇప్పుడు విడాకులు, విడిపోవడం, దూరంగా జీవించడం వంటి ధోరణులు పెరుగుతున్నాయి. దానికి ప్రధాన కారణాలు నేటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న సోషల్ భూతం. అవును నిజమే సోషల్ మీడియా అనేది నేటి సమాజంలో విడిపోవడానికి ముందు వరుసలో ఉంది. ఒకరి ప్రేమ మరొకరి ప్రాణం...తీస్తుందా? తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా అనేక కుటుంబాల్లో బార్య, లేదా భర్త గుట్టుగా వేరే వ్యక్తితో సంబంధాలు కొనసాగిస్తూ.... నిజం బయట పడిన తర్వాత హత్యలు జరుగుతున్న ఉదాహరణలు వందల్లో ఉన్నాయి. ఇది కేవలం పత్రికల్లో వచ్చే వార్తలే కాదు... సమాజంలోని మానవ సంబంధాల పతనం కూడా రోజు రోజుకు పెరిగిపోతుంది.

**సోషల్ మీడియా భూతం... మనుషుల్ని మృగాలుగా మారుస్తుందా?**

సామాజిక మాధ్యమాల ప్రభావం, ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, వంటి ప్లాట్ ఫామ్ లు కొత్త పరిచయాలకు వేదిక కావడం విశేషం.

సినిమాలు, సీరియల్స్ ప్రభావం అక్రమ సంబంధాలను గ్లామరస్ గా చూపించడం వల్ల సమాజంపై తప్పుడు ప్రభావం పడుతుంది.

సహజ జవాబుదారీతనంలో లోపం... తాము వేస్తున్న తప్పటడుగులవైపు కనీస బాధ్యత తీసుకోకుండా తాత్కాలిక కోరికలకు లోనవడం వంటివి కూడా మనుషుల్ని తప్పుదోవ, చెడు దారులవైపు నడిపిస్తున్నాయి.

**పల్లె నుంచి నగరాల దాకా ఒకటే ట్రెండ్...**

ఒకప్పుడు ఇటువంటి అక్రమ సంబంధాల విషయాలు పెద్దగా వినబడేవి కాదు. అయితే ఇప్పుడు చిన్న పట్టణాలు, గ్రామాలు, నగరాలు, అన్నిటిలోనూ ఈ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. మొబైల్, సోషల్ మీడియా, ప్రైవసీ పేరుతో పెరిగిన ఒంటరి సమయం వల్ల అనేక మంది ఈ మాయా బంధాల్లో పడి బయటికి రాలేక హత్యలు, ఆత్మ హత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సామాజిక మాధ్యమాల వల్ల సోషల్ మీడియా ఊబిలోకి చిక్కుకుని నలిగిపోతున్నారు.

**హత్యలలో పెరుగుతున్న దాంపత్య హింస...**

పోలీసుల రికార్డుల ప్రకారం గత ఐదేళ్లలో బార్య లేదా భర్త చేతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వీటిలో ఎక్కువ శాతం హత్యలకు ప్రధాన కారణం అనుమానం, అక్రమ సంబంధం, అవమానం. హత్యల తరువాతే నిజాలు వెలుగు చూస్తుండటంతో సామాజికంగా ఇది పెద్ద సమస్యగా మారింది. తన భాగస్వామి మరో వ్యక్తితో సంబంధం పెట్టుకున్నారని తెలిసి కొన్ని సందర్భాల్లో వ్యక్తులు తమ ప్రాణాలనే తీసుకుంటున్నారు. దంపతుల మధ్య నమ్మకం తుడిచిపెట్టుకుపోతే ఆ వేదనను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**హత్యలు ఎలా జరుగుతున్నాయంటే...**



జూన్ 25న ఇన్ స్టాలో యువకుడితో పరిచయం ఏర్పడి ప్రియుడితో కలిసి కన్నతల్లిని హతమార్చిన సంఘటన జీడిమెట్లలో జరిగింది. జులై 6 న ప్రియుడిపై మోజుతో భర్తను హత్య చేసిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జనవరి 15న నల్గొండ జిల్లా చిట్యాల మండలం లో ఓ యువకుడు, భార్య అక్రమ సంబంధం కొనసాగిస్తోందని అనుమానంతో ఆమెను గొంతు కోసి హత్య చేశాడు. ఫిబ్రవరి 26న హైదరాబాద్ మేడ్చల్ లో లక్ష్మి అనే మహిళ అక్రమ సంబంధాన్ని వ్యతిరేకిస్తున్నారనే కోపంతో ప్రియుడితో కలిసి తల్లి, అక్కను హత్య చేసింది.

జూన్ 17న గద్వాల్ లో తేజేశ్వర్ అనే ల్యాండ్ సర్వేయర్‌ను అతని భార్య, ప్రియుడు కలిసి హత్య చేయించారు. జులై 1న అయిజ లో వడ్ల సరోజా అనే మహిళను, ఆమె భర్త, కుమారుడు కలిసి అక్రమ సంబంధం పెట్టుకున్నారని నెపంతో హత్య చేశారు. జులై 10న ఘట్‌కేసర్ లో ఒక సెక్యూరిటీ గార్డ్‌ను అతని భార్య, కూతురు, కూతురి ప్రియుడు కలిసి హత్య చేశారు. జూలై 22న నల్గొండ నార్కట్‌పల్లి లో ఒక తల్లి తన ముగ్గురు చిన్నారులను హత్య చేసింది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి ఈ ఘాతుకానికి పాల్పడింది. జూలై 29న కరీంనగర్ లో ఓ మహిళ తన భర్తను హెర్బిసైడ్ ద్వారా హత్య చేసింది. ఆమె ప్రియుడు, మరో వ్యక్తి కలిసి కుట్ర చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మధ్య కాలంలో అక్రమ సంబంధాలతో చనిపోయిన వారి సంఖ్య కోకొల్లలు.

**బాధితుల జీవితాల్లో శాశ్వత ముద్ర... పిల్లలపై కూడా ప్రభావం**

అక్రమ సంబంధాలతో కేవలం ఇద్దరు వ్యక్తులు కాదు, వారి కుటుంబాలు, పిల్లలు, సమాజం కూడా ప్రభావితం అవుతుంది. హత్యలు జరిగిన కుటుంబాల్లో పిల్లలపై శాశ్వత మానసిక భారం ఉంటుంది. అవమానం, అనాధ భావన, వారిని జీవితాతం వెంటాడుతుంది. భయం, అసహ్యం, గందరగోళం లో తల్లిదండ్రుల్లో ఒకరు హత్యకు గురికావడం... లేదా చనిపోవడం వల్ల పిల్లలు విచిన్నమవుతారు. కుటుంబంపై, పెద్దలపై కూడా నమ్మకం కోల్పోతారు. తల్లిదండ్రుల్లో ఒకరు లేకపోవడం వల్ల తామెవరూ లేరన్న ఒంటరితనం పెరుగుతుంది. చదువుపై దృష్టి కోల్పోవడం మానసిక ఒత్తిడితో చదువులో వెనుక పడే అవకాశాలు ఎక్కువ. పాఠశాలలో తోటి విద్యార్థులతో ఎదురయ్యే వ్యతిరేకత బాల్యంలో తీవ్రమైన సంఘటనలతో చదువులో ఆసక్తి కూడా తగ్గిపోతుంది.

**చట్టపరమైన చర్యలు**

ఐపిసి 302 సెక్షన్ ప్రకారం ఉద్దేశపూర్వకంగా హత్య చేస్తే జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధిస్తారు. ఐపీసీ 306 ప్రకారం హత్యకు ప్రేరేపిస్తే పది సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు.

**అక్రమ సంబంధాలకు...పరిష్కార మార్గాల**

లిఓపెన్ కమ్యూనికేషన్ తో ఇద్దరూ కూర్చొని అనుమానాలు



ఉంటే మాట్లాడుకోవాలి.

లితల్లిదండ్రుల మధ్య సంప్రదింపులు, అవగాహన పెంపు అతి ముఖ్యమైనది మద్యం, ఆర్థిక సమస్యలు, లైంగిక అసంతృప్తి వంటివి సమస్యలుగా ఉంటే వాటిపై ఓపికగా చర్చించుకోవడం అవసరం.

**తలెత్తే ఒత్తిడులను కలసి ఎదుర్కొనాలని శ్రద్ధ. కౌన్సిలింగ్, వివాహ సమస్యల పై సలహా**

మ్యారేజ్ కౌన్సిలింగ్ ద్వారా దాంపత్య జీవితానికి స్పష్టత, సహనం ద్వారా, పరస్పర నమ్మకం పెరుగుతుంది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కౌన్సిలింగ్ సెంటర్ల ఏర్పాటు చాలా అవసరం. అక్రమ సంబంధాల తాలూకు చట్టపరమైన హెచ్చరికలు అక్రమ సంబందాల వల్ల జరిగే హత్యలు, ఆత్మహత్యలు, గృహ హింస వంటివి చట్టరీత్యా శిక్షార్హమైనవిగా ప్రజలకు అవగాహన కల్పించాలి. మహిళా కమిషన్, పోలీసు విభాగాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. లినైతిక విద్య, కుటుంబ విలువలు స్కూల్ స్థాయిలోనే పిల్లలకు ప్రేమ, నిబద్ధత, కుటుంబ విలువలు గురించి బోధించాలి. ఇంటర్ విద్యార్థులకి ఫ్యామిలీ రిలేషన్‌షిప్ అవగాహన సెషన్లు ఇవ్వాలి. సామాజిక అవగాహన కార్యక్రమాలు టీవీ, రేడియో, సోషల్ మీడియా ద్వారా నైతికమైన సంబంధాల ప్రాముఖ్యత గురించి ప్రచారం చేయాలి. అక్రమ సంబంధాల వల్ల సంభవించే నష్టాలపై రియల్ కేస్ స్టడీస్ ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఆధ్యాత్మికత, ధార్మికత పెంపు కుటుంబాల్లో ధార్మిక భావనలు పెరగడం వల్ల తప్పుదోవకి వెళ్లే అవకాశాలు తగ్గుతాయి. దేవాలయాలు, సంఘాలు సమాజ హితానికి సహకరించాలి. స్నేహితులు, కుటుంబ సభ్యుల మద్దతు కష్టకాలంలో దూరంగా కాకుండా, స్నేహితులు, బంధువులు మనసు బహిరంగం చేసుకునే వాతావరణం కల్పించాలి.

**సమాజంలో ప్రతి వ్యక్తి నైతిక బాధ్యతతో వ్యవహరించాలి**

ఇలాంటి ఘటనలు వింటూ ఉండే సమాజం మౌనంగా ఉండకూడదు. బాధితులకు మద్దతుగా నిలవాలి. బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అక్రమ సంబంధాలు ఒకరి జీవితాన్నే కాదు ఎన్నో జీవితాలను నాశనం చేస్తాయి. హత్యలు, ఆత్మహత్యలు అనే విషాదకథలుగానే మిగిలిపోతాయి. ప్రేమ, నమ్మకం ఉన్న బంధం లాంటిది ప్రపంచంలో ఇంకొకటి లేదు ఆ బంధాన్ని మనం సజీవంగా ఉంచుకోవడమే నిజమైన విజయంగా ఎంచుకోవాలి. నమ్మకాన్ని చంపే బంధం నిజమైన బంధం కాదు, నమ్మకానికి గౌరవం ఇస్తే... హత్యలు జరగవు. అక్రమ సంబంధాలు వాటి పక్షుల గూళ్ళలో అవి తిరిగినా తిరిగి తన జీవితాన్ని చిదిమేసే ఈ వ్యవహారాన్ని సమాజం ధైర్యంగా ఎదుర్కోవాలి. ఒక హత్య వెనక గల ప్రేమ కథను విని చలించకుండా, ఇలాంటి హత్యలు పునరావృతం కాకుండా చూడడమే నిజమైన బాధ్యత.

# పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనుల శంకుస్థాపనలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనుల్లో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు.



అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ గురువారం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు.

**-సాయి ఆశీస్సులతో దాతల సహకారం అన్నదానం పుణ్య కార్యం**
**-సాయి మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు**

కోదాడ : ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ సాయి మందిరంలో శ్రావణ గురువారం సందర్భంగా ముంద్రా రామారావు రమాదేవి, నలమోతు గిరిచంద్ర తేజస్విని, అనిల్ కుమార్ రమాదేవి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి సురేష్, రవీంద్రబాబు,రమేష్,చెరుకూరి ప్రభాకర్, సతీష్, పాపల్ల ప్రణీత్, పర్వాతనేని కృష్ణయ్య, శేషు, అర్చకులు సాయి శర్మ, శేషు నల్లపాటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## 40 సంవత్సరాలకు రేషన్ కార్డ్ పొందిన వ్యక్తి



కామారెడ్డి జిల్లా ఆగస్ట్ 7 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా ఉమ్మడి మాచారెడ్డి పాల్వంచ మండలం ఎల్పుగొండ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దాదాపుగా 90 మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. ఇట్టి పంపిణి కార్యక్రమం లో ఎల్పుగొండ నివాసి ఏక్బాల్ కు తను పుట్టి 40 సంవత్సరాలు పైబడిన ఇంతవరకు రేషన్ కార్డు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసే విషయఓ. ఇట్టి రేషన్ కార్డుల పంపిణీలో తనకు రేషన్ వచ్చినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజహార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ ప్రజలకుఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశాడు. కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్, దేవరాజ్, పరశురాములు, గిరిగంటి నరసింహులు, నవీన్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పిచ్చి మొక్కల తొలగింపు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 07 :-

ఇచ్చోడ మండలం లోని ప్రభుత్వ కళాశాల నందు పిచ్చి మొక్కలు అధికముగా పెరిగినందున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజునా ఉదయము 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గ్రౌండ్లో పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము నందు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెరుమండ్ల నారాయణ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ కళాశాలలో ఒక్కరు కూడా అటెండర్ లేనందున ఇబ్బంది పడుతున్నారు మరియు తాగునీటి వసతిని ఏర్పాటు చేసి మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరిచినట్లయితే విద్యార్థులు కళాశాల వాతావరణంలో ప్రశాంతమైన విద్యను అభ్యసించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు కావున నూతనంగా వచ్చిన కళాశాలను స్వాగతిస్తూ ప్రభుత్వమే దీనికి అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలని పిల్లల భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపక బృందం గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గుమ్మడి భీమిరెడ్డి సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్ రెడ్డి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు కొల్లూరి చంద్రశేఖర్ సామాన్ పెల్లి సుదర్శన్ పిల్లి నరేష్ పాల్గొన్నారు.

## దండేపల్లి మండల పలు గ్రామాలను సందర్శించిన కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక ఆగస్టు7 దండేపల్లి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దండేపల్లి మండల లోని వివిధ గ్రామాలలో పర్యటించారు. దండేపల్లి కేంద్రంలోని పి హెచ్ సి ని సందర్శించి రోగులతో మాట్లాడి సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. కర్ణపేట గ్రామంలోని కేజీబీవీ ని పరిశీలించారు. ఆ తర్వాత లింగాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. లింగాపురం లోని పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించారు. నర్సరీని సందర్శించారు. అనంతరం ధర్మరావుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆ తర్వాత ద్వారకా గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను పరిశీలించారు.,,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శంభిపూర్ క్రిష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.4,16,500/- సిఎం రిలీఫ్ ఫండ్ 12 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కొర్ర శంకర్ నాయక్, సాయి యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పాల్పనూరి దర్శన్ రెడ్డి, ఆకుల బాబు, మల్లేష్, సాయి ముదిరాజ్, నిజాంపేట్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కోరుట్ల ఆగస్టు 07 (తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షబందన్ వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ , పాఠశాల తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాటిపెల్లి మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తాం అని విద్యార్థుల్లో సోదర భావం, సామాజిక సమరసత ,జాతీయత, స్వదేశీ భావన ,ఆధ్యాత్మిక చింతన మరియు క్రమశిక్షణ పెంపోదించడం , దేశభక్తిని నింపడం, ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్కెం నాగరాజు, మంద వంశీకృష్ణ మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలకు ఐరన్ మాత్రలు పంపిని కార్యక్రమం

-భీమాగుట్ట లో మెడికల్ హెల్త్ క్యాంపు
-పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాబీకిరణ్ కుమార్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 07 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లోని స్థానిక పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాబీకిరణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలకు ఐరన్ మాత్రలు వేయడం జరిగింది.అలాగే మండలం లోని,గ్రామం,భీమాగుట్ట లో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాథోడ్ కైలాష్, (హెల్త్ అసిస్టెంట్), విజయలక్ష్మి ఏఎన్ఎం. అలాగే ఉపాధ్యాయులు ఆశాకర్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

సూరారం డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్ లో ఈత చెట్ల ప్లాంటేషన్



తుర్కపల్లి, ఆగస్టు 7( తెలంగాణ పత్రిక)

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఈత చెట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామానికి 500 మొక్కల చొప్పున 15 వేల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దీపిక, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసారథి ,ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఏపీఓ ఎర్ర నారాయణ ,ఈసీ సింగమలై యశోద, పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, పిఏ జ్యోతి, వెంకటేష్, హిమాం, మహేష్, కానిస్టేబుల్ అల్వాల సత్యనారాయణ, బాలరాజు, నరసింహులు, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మయ్య, కృష్ణ, రాజయ్య, సద్గురు, బాలయ్య పోచమ్మ ,మల్లేష్, నారాయణ, రాములు, మంజుల, కమలమ్మ, పాల్గొన్నారు

## బీజేపీ మండల కార్యశాల



తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, ఆగష్టు 07.(రిపోర్టార్ వంకాయల కార్తీక్)

చందుర్తి మండల కేంద్రం లో హర్ ఘర్ తిరంగా మండల కార్యశాల బీజేపీ నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల బీజేపీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అద్వర్యం లో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే కార్యక్రమాలను మరియు తిరంగా యాత్ర ర్యాలీ, మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొంచేట్టి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శులు మర్రి మల్లేశం, పెరుక గంగరాజు, కార్యక్రమ కన్వీనర్ మొత్కపల్లి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు లోకజు సతీష్,గాడికొప్పుల జీవన్,మట్కాం మల్లేశం,కార్యదర్శులు, బద్దం తిరుమల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్,నాయకులు చిలుముల హనుమయ్య చారీ, చింతకుంట గంగాధర్, బందెల వెంకటేష్,మహిపాల్ రెడ్డి పెరుక రంజిత్,బోరుగాయ తిరుపతి కూసుంబ లింగారావు,శ్రీహరి,సిరికొండ తిరుపతి,రాజు,గ్రామ బూత్ అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు అక్షరాస్యత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఇఓ

సంగారెడ్డి ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వం'ఉల్లాస్'కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులను అక్షరాశులుగా తీర్చిదిద్ది లక్ష్యంతో పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. డివో వెంకటేశ్వర్లు గ్రామాల్లోని మహిళా సంఘాలకు అక్షరాలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారకు దోహ దా పడుతుందని భావిస్తున్నారు. గ్రామాలలో నిరక్షరాశులు ఉన్నందువలనే ఈ యొక్క ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చొరబోతూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇకనుంచి మహిళలు అక్షరాసులుగా ఉండాలి కానీ నిరక్షరాశులుగా ఉండకూడదని లక్ష్యంతో ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు అక్షరాలు నేర్పియాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులందరూ శిక్షణ పొందిన తర్వాత ప్రతి గ్రామాల్లో నిరక్షరాశులు అయినటువంటి మహిళలకు అక్షరాసులుగా అద్దే బాధ్యత ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో మొదలుగా కొన్ని ప్రాంతాలకు ఎంపిక చేసి ఆ ప్రాంతాల వాసులను అక్షరాసులుగా దిద్ది అందరికీ తోడ్పడే విధంగా ఉంటుందని ఆయన తెలిపారు



మహిళా సంఘ సభ్యులు అక్షరాసులుగా తీర్చిదిద్ది లక్ష్యం

## మాదాపురం పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు



దేవరుప్పుల, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):

మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు ముందస్తు రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. అనంతరం హెడ్మాస్టర్ నల్ల లలిత మాట్లాడుతూ రాఖీ లేదా రక్షా బంధన్ అనేది అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ముల మధ్య ఉన్న స్నేహ బంధంతో పాటు రక్షణ బాధ్యతను తెలియజేసే పండుగ అని వివరించారు. ఈ పండుగను పాఠశాలలో జరపడం వలన విద్యార్థులు సోదరభావం, ప్రేమ, గౌరవం, ఐక్యత లాంటి విలువలను నేర్చుకుంటా రన్నారు. పాఠశాలలో స్నేహితులకు, సహచరులకు, లేదా జవానులకు రాఖీ కట్టడం వలన, విద్యార్థులు సార్వత్రిక సోదరభావాన్ని అర్థం చేసుకుంటారన్నారు. ఈ రాఖీ పండుగ వల్ల పాఠశాలలో ఆప్యాయతతో కూడిన గౌరవప్రదమైన వాతావరణాన్ని ఏర్పరచడానికి సహాయపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుర్జిత్, జీవన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన

ఇల్లంతకుంట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలియ చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకే పట్టం కట్టాలని అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాల గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు 9240015366 మిస్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చిమ్మరగొట్టు శ్రీనివాస్ గుంటి మహేష్ బూత్ అధ్యక్షులు చక్రాల కార్తీక్ ,చక్రాల రమేష్, దూది సుధీర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 7

సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి సెక్టార్లు రేచపెల్లి గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ వాణిశ్రీ గారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు పట్టించాలని ఆ పాలలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉండడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి మెరుగు పడటంతో పాటు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని మరియు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కాబట్టి ప్రతి బిడ్డకు డెలివరీ అయిన వెంటనే పాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదు అని ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ పోషక ఆహారము మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు సంతోష్ కుమార్,రవి ఏ.సి.డి.పి ఓ.మౌనిక ,సూపర్వైజర్ లత ఏఎన్ఎంస్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ జమున,సుజాత, స్వప్న, స్వరూప, జల, వినీల శారద,జమున,తల్లులు పిల్లలు పాల్గొన్నారు.





## సిద్దార్థ విద్యాలయంలో రక్షా బంధన్

భిక్నూర్, ఆగస్ట్ 07 (తెలంగాణ పత్రిక )

బిక్నూర్ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో రక్షాబంధనం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల లోని పిల్లలందరూ ఒక వద్దకు చేరి రక్షాబంధన్ కార్యక్రమాన్ని చూడముచ్చటగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణిమ విశిష్టతను వివరిస్తూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఒక కథ రూపంలో వివరించి తెలియజేశారు. ద్రౌపది శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం గురించి అత్యంత గొప్పగా ఇతిహాసాన్ని పిల్లలకు తెలియజేశాడు. శ్రీకృష్ణుడు శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన తర్వాత శ్రీకృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది అది గమనించిన ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీ కృష్ణుల వారికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తారు అని అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు అని పిల్లలందరికీ వివరించి తెలియజేశారు. అలాగే ఈ పండుగను కొన్ని కొన్ని ప్రాంతాలలో ఒక్కోరకంగా పిలుస్తారని ఒక ప్రాంతంలో శ్రావణ పౌర్ణమి అని జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తుంటారని తెలియజేశారు. రాఖీ అనగా రక్షణ బంధం అని ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ కాబట్టి ఈ పండుగ రోజు చెల్లి తన అన్నయ్యకు రాఖీ కడుతూ మహోన్నత శిఖరాలను అధిగమించాలని కోరుకుంటూ తన శ్రేయస్సును కాంక్షిస్తూ రాఖీ కట్టడం సాంప్రదాయం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్ మరియు సీనియర్ టీచర్స్ మోహన్ గౌడ్ రవి బాబు వసంతి కల్పన భాస్కర్ సర్దార్ శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## బాధితులను పరిమాసించిన మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

ఆగస్టు 7. (తెలంగాణ పత్రిక )

చిన్నశంకరంపేట మండలానికి 840 రేషన్ కార్డులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.చిన్నశంకరంపేట రైతు వేదికలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహితో కలిసి కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతోపాటు అరులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి ద్వారా వ్యాపారాలు వంటి సంక్షేమ పథకాలు మంజూరు చేసిందని నిరుపేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు అయిన ఇవ్వలేదని, డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని.అన్నారు. గత ముఖ్యమంత్రి మెదక్ జిల్లా ఎడపాయల దేవస్థానానికి సిఎస్ఐ చర్చికి ఎన్నడు రాలేదని తమ ప్రభుత్వం హాయంలో ఎడపాయల దేవస్థానానికి సిఎస్ఐ చర్చికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి అభివృద్ధికి నిధులు ఇచ్చాడని తెలిపాడు.ఇంకా కొంత మంది రేషన్ కార్డు లేని వారు ఉన్నారని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకుంటే వారికి రేషన్ కార్డులు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఒక ప్రామాణికమని ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, పౌరసరఫరాల అధికారి , తహసిల్దార్ మాలతి, డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ ఐ. రాజు మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పండుగ సంబరాలు

**-మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ కు రాఖీ కడుతున్న పాఠశాల మహిళా ఉపాధ్యాయులు**

కోదాడ : ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)

పిఎం శ్రీ జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పండుగ శుభ సందర్భంగా పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ కార్యక్రమం లో భాగంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎండి .సలీం షరీఫ్ కు మరియు పాఠశాల



ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయులు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల మధ్య సోదరి అనుభవ సంబంధాల ప్రత్యేకతను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి నిలు విద్యార్థులకు రాఖీ సోదర భావాన్ని ఆకట్టుకున్నారు. ఆగస్టు 8 ,9 ,10 తేదీలు వరుస సెలవులు రావడ వలన ముందస్తుగా గురువారం నాడు పాఠశాలలో రాఖీ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, భద్రత ప్రేమ సహకారం తోడ్పాటు అందించడానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం




కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 07 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నేతన్నలను కాపాడుకోవాలంటే వారు నేస్తున్న దుస్తులను ప్రతి ఒక్కరూ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని, ప్రస్తుత సమాజంలో అందరం కూడా వారు నేసిన దుస్తువులనే తీసుకోవాలని, అలాగే సమాజంలో నేతన్నలని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనిఅందులో భాగంగా నలుగురిని దాసరి నారాయణ, బండారి గంగాధర్, ఇప్పకాయల గంగారాం,బాల నర్సు ను సన్మానించడం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి గా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు శంకర్,చేనేత జిల్లా అధ్యక్షులు సబ్బాని ధర్మపురి ,రోటరీ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర చేనేత ఐక్య వేదిక ఉపాధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, జిల్లా సెక్రెటరీ భుస వెంకట స్వామి, ట్రెసరర్ సాప నర్సింలు రోటరీ సభ్యులు కసప వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ : ఆగస్టు 07(తెలంగాణ పత్రిక)



అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ శివారులోని అంజన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ టయప్ కంపెనీ బ్రాండ్స్ డాడీ రూపొందించిన ఆటో ఫెయిర్ ఎస్టింగ్ మిషన్ ప్రతి గృహంలో అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్, గ్యాస్, ఇతర అగ్ని ప్రమాదాలను ఈ యంత్రం నియంత్రిస్తుందని పేర్కొన్నారు. యంత్రం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం డెమోలో పాల్గొని విజయవంతంగా ప్రయోగం చేశారు. నల్గొండ సేల్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, కంపెనీ ప్రతినిధులు శైలేష్, దీపిక, అంజన్ గౌడ్, రాజశేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బీ ఎస్ ఎఫ్ క్యాంప్ లో వైభవంగా రక్షా బంధన్

**-సైనికులకు రాఖీలు కట్టిన మహిళా యాంకర్లు జర్నలిస్టులు స్థానికులు**

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక)

ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని కంకేర్ జిల్లా దుర్గ్ కొండల్ గుమ్రేడీ బీ ఎస్ ఎఫ్ క్యాంప్ లో రక్షా బంధన్ వేడుకలు వైభవంగా జరిగాయి.. అసిస్టెంట్ కమాండెంట్ రితిష్ కుమార్ ఆధ్వర్యంలోని సైనికులకు అక్కడి లోకల్ ఛానెల్ టీవీ యాంకర్ లు అలాగే న్యూస్ రిపోర్టర్స్ మహిళలు వచ్చి భారత సైనికులకు రాఖీలు కట్టారు.. అక్కడ తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా టెక్రియాల్ గ్రామానికి చెందిన బండి ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.. ఆయన తన క్యాంప్ లో జరిగిన ఈ రక్షా బంధన్ వేడుకలను తెలంగాణ పత్రికకు పంచుకున్నారు.. వాస్తవానికి సరిహద్దు దళాలు ప్రత్యేక బలగాలు కుటుంబాలకు దూరంగా దేశం కోసం సేవ చేస్తారు.. భార్య బిడ్డలే కాదు తల్లిదండ్రులు అన్నదమ్ములు అక్కాచెల్లెళ్ళు అందరికీ దూరంగా విధుల్లో నిమగ్నం అయి ఉంటారు.. అందుకే దేశ రక్షణ కోసం అంత



త్యాగం చేసే భారత జవాన్ లు తమకు అన్నదమ్ములుగా భావించారు అక్కడి సోదరీమణులు.. ముందస్తుగా భారత దళాలు ఉన్న క్యాంప్ నకు వెళ్లి సైనికులకు రాఖీలు కట్టారు.. స్వీట్లు తినిపించారు.. సంబరాలు జరుపుకున్నారు.. ఈ వేడుకతో ఒక్కసారిగా ఆ క్యాంప్ నిండుగా రాఖీ పండుగ



వాతావరణం నెలకొంది.. ఒక్క నిముషం ఇంట్లోనే ఉన్నామా సొంత సోదరి రాఖీ కట్టిందా అన్న భావన వారికి కలిగింది.. ఈ సంబరం అక్కడి సైనికులలో గుండెల నిండా సంతోషం నింపింది.. తమ కుటుంబాలు దూరంగా ఉన్నా రాఖీ కట్టుకోవడంతో లోటు కొంత తీరిందని ఆనందం వ్యక్తం చేశారు అక్కడి విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బండి ప్రభాకర్..

# గౌడు సమస్యలపై బైక్ ర్యాలీ





మంగపేట ఆగస్టు 07(తెలంగాణ పత్రిక)

మండలం పరిధిలోని కమలాపురం అంబేద్కర్ విగ్రహ సెంటర్ నుంచి మంగపేట మండల కేంద్రం వరకు కల్లుగీత కార్మికా సంఘం మంగపేట మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడు ఆధ్వర్యంలో గౌడుల సమస్యలపై గల వంద మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కల్లు గీతా కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యం గౌడ్ పాల్గొన్నారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీలో నివసిస్తున్నటువంటి కల్లుగీత కార్మికులు ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఏజెన్సీలో రద్దు చేసినటువంటి సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలని, సభ్యత్వాల నమోదు చేసి కల్లు గీతా కార్మికులకు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి వృత్తి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గౌడులకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కు అయినటువంటి గిరిజనులుగా గుర్తించడం అనేది వెంటనే అమలు చేయాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటను స్వయంగా తానే ముఖ్యమంత్రిగా ఉన్నాడు కాబట్టి వెంటనే నెరవేర్చి గౌడులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.వృత్తిరీత్యా ప్రాణ సంకటమైనటువంటి వృత్తిని కొనసాగిస్తున్న కళ్ళుగీతా కార్మికులు ప్రమాదవశాత్తు జారిపడితే ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు కాబట్టి సేఫ్టీ మోకులు అందించి ప్రమాదంలో చనిపోయినటువంటి వారికి ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని సంఘం తరఫున డిమాండ్ చేయడం జరిగింది . ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులందరూ గీత కార్మికుల కోసం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని మరిచి ప్రభుత్వ పాలన సాగిస్తున్న ధ్వంధ్వ నీతిని ఖండించడం జరిగింది. హామీలు నెరవేర్చకుండా ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికలలో తప్పకుండా కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్తామని గీతన్నలు ముక్తకంఠంతో డిమాండ్ చేయడం జరిగింది. ఆగస్టు 2 నుంచి 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో భాగంగా, కల్లుగీత కార్మిక అమరుల వ్యాధిలో ప్రతి మండలంలోని ప్రతి గీత కార్మికుడి సమస్యను గుర్తించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో ఈ బైక్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



గంగాధర ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లులు బిడ్డకు జననం అయిన గంట వ్యవధిలో మొదటిపాలను (ముర్రుపాలు) ఇవ్వాలని, అందులో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని సూచించారు. మొదటి ఆరు నెలలపాటు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని, ఏడవ నెల నుండి అదనపు ఆహారాన్ని అన్నప్రాసన రూపంలో ప్రారంభించాలన్నారు. తల్లిపాల వల్ల తల్లి, శిశువుకు కలిగే లాభాలు, బాటిల్ పాల వల్ల కలిగే నష్టాలపై తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నర్సింగరాణి, సూపర్వైజర్ రేణుక, డాక్టర్ శిరీష, హెల్త్ సూపర్వైజర్ అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, ఎల్లమ్మ, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## గల్లీ నుండి ఢిల్లీ కి తరలిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాంకిడి ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు టీ.పీ.సీ.సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదం చేయాలని కోరుతూ, బుధవారం నిర్వహించిన మహా ధర్నాకు మద్దతుగా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఓ.బి.సి మండల అధ్యక్షులు జాబోరే గణేష్ మాట్లాడుతూ..బీసీ లకు 42 % స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు కేంద్ర మంత్రులు బండి సంజయ్ మరియు కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బి.జే పి.ఎంపీలు మరియు శాసన సభ సభ్యులు ప్రధానమంత్రి మోదీ మోదీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యే విధముగా కృషి చేయాలని , లేక పోతే రాజీనామా చేయాలని బీజేపీ పార్టీ ప్రజా ప్రతినిధులను ఆయన డిమాండ్ చేశారు.ఈ మహా ధర్నా లో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నికురే సంతోష్, ప్రవీణ్, కొట్రంగే దేవ్ రావ్ ఉన్నారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహ విష్కరణ

మందమర్రి టౌన్ ఆగస్టు0 7 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలో చెన్నూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, బాల్క సుమన్, టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ కవి, గాయకులు దేశ పతి శ్రీనివాస్, చేతుల మీదు గా, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ.జన నీరాజనం మధ్య హొరెత్తిన మందమర్రి పట్టణం

## మందమర్రి జిఎం ఆఫీస్ వద్ద నిరసన

మందమర్రి టౌన్ ఆగస్టు0 7 (తెలంగాణ పత్రిక)




సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, లాభాలే కాదు. పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలను కాపాడుకోవాలి.గని ప్రమాదాలు, రక్షణ చర్యలు, పని ఒత్తిడి, వైద్య సౌకర్యాలపై కొనసాగుతున్న లోపాలపై మందమర్రి జియం ఆఫీసు వద్ద నిరసన, పర్సనల్ మేనేజర్ కి మెమోరాండం.యాజమాన్యం స్పందించి రక్షణ, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో కార్మికులనే కాదు మొత్తం ప్రజలందరిని ఐక్యం చేసి సిపియం పార్టీ ఆధ్వర్యంలో మహత్తర పోరాటానికి సైతం సిద్ధమైతాము

## పోలీస్ స్టేషన్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 7

జగిత్యాల పట్టణంలోని టౌన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణానికి చెందిన అభ్యాస పాఠశాల విద్యార్థినిలు పోలీసులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ రాఖీ పండగ అక్కా చెల్లెళ్లకు అన్నా తమ్ములకు ఉన్న ఆత్మీయ బంధానికి గుర్తుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టౌన్,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది,అభ్యాస పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులను. పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు



చిన్న శంకరంపేట ఆగస్ట్ 7. (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలంలోని కొరివి పల్లి జంగారాయి చిన్న శంకరంపేట గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు. గురువారం కొరివి పల్లి గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ జిల్లా.ప్రధాన కార్యదర్శి. ముత్తి గల రామచంద్రం అనారోగ్యానికి గురికాగా ఆయనను పరామర్శించారు. అలాగే చిన్న శంకరంపేటలో చిన్న రమేష్ గౌడ్, జంగరాయిలో మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించింది ఈ విషయాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆ కుటుంబాలలో ధైర్యం నింపారు. ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, ఆవుల గోపాల్ రెడ్డి. మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, పుల్లారావు, యాదవరావు, తదితరులు పాల్గొన్నారు

# బీసీలను 42 శాతం రిజర్వేషన్ అని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 7 ( తెలంగాణ పత్రిక )




భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం భూం నగర్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్. మండల వేల్పుల రమేష్ మాట్లాడుతూ 2023 తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో బీసీలకు 42% పేరుతో బీసీ డిక్లరేషన్ తీసుకోవడం ప్రస్తుతం కాంగ్రెస్ తీరును చూసినట్లయితే ఆ డిక్లరేషన్ బీసీల కోసం కాదని, ముస్లిం కోసమే అన్నట్లుగా ఉన్నదని బీసీలకు మొత్తంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలకు 5% రిజర్వేషన్లు పెంచి, ముస్లింలకు అదనంగా మరో 10% రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. పరిస్థితిలో కాంగ్రెస్ వ్యవహారం వల్ల పెద్దపల్లి మున్సిపల్ లో చూస్తే మైనార్టీకోట అదనంగా పోంగా మిగిలిన మున్సిపల్ వార్డులలో పది పర్సెంట్ బీసీ కోటా కింద పోటీ చేయడం జరుగుతుందని దీని ద్వారా పెద్దపల్లి మున్సిపల్ లో బీసీలకు అన్యాయం జరుగుతున్నదని.ఆ పార్టీ ధర్నాకు బీసీల మద్దతు కరవైందని. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం. రాష్ట్ర జనాభాలో సుమారు 80% బీసీలుంటే.మంత్రిమండలిలో ఎందరు బీసీలున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధానిని చేశారా? ఉమ్మడి ఏపీలో ఒక్క బీసీనైనా సీఎంగా చేశారా? బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదే. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే బీసీ ముఖ్యమంత్రి చేస్తమన్న నినాదం బిజెపిది. బీసీలను ముఖ్యమంత్రి చేసే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉన్నదా.అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్. జిల్లా నాయకులు పోల్సని సంపత్ రావు ఈర్ల శంకర్. ఉప్పు కిరణ్. గుడ్ల సతీష్ గాదాసీ సతీష్ పోగుల రాజు కూసనపల్లి. మధుకర్ పూదరి హారీష్. షిండే శివ సాయి వేణు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళపై దాడి-హత్య చేసిన అనుమానం

-నాచుపల్లి గ్రామంలో దారుణ ఘటన

కొడిమ్యాల, ఆగస్టు 07 :



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో వృద్ధ మహిళ మేన్నేని ప్రేమలత (67) దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపుతోంది. ఈ మేరకు మృతురాలి కోడలు మిన్నేని స్వర్ణలత ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాదు వివరాల ప్రకారం,మేన్నేని ప్రేమలత ఆగస్టు 6వ తేదీన పని నిమిత్తం జగిత్యాల వెళ్లి,రాత్రి సుమారు 9 గంటల సమయంలో తిరిగి బస్సులో నాచుపల్లి గ్రామంలోని సమీప మర్రి వద్ద దిగి,ఇంటికి నడుచుకుంటూ వెళుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసినట్లు ఆరోపణ.దాడిలో ఆమెను తీవ్రంగా కొట్టి,ఇంటి సమీపంలోని నీరు లేని బావిలోకి ఈడ్చుకెళ్లి పడేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు మృతురాలి కోడలు స్వర్ణలత,కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసును నమోదు చేసిన కొడిమ్యాల ఎస్ఐ సందీప్, దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు.

# గర్శకుర్తిలో మోదీ గిఫ్ట్ - సైకిళ్ల పంపిణీ

గంగాధర (తెలంగాణ పత్రిక ఆగస్టు 7)



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రకటించిన సైకిళ్ల పంపిణీ (మోదీ కనుక) కార్యక్రమం గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో గురువారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు అందజేయగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శశికాంత్ రెడ్డి, భూదాత కల్వకోట శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ పొన్నం చందన మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, నియోజకవర్గ కన్వీనర్ పేరుక శ్రావణ్, జిల్లా కోశాధికారి వాయిదా రామానుజం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, మాజీ అధ్యక్షుడు కొల అశోక్, మాజీ సర్పంచ్ కముటం రాజమల్లయ్య, కరీంనగర్ సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు కొడిత్యల సురేష్, శక్తి కేంద్రం ఇన్చార్జి దాసరి ఆంజనేయులు, తదితర బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి

-అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు7 ( తెలంగాణ పత్రిక )





చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ,చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల పద్మశాలి సేవా సంఘంలో 11వ.జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

కొడిమ్యాల, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):





కొడిమ్యాల పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం (07-08-2025) 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు అంకం రాజేశం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"చేనేత కార్మికుల పట్టుదల,నైపుణ్యం,కళాత్మకతకు గౌరవం తెలిపే ఈ జాతీయ చేనేత దినోత్సవం ఎంతో ప్రాధాన్యం కలది.మన సంప్రదాయ చేనేతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరింత సహకరించాలి.నేతన్నలు శ్రమతో రూపొందించే వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదిస్తున్నాయి.అలాంటి వృత్తి కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి,"అని పేర్కొన్నారు."చేనేత అంటే వృత్తి కాదు - అది మన అస్తిత్వం.కానీ పాలకులు చేనేత కార్మికులను కేవలం ఓట్ల కోసమే ఉపయోగించుకుంటున్నారు.వారి అభివృద్ధికి ఇప్పటికీ గుణాత్మక చర్యలు కనిపించడం లేదు,"అని విమర్శించారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం నుంచి ఈ క్రింది డిమాండ్లు చేశారు.చేనేత కార్మికుల సంక్షేమానికి రూ. 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.చేనేత ఉత్పత్తులపై జి.ఎస్.టి. రద్దు చేయాలి.జాతీయ చేనేత బోర్డును పునరుద్ధరించాలి.అదే విధంగా పద్మశాలీయులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీయుల సత్తా చాటాలని,కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు."పోగును వస్త్రంగా మలచి,మనిషి మనాన్ని కాపాడే వృత్తి చేనేత.అందుకే చేనేత వస్త్రాలనే ధరిద్దాం-నేతన్నలతో ఐక్యత చూపిద్దాం,"అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు, ట్రస్ట్ కమిటీ సభ్యులు యువకులు,కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా చేనేత కార్మికులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాలుష్య రహిత వాహనాల వినియోగం పై అందరూ దృష్టి సారించాలి

-స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ,ప్రతినిధి ఆగస్టు (తెలంగాణ పత్రిక)



కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో లిపెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏడెల్లి రజిత భర్త: తిరుపతి కు 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్ట్రికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందన్నారు.పర్యావరణానికి దోహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని, అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100% రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ







-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రాబోతుందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు.. అధిక దిగుబడి, మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు జిల్లాలోని ఆదర్శ రైతులు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా సహకార సంఘం ఎరువుల గోడౌన్ వద్ద స్థానిక రైతులతో భేటీ అయ్యారు. సంప్రదాయ పంటల స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేపడితే కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన నూత్ పల్లి గ్రామ ఆదర్శ రైతు గోపిడి గంగారెడ్డి కలెక్టర్ సమక్షంలో తన స్వీయ అనుభవాలను తోటి రైతులకు తెలియజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం తాను నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ సబ్సిడీతో ఆయిల్ పామ్ పంట వేశానని, ప్రస్తుతం తొలి దిగుబడి చేతికి వచ్చిందని రైతు తెలిపారు. అంతర పంట సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని సైతం ఆర్జించడం జరిగిందని వివరించారు. డ్రిప్ ఏర్పాటు కోసం 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే డ్రిప్ పరికరాలను సమకూర్చిందని అన్నారు. తనతో పాటు మరో పది మంది రైతులు కలిసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్లి ముందుగా ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేశామని, ఏ రకంగా చూసినా ఈ పంట అధిక లాభాలు అందిస్తుందని గమనించి తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు. పసుపు, మొక్కజొన్న వంటివి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అని నిరూపితం అయ్యిందని రైతు గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బైబ్యాక్ ఒప్పందాన్ని అనుసరిస్తూ, ప్రీ-యూనిక్ కంపెనీ వారు మద్దతు ధర చెల్లిస్తూ పంట దిగుబడిని సేకరిస్తున్నారని అన్నారు. పంట సాగులో తనకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, పైపెచ్చు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు శ్రమ కూడా ఎంతో తక్కువ అని తన స్వీయానుభవాన్ని వెల్లడించారు. ఏ రకంగా చూసినా అధిక ప్రయోజనాలు అందించే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదర్శ రైతు గంగారెడ్డిని అభినందించారు. ఇతర రైతులు కూడా ఇదే స్ఫూర్తితో ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. ఈ పంట సాగుకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, చేపూర్ వద్ద గల నర్సరీలో నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. స్థానికంగా జిల్లాలోనే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ పంట గురించి, మార్కెట్ లో దీనికి గల డిమాండ్ గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని, ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు సాలీనా 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను



90 శాతం సబ్సిడీతో మంజూరు చేస్తోందని, ఆయిల్ పామ్ మొక్కలపై కూడా సబ్సిడీని అందిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, మద్దతు ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదన్నారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక్కసారి ఆయిల్ పామ్ సాగు చేపడితే, కనీసం ముప్పై సంవత్సరాల పాటు ఈ పంట ద్వారా ఏటేటా గణనీయమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

# బీసీలను 42 శాతం రిజర్వేషన్ అని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 7 ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం భూం నగర్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్. మండల వేల్పుల రమేష్ మాట్లాడుతూ 2023 తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో బీసీలకు 42% పేరుతో బీసీ డిక్లరేషన్ తీసుకోవడం ప్రస్తుతం కాంగ్రెస్ తీరును చూసినట్లయితే ఆ డిక్లరేషన్ బీసీల కోసం కాదని, ముస్లిం కోసమే అన్నట్లుగా ఉన్నదని బీసీలకు మొత్తంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలకు 5% రిజర్వేషన్లు పెంచి, ముస్లింలకు అదనంగా మరో 10% రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. పరిస్థితిలో కాంగ్రెస్ వ్యవహారం వల్ల పెద్దపల్లి మున్సిపల్ లో చూస్తే మైనార్టీకోట అదనంగా పోంగా మిగిలిన మున్సిపల్ వార్డులలో పది పర్సెంట్ బీసీ కోటా కింద పోటీ చేయడం జరుగుతుందని దీని ద్వారా పెద్దపల్లి మున్సిపల్ లో బీసీలకు అన్యాయం జరుగుతున్నదని.ఆ పార్టీ ధర్నాకు బీసీల మద్దతు కరవైందని. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం. రాష్ట్ర జనాభాలో సుమారు 80% బీసీలుంటే.మంత్రిమండలిలో ఎందరు బీసీలున్నారో సీఎం రేవంత్ రేడ్డి చెప్పాలి. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధానిని చేశారా? ఉమ్మడి ఏపీలో ఒక్క బీసీనైనా సీఎంగా చేశారా? బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదే. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే బీసీ ముఖ్యమంత్రి చేస్తమాన్న నినాదం బిజెపిది. బీసీలను ముఖ్యమంత్రి చేసే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉన్నదా.అనీ అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్. జిల్లా నాయకులు పోల్సని సంపత్ రావు ఈర్ల శంకర్. ఉప్పు కిరణ్. గుడ్ల సతీష్ గాదాసీ సతీష్ పోగుల రాజు కూసనపల్లి. మధుకర్ పూదరి హరీష్. షిండే శివ సాయి వేణు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల సదనం లోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి







-పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి , ప్రతినిధి ఆగష్టు7 ( తెలంగాణ పత్రిక )

బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.పెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్, ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాల సదనంలోనిపిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రంను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నితనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 6 నెలలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు

-టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

-యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 7 ( తెలంగాణ పత్రిక )



రాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల శాఖ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలన్నారు.యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందన్నారు.పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున, వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు. టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు, వాటి రిజిస్ట్రేషన్, ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని, మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు. డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని, దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ, సౌండింగ్, వీడియో ఎడిటింగ్, డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏపీఎం బస్వంత్ రావు కు ఘన సన్మానం

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 7.



కోటగిరి మండల కేంద్రంలోని మహిళ మండల సమైక్య కార్యాలయంలో సమైక్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్( ఏపీఎం) గా,విధులు నిర్వహించి, బదిలీపై రుద్రూర్ మండల సమైక్య కార్యాలయానికి వెళుతున్న శుభ సందర్భంగా సమైక్య సీసీల బృందం మండల మహిళా సమైక్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏపిఎం ఏపీఎం బసవంతరావు దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆయన సేవలు మరువలేనివి అని గుర్తు చేశారు. ఆయన కోటగిరి మండలంలో 10 సంవత్సరాలు ఉద్యోగంలో ఉమ్మడి మండలాలకు సేవలు అందించిన మనసున్న మహారాజు అని అన్నారు. డ్వాక్రా మహిళలతో పాటు గ్రామ సిఏలు వివో అధ్యక్షురాలుతో పాటు మమేకమై మహిళా సంఘాలకు అభివృద్ధి పరిచిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. డాక్రా మహిళలకు రుణాలు ఇప్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి సంఘాలకు రుణాలు మంజూరు చేయటంలో బ్యాంకు నందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడంలో ఆయన కృషి మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, చందర్ ఉమ్మడి మండలాల తహసిల్దార్ గంగాధర్ పోతంగల్ ఎస్బిఐ మేనేజర్ మండల సమైక్య అధ్యక్షురాలు సుజాత సీసీలు సాయిబాబా విఠల్ గంగారం రమేష్ రమాదేవి సుజాత అకౌంటెంట్ రాజు సిఓ శ్రీదేవి , వివోఏలు గ్రామ సంఘాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాఖీ పండుగ వైభవం



జన్నారం భోజనపు సురేందర్ ఆగష్టు 7 (తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సోదర భావం చాటుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రిని కలిసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగష్టు7(తెలంగాణ పత్రిక)



కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును ఢిల్లీలోని రాజ్ భవన్ మంత్రిత్వ కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా మంత్రిని నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కేంద్రమైన కరీంనగర్ సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు సర్వే జరిపి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో సర్వే చేయడం జరిగిందని అది కార్యరూపం దాల్చలేదని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది దేశ విదేశాలలో నివసిస్తున్నారని అంతే కాకుండా గ్రానైట్ పరిశ్రమ విస్తరించి ఉండడం వల్ల వ్యాపారకార్య కలపాలకు అనుకూలంగా ఉంటుందని పరిశీంచవలసిందిగా నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరినట్టు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఒక అధికార బృందాన్ని పంపిస్తామని విమానాశ్రయానికి అనుకూలమైన ప్రదేశాలను చూపించాల్సిందిగా నరేందర్ రెడ్డి కి సూచించినట్టు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో నరేందర్ రెడ్డి తో పాటు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి కూడా ఉన్నారు.

## సిరిసిల్ల అర్బన్ పెద్దూరు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ పండుగ ఘనంగా జరిగింది.

సిరిసిల్ల టౌన్ ఆగష్టు 7(తెలంగాణ పత్రిక)



ఈ సందర్భంగా విద్యార్థినిలు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు స్వీట్స్ తినిపించి ఆప్యాయత అనుబంధాన్ని పంచుకున్నారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేకగా రాఖీ పండుగ జరుపుకుంటామని ఒకరికొకరు తోడు నీడగా ఉండాలని తరగతి గదిలో, పాఠశాలలో విద్యార్థులందరూ సోదర భావంతో మెలగాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. మహిళా ఉపాధ్యాయులు కూడా తమ తోటి ఉపాధ్యాయులు అందరికీ రాఖీ కట్టి తమ ఐక్యతను అనుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నందాల శంకర్, జనగాం రాజమల్లు, ఈరబోయిన రవికుమార్, గడ్డి మహేష్, బి ఎడ్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో బచ్ పన్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు



వేములవాడ, ఆగష్టు, 07, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని బచ్ పన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల బంధాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు పంచుకున్నారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ నేదూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..ం

# కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ దిమ్మెల నిర్మాణాలు

-బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన డాక్టర్.అంజి యాదవ్



కోదాడ : ఆగష్టు 07 ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ జెండా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఎగరాలని ఉద్దేశంతో ప్రతి మండలం ప్రతి గ్రామ గ్రామాన కోదాడ బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. మల్లెబోయిన అంజి యాదవ్ వారి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ దిమ్మెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట సతీష్, మాజీ సర్పంచ్ చిలకమూడి విశ్వేశ్వరరావు లు పాల్గొన్నారు.

# పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రక్షాభంధన్ వేడుకలు

తెలంగాణ పత్రిక ఆగస్టు 7 ధర్మారం



ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున సాయంత్రం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లయ్య మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి చాలా గొప్పదని ప్రతీ పండుగకు ఒక విశిష్టత ఉంటుందని ఈ రక్షాభంధన్ పండుగ అన్నా చెల్లెల మధ్య అనురాగానికి ప్రతీక అనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పండుగల ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు. రక్షాభంధన్ సాక్షిగా ప్రతీ ఒక్కరూ మన భారతీయ సంప్రదాయలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, సిరిపురం సునిల్, చెక్కపెల్లి అరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ జాతీయ ఓబీసీ మహాసభలో పాల్గొన్న జిల్లా నాయకులు

-నీల నాగరాజు

-బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు




కామారెడ్డి, ఆగస్టు 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పదవ జాతీయ జిల్లాకు చెందిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు హాజరవడం జరిగిందన్నారు.దేశంలో మొదటిజ్ సారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని ఉద్యమ శక్తులు ఈ మహాసభను పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగిందని అన్నారు.అలాగే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వంచే చట్టపరంగా అమలు చేసే వరకు ఉద్యమించి సాధించుకుంటామని తెలిపారు.చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక కోట ద్వారా బేషరతుగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్స్రాజ్ గంగారామ్,మానిక్ రావ్ ఠాక్రే,కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. కార్యదర్శి నాగరాజ్ గౌడ్,ఉపాధ్యక్షులు అజయ్,గోవర్ధన్,శ్యామ్,దయాకర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక)



విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా.ఉమాశ్రీ సూచించారు. జన్నారం మండలంలోని తపాలాపూర్ సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఆరోగ్య సూచనలు చేశారు. జ్వరం, దగ్గు లాంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కమలాకర్, సందీప్, తదితరులు ఉన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లో భారీ ర్యాలీ

-సంగారెడ్డి ఐటిఐ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జాతీయ చేనేత దినోత్సవం జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్.




ఆగస్టు 07 న్యూస్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) టి .మాణిక్యం...



సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం జాతీయ చేనేత దినోత్సవం ర్యాలీని అదనం కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ ర్యాలీ సందర్భంగా ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా చేనేత శాఖ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ, అందరూ చేనేత వస్త్రాలు ధరించాలని అలాంటప్పుడు ప్రతి ఒక్కరూ, హైన్లిమి వస్త్రాలు ధరించకుండా చేనేత వస్త్రాలు ధరించాలని ర్యాలీలో పాల్గొన్నారు. చేనేత వస్త్రాలు వేసుకుంటే చేనేత కార్మికులకు అలాగే అమ్ముకునే షాపుల వారికి స్వయంకృషి లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందరూ కలిసి మెలసి ఉండి చేనేత వస్త్రాలు ధరించాలని ప్రతి ఒక్కరికి చేనేత వస్త్రాలు ధరిస్తే ఆరోగ్యం బాగుంటుందని ఆయన వివరించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

-ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లును ఆమోదించాలని. డిమాండ్ చేసిన.

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 తెలంగాణ పత్రిక





ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో పాల్గొన్న సోమిడి అంజన్ రావు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం 6 8 2025 బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టడం జరిగింది ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ బిసి శ్రేణులు దండుగా కదిలారు. ఈ మహా ధర్నాలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిరెడ్డి అంజన్ రావు పాల్గొని ఈ సందర్భంగా అంజన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ బిజెపిలు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బీసీ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లును ఆమోదించాలని అంజన్ రావు డిమాండ్ చేశారు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ వెంటనే బీసీల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేసి తీరాలని తెలంగాణ బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు బీసీల పై కపట ప్రేమతో ఉన్నారని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదింప చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గోదాసి చిన్న తుమ్మలపల్లి శ్రీనివాస్ గీసుకొండ మాజీ ఎంపీపీ సౌజన్య సంగెం మండల నాయకులు ఆగపాటి రాజు గోపతి రవి తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజా నగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ట్ మెట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా? ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరం అందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చి నాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక, మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి లను ఆదేశించారు. మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )



కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.. లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు

-రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు..

-రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు...

-ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు..

-కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు..

-ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక వార్తకు స్పందించిన నీటిపారుదల అధికారులు



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 7( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులోని చెరువు గండి.. వృధాగా పోతున్న సాగునీరు.. ప్రమాదం అంచున మత్తడి అనే శీర్షిక ఆగస్టు 5న తెలంగాణ పత్రిక దినపత్రికలో ప్రచురితం కాగా, స్పందించిన నీటిపారుదల అధికారులు జెసిబి, ట్రాక్టర్ సహాయంతో మట్టి పోసి, మత్తడి ముందు ఏర్పడిన బుంగను పూడ్చి, సాగునీరు బయటికి వెళ్లకుండా మట్టితో మరమ్మత్తులు చేశారు. వెంటనే స్పందించిన అధికారులకు, రైతుల పక్షాన కథనాన్ని రాసిన తెలంగాణ పత్రిక రిపోర్టర్ కు రెడ్డిపల్లి చెరువు శివారు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
www.telanganapatrika.in
05 Aug 2025 - Page 6



రెడ్డిపల్లి చెరువుకు గండి..వృధాగా పోతున్న సాగునీరు

ప్రమాదం అంచున మత్తడి.

# (ఏబీవీపీ) బోథ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

-రాఖీ ఒక నాణెం కాదు... అది ఒక నమ్మకమైన బంధం.

-సోదరి తన సోదరుని చేతికి రాఖీ కడుతుంది, అది కేవలం నూలు కాదు.. అది రక్షణకు, ప్రేమకు, స్మరణకు నిలువెత్తు గుర్తుగా నిలుస్తుం

-ఇది భారత సంస్కృతిలో కుటుంబ విలువలను ప్రదర్శించే ఒక మానవీయ పండుగ. మన రక్షా బంధన్...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగస్టు 07 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోథ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజునా మోడల్ స్కూల్లో రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్షా బంధన్ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒరుగంటి ఇస్తరి మాట్లాడుతూ %-
%"రాఖీ ఒక నాణెం కాదు... అది ఒక నమ్మకమైన బంధం. సోదరి తన సోదరుని చేతికి రాఖీ కడుతుంది, అది కేవలం నూలు కాదు %-% అది రక్షణకు, ప్రేమకు, స్మరణకు నిలువెత్తు గుర్తుగా నిలుస్తుంది. ఇది భారత సంస్కృతిలో కుటుంబ విలువలను ప్రదర్శించే ఒక మానవీయ పండుగ.""సోదరుడు-సోదరి మధ్య బంధం అనేది పుట్టుకతో ఏర్పడిన అనుబంధమే కాదు... అది జీవితాంతం నిలిచే ప్రేమ, ఆప్యాయత, సమర్పణ. ఒక సోదరి ప్రేమ, ఒక సోదరి ఆశీర్వాదం అన్నీ జీవితం లో అద్భుతంగా మారతాయి. ఈ రాఖీ పండుగ మనం ఒకరిని మరొకరు ఎలా అర్థం చేసుకోవాలో, ఆదరించాలో నేర్పుతుంది." ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విభాగ హాస్టల్స్ కన్వీనర్ బోయిడి ఆకాశ్ కీలక పాత్ర పోషించారు. అలాగే ఈ కార్యక్రమంలో సాయి కుమార్, నితిన్, అభి, ప్రసాంత్ పాల్గొన్నారు.

ఈవెంట్ ముఖ్యాంశాలు:

-విద్యార్థులకు రాఖీ యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత వివరించబడింది

-సోదరి-సోదరుల మధ్య బంధాన్ని గౌరవించేలా కార్యక్రమం సాగింది

-విద్యార్థుల చేత రాఖీలు కట్టి సోదరుల రక్షణ ప్రతిజ్ఞ తీసుకోబడ్డారు

-భావోద్వేగపూరితంగా ఒరుగంటి ఇస్తరి గారి ప్రసంగం అందరినీ ప్రభావితం చేసింది

-ఈ సందర్భంగా కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు మరియు భారతీయ సంస్కృతిని ప్రోత్సహించడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంకల్పబద్ధతను వ్యక్తపరిచారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

సదాశివపేట, ఆగస్టు 7, ( తెలంగాణ పత్రిక )





సదాశివపేటలోని చేనేత సహకార సంఘ భవనం నందు అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ మరియు వారి కార్యవర్గము ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంనకు సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ వారికి పింఛన్లు అరులైన వారికి మంజూరు చేయిస్తానని తెలిపారు. సంఘము ఉపాధ్యక్షులు గడిల గణేశం మేనేజర్ చిలువరి వెంకటేశం సభ్యులు గోనశంకర్ చిలువరి రచన మునిపల్లి రమేష్ పోలా ప్రభు అడ్డగట్ల మనోహర్ శ్రీ మార్కండేయ మందిరం చైర్మన్ చిలువరి రవికుమార్ జగదీష్ గుజ్జరీ ఆంజనేయులు పద్మ మాణిక్యం మధునాల నర్సింలు, భీమనపల్లి నర్సింలు కొంగరి ప్రభు అమృతం స్వామి గడీల ప్రభాకర్ రుమాల్ల కృష్ణ ఏ శంకర్ గుజ్జారి నర్సింలు గంజి అంబదాసు చీకటి అంబయ్య కర్ణాటక అమృతం గంగారం చంద్రమౌళి రామచందర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది.

# గటికె.వీరస్వామి సేవలు మరువలేనివి. అమరుల త్యాగాలు వృధా కావు.

**-అమరవీరుల స్ఫూర్తితోనే ప్రజా ఉద్యమాల నిర్మాణం.**

**-ఎం సి పి ఐ (యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్.**

నర్సంపేట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



సమాజంలో పేద- ధనిక అంతరాలులేని సమాజం కోసం ఎర్రజెండాను చేతబట్టి దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేసి, పేదల పక్షపాతిగా ప్రజల మన్ననలు పొందిన అమర వీరులు కామ్రేడ్ గటికే వీరస్వామి , వారి ప్రాణ త్యాగం నేటి తరానికి ఆదర్శప్రాయమని, వారి త్యాగం వృధా కానివ్వమని ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో అమరజీవి గటికె వీరస్వామి 34వ వర్ధంతి కుసుంబ బాబూరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ హాజరై మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో నాడు ఓంకార్ నాయకత్వంలో అనేక ప్రజా ఉద్యమాలు కొనసాగాయని, ఆ ఉద్యమాల ఫలితంగా ప్రజల్లో ఓంకార్ పట్ల పెరుగుతున్న ప్రజాఆదరణను చూసి ఓర్వలేని మావోయిస్టులు ఓంకార్ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న గ్రామాల్లోని ముఖ్య నాయకులను హతమార్చాలని పథక రచన చేసి మండల కేంద్రంలోని తన ఇంటిలో కాల్చి చంపారని, అంతేకాకుండా దుగ్గొండి మండలంలోని దేశాయి పల్లెలో కందికొండ సాంబయ్య, బికాజి పల్లెలో మేరుగు మల్లయ్య, రేబల్లెలో కత్తి సాంబయ్య, సిరి బొమ్మల లక్ష్మీనారాయణ, నాచినపల్లిలో పెండెం ఉప్పలయ్య, పొనకల్ లో మాసపత్రి బాబు, తిమ్మంపేటలో కుమ్మరి కుంట్ల గణపతి,లను పీపుల్స్ వార్ నక్సలైట్లు కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి మరణం ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటుందని, వారి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ.బాబురావు, సీనియర్ నాయకులు పేరబోయిన చేరాలు, గటికె కోటేశ్వర్,పకిడె చంద్రావు, గీసపాక కొమురయ్య, మేరుగు సుధాకర్, భాస్కర్, లాసాని బాబురావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గురువుల అనుష్టానం లో గరికపాటి ప్రవచనం

సదాశివపేట,ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక )





సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం చౌకీమఠం, శ్రీ జగద్గురు పంచాయతీ ఆగస్టు 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కాశీ జగద్గురువుల శ్రావణమాస ధర్మ ప్రచార, అనుష్టాన, ప్రవచన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డాక్టర్. గరికపాటి బసవ నరసింహారావు ప్రవచనం గావించారు. గరికపాటి నరసింహారావు శ్రావణమాసంలో జగద్గురువుల సామూహిక ఇష్ట లింగార్చన ప్రవచన కార్యక్రమంలో శివనామ మహత్యము గురించి ధార్మిక ప్రవచనాన్ని అందజేశారు. ప్రవచన అనంతరము జగద్గురువులు గరికపాటి నరసింహారావు దంపతులకు మంగళ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీల మల్లన్న మాట్లాడుతూ సమాజంలోని భక్తుల్లో భక్తి భావనను పెంపొందింప చేసేందుకు సంవత్సరంలో ఒకసారైనా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ధార్మిక ప్రవచన ఖాతాలచే ప్రవచనాలు ఇప్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జగద్గురువుల మంగళ ఆశీస్సులు అనంతరం సమాజ సభ్యులు గరికపాటి నరసింహారావు గారి దంపతులకు పూలమాల శాలువా వస్త్రాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో శివాచార్యులు గురు సిద్ధ మణికంఠ శివాచార్య, జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య , అర్చకులు,మరియు సమాజం ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం ఉపాధ్యక్షులు కోవిరి విజయకుమార్ ,గంతల బసవరాజ్, సి. హెచ్ రాములు మరియు రేణుక ఆచార్య మహిళా మండలి సభ్యులు సమస్త భక్తజనులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు**

యాచారం ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):-పత్రిక):-



నేరాల నియంత్రణ,కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు.గురువారం యాచారం మండలం తక్కల్లపల్లి గ్రామంలో సీఐ నందీశ్వర్ రెడ్డి,ఎస్సై మధు ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు శ్రేష్ట ఆయుధం అన్నారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచవచ్చన్నారు.సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిని తొందరగా గుర్తించే అవకాశం ఉంటుందని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని,గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు.వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.మహిళలకు,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100,షీ టీం వాళ్లని సంప్రదించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.త్వరలో రాబోయే బోనాల,పండుగను వినాయక చవితిని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఎస్ ఆర్ ఎచ్ హచరీస్ వాళ్లను ఏసిపి రాజు ప్రత్యేకంగా అభినందించారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కంబాలపల్లి సంతోష,మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు,నాయకులు గడల మల్లేష్,యూత్ అధ్యక్షులు కాంటెకార్ తులసి కుమార్,పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్,ఎస్సార్ హచరీస్ ప్రతినిధి సుమన్ రెడ్డి,పడకంటి నితిన్,దోర్నాల జనార్దన్ రావు,బుచ్చయ్య,శంకరయ్య,మల్కాపూరం కృష్ణ,కంబాలపల్లి అరుణ్ కుమార్,కొండోజు రామాచారీ,కంబాలపల్లి బుచ్చయ్య పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంతులు తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు..!

**-ఆడి పాడిన గిరిజన మహిళలు**



అక్కన్నపేట మండలం తెలంగాణ పత్రిక ఆగస్టు 7

అక్కన్నపేట మండల పరిధిలోని పంతులు తండా తరాచంద్ తండాలలో ఘనంగా గిరిజనుల వేడుక అయినటువంటి తీర్పణలను నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గిరిజనులు తెలిపారు తొమ్మిది రోజులు గిరిజన యువతులు ఆడి పాడి గోధుమ నారును, అత్యంత ఆరాధ దైవంగా భావించే మేరా మా యాడి ఆశీస్సులతో ఈ తీజ్ ఉత్సవాలను గురువారంతో ముగింపు చేశారు గిరిజన కుల బాంధవులు పెద్దలు బంధువులు అందరూ ఈ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని ఆడి పాడి అనంతరం దగ్గరలో ఉన్నటువంటి చెరువులో వాటిని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి తో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేనేత తో మహిళలు ఆర్థిక బలోపేతం కావాలి

**-కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి**

కామారెడ్డి ,ఆగస్టు 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా దోమకొండ కోట గ్రామ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చేనేత జెండాను ఆవిష్కరించడం జరిగింది.దోమకొండ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చేనేత ఉత్పత్తులను చేనేత కార్మికులను ప్రశంసిస్తూ మునుముందు ఇదేవిధంగా పురోగతిని సాధిస్తూ మహిళలు జీవనోపాదులను మెరుగుపరుచుకుంటూ ఆర్థిక స్థిరత్వం సాధించాలని తెలియజేశారు. తదనంతరము చేనేత మహిళా శ్రామికులకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, దోమకొండ చేనేత సొసైటీ అధ్యక్షులు బొమ్మెర లక్ష్మీనారాయణ, మద్దూరి భూపాల్ రెడ్డి, చింతల రాజేష్,బొమ్మెర శ్రీనివాస్,బత్తిని సిద్ధ రాములు, అనంతరెడ్డి, పాలకుర్తి శేఖర్,గంగా జమున, కొండాంజం, సిద్ధారెడ్డి , ట్రస్టు చైర్మన్ బాబ్జి ప్రతినిధులు గణేష్, వినయ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ చేనేత పారిశ్రామికులు పాల్గొన్నారు.

# కందుల ఓం కుమార్ పుట్టినరోజు సందర్భంగా సన్మానించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తన కృషి, వినయంతో ఉద్యోగ జీవితం సాగిస్తూ నిజాయితీగా పని చేస్తూ సహోద్యోగుల ఆదరణ పొందిన కందుల ఓం కుమార్‌ను ఆయన పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆయనతో పాటు ముగ్గురు స్నేహితులు కలిసి ఓం కుమార్‌ను ఆయన పని చేసే ఖమ్మం ఎయిర్టెల్ స్టోర్‌లోనే శాలువా కప్పి, జ్ఞాపిక అందించి అభినందనలు తెలియజేశారు. చిన్నతనంలోనే తండ్రి వీరయ్య ని కోల్పోయినా తల్లి సత్యవతి గారు చూపిన త్యాగం, నిబద్ధత వలన ఓం కుమార్ మూడు సంతానాల్లో చిన్నవాడైనప్పటికీ విద్యలో ప్రతిభ చూపి, పదవ తరగతిని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్‌ను సర్వేపల్లి కాలేజీలో, డిగ్రీని గాయత్రి డిగ్రీ కళాశాలలో, ఎంసీఏని మహమ్మదీయ పీజీ కళాశాలలో పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నించి, విఫలమైనా ఆశను వదలకుండా హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని, అనంతరం ఖమ్మం వచ్చి అన్నయ్య సహకారంతో ఎయిర్టెల్ కార్యాలయంలో ఉద్యోగం చేపట్టి, దశలవారీగా ఎదిగి ప్రస్తుతం స్టోర్ ఇంచార్జ్ గా ఉన్నత స్థానానికి ఎది ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొనగా, ఓం కుమార్ సేవలను గుర్తించి, అతనిపై అందరూ ప్రశంసలు కురిపించారు. “ఇలాంటి వ్యక్తుల కృషికి గౌరవం ఇవ్వడం మాకు గర్వకారణం” అని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాగ కీర్తి, షేక్ నశ్రీన్, సారిక, శ్రావణ్, మౌనిక, రామ్ చరణ్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓం కుమార్ సాధించిన స్థాయిని చూసి సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఓం కుమార్‌కు మాత్రమే కాదు, మిగతా ఉద్యోగులకు కూడా ఒక స్ఫూర్తిదాయక ఘటనగా నిలిచింది. ఓం కుమార్ స్పందిస్తూ “ఈ రోజు నాకు జీవితంలో మరిచిపోలేని రోజు. సహచరులు, స్నేహితుల ఆదరణ చూసి ఎంతో హృదయపూర్వకంగా ఉంది. నేను ఎదగడంలో కష్టపడిన మా అమ్మగారి పాత్రను ఎప్పటికీ మర్చిపోలేను. ఈ గౌరవం ఆమె త్యాగాలకు అంకితం” అని ఓం కుమార్ చెప్పారు. ఒక చిన్న సంబరం %-% పెద్ద సందేశం ఈ కార్యక్రమం సోషల్ మీడియా వేదికలపై మంచి స్పందనను సంపాదించింది. చిత్రాలు, సందేశాలు ప్రజల మనసులను తాకాయి. పుట్టినరోజును ఈ విధంగా మానవీయతతో కూడిన సంఘటనగా మార్చిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మిత్రుల వ్యవహారం ప్రశంసనీయం. కష్టాన్ని మించి నిలిచే అంకితభావం, సేవకు లభించే గుర్తింపు ఓం కుమార్ జీవితం ఇది అందరికీ ఒక స్ఫూర్తిదాయకమైన మార్గదర్శనం.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**-కలెక్టర్ పమేల సత్పతి నేత కార్మికులకు త్రిప్ట్ పథకం చెక్కు అందజేత**

గంగాధర (తెలంగాణ పత్రిక ఆగస్టు 7)






గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక నేతన్న విగ్రహానికి పద్మశాలి సంఘం, పవర్ లూమ్స్ అసోసియేషన్ వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం, కార్మిక సంఘం, భావన ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ, పక్షాన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ లక్ష్మి రాజం ఉపాధ్యక్షులు గుండ రాజేశం, నల్ల శ్రీనివాస్, దూస సురేందర్, కార్యదర్శి అలువాల రాజేశం, భవన ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, అలువాల గణేష్, కార్మిక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రేణిగుంట దయానంద్, వ్యాపార సంఘం అధ్యక్షుడు అలువాల విఠోబా పద్మశాలి కుల బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తదుపరి స్వీట్ కార్యం జరిపించారు, జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు త్రిప్ట్ పథకం నిధులు విడుదల అయినవి వార్త తెలియడంతో అనంతరం కరీంనగర్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో గర్శకుర్తి గ్రామంతోపాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాల పవర్ లూమ్స్ కార్మికులు త్రిప్ట్ పథకం కింద చెల్లించిన మొత్తానికిగాను ప్రభుత్వ పరంగా జమ చేసే త్రిఫ్ట్ ఫండ్ నిధులు ఐదు కోట్ల ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేయిల తొమ్మిది వందల రూపాయలను కరీంనగర్ జిల్లా పలు గ్రామాలలో నేతన్నలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో వస్త్రోత్పతి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిందం సత్యనారాయణ, కార్మిక సంఘం అధ్యక్షుడు అలవాల శ్రీశైలంతో పాటు పద్మశాలి సంఘం నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులో భూ సమస్య పరిష్కారానికి దరఖాస్తు

**-40 రోజుల్లో ప్రొసిడింగ్ అందించిన తహసిల్దార్**

గంగాధర, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):



గంగాధర మండలంలోని ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన పండుగ వెంకటేష్ తన భూమికి సంబంధించిన సమస్య పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకున్నారు.ఈ సమస్య పరిష్కారానికి గత నాలుగేళ్లుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న నని చెప్పారు. తను మాట్లాడుతూ నా తల్లి మరణించి నలుగురు సంవత్సరాలు అయింది. నాకు వెనుక ముందు ఎవ్వరూ లేరు. నేనూ నా సోదరి కలిసి ఈ భూమిని మా పేరుపై చేసుకోవడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్నామని కానీ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తహసిల్దార్ కు దరఖాస్తు ఇచ్చిన 40 రోజుల్లోనే మా పని పూర్తయింది అని అన్నారు. గంగాధర తహసిల్దార్ అనుపమ రావు స్వయంగా స్పందించి, ఎటువంటి ఖర్చు లేకుండా పనిని పూర్తి చేసి, భూమికి సంబంధించిన ప్రొసిడింగ్‌ను అప్పగించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ సహకారంతో తక్షణమే స్పందించి పని ముగించినందుకు వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రక్షణకు ప్రతీక రాఖీ పండుగ

అక్కంపేట్ తెలంగాణ పత్రిక.07





అంతకపేట ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ .ఈరోజున సోదరి తన సోదరుడి చేతికి రాఖి కట్టి అతని క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ ప్రేమ ,రక్షణ మరి సోదరుభావానికి ప్రతీక. మరియు తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి ఏట శ్రావణ పౌర్ణమి రోజు రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారు. రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు తన సోదరి సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుంది మరియు సోదరుడు తన సోదరిని అన్ని హానీలనుండి కాపాడతానని మాట ఇస్తాడు చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదురుగాలని కోరుకుంటుంది. అమ్మలో మొదటి అక్షరం నాన్నల చివరి అక్షరం అన్నగా మారి అమ్మా నాన్నల చూసుకుంటావు నీ ప్రేమను మర్చిపోలేను అన్న తన సోదరి చెప్పుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రమాదేవి ,సుమలత, రాధిక తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని అధికారులు

సదాశివపేట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక





సదాశివపేట పట్టణంలోని బంగారు మైసమ్మ దేవాలయం పక్కనే డ్రైనేజీ నుండి దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఆరోగ్యం దెబ్బతింటున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి డ్రైనేజీని శుభ్రం చేయాలని కోరుతున్నారు

# చెప్యాల గ్రామం శివారులో బైక్ ప్రమాదంలో యువతి మృతి

కొడిమ్యాల, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)



కొడిమ్యాల పట్టణానికి చెందిన యువతి మృతి చెందిన ఘటన తేదీ 6-8-2025 (బుధవారం) రాత్రి సుమారు 9 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్రం శంకరవ్వ భర్త కి. శే .సత్తయ్య (గౌడ్) అనునామె ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తన కూతురు గుర్రం మమత (30) తాటిపల్లి గ్రామానికి చెందిన గంగాధర స్వామి దుర్గయ్య అనే వ్యక్తితో కలిసి వేములవాడ నుండి బైక్ పై కొడిమ్యాల వెళు తుండగా,చెప్యాల గ్రామ శివారులో అతని వాహనం అధిక వేగంతో ఉండటంతో,రోడ్డుపై గల గుంతలను దాటే సమయంలో బైక్ లో నిలుపుదల కోల్పోయింది.ఈ ప్రమాదంలో మమత కుడికాలుతో బైక్ వెనుక చక్రాల్లో ఇరికి కింద పడిపోయింది.తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించబోయినా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ మేరకు బాధితురాలి తల్లి శంకరవ్వ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వేంపల్లి లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

మల్లాపూర్ ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్ టీచర్స్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే గంటలోపు వచ్చే ముర్రిపాలు బిడ్డకు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి జీవితాంతం పనిచేస్తుందని అన్నారు.అలాగే తల్లి పాలు వలన త ల్లికి బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని. బిడ్డకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ టికాలు వేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాల వలన కలిగే లాభాలను ప్రాముఖ్యతను వివరించారు ఐ సి డి ఎస్ ద్వారా సరఫరా చేస్తున్నా బాలామృతం ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి.ఏం ఎల్ ఎచ్ శైలజ ఏఎన్ఎం కోమల. అంగన్వా టీచర్స్ భాగ్యలక్ష్మి నర్మద జ్యోతి ఆశ కార్యకర్తలు వసంత రమణమ్మ బాలింతలు, గర్భవతులు, పిల్లలు పాల్గొన్నారు.
భారత చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది

## చేనేత వస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చేనేత వస్త్ర ల వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేసిన.

-ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి.

నర్సంపేట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి నందు చేనేత వస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చేనేత వస్త్ర ఉపయోగాలు దీనివలన ప్రజలకు కలుగుతున్న ఉపాధి అవకాశాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ వస్త్రాలను ధరించినటువంటి వారికి శారీరకపరమైన సౌకర్యాలను గురించి తెలియజేయడం జరిగింది చేనేత వస్త్రాలను ప్రోత్సహించినట్లయితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలియజేయడం జరిగింది. ఈరోజు ఎంతోమంది ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతు ఉన్నారు వారికి ఉపది కల్పించడానికి ప్రభుత్వాలకు ఈ చేనేత వస్త్ర పరిశ్రమ ఒక ముఖ్యమైన అంశంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ప్రభుత్వాలు ఈ చేనేత వస్త్ర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాయి దీనివల్ల ఉపాధి అవకాశాలు కలుగుతా ఉన్నాయి. దీని గురించి మీరు తెలుసుకోవడం ఎంతో అవసరము అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మీ మహేష్, దేవీలాల్, ఎస్కే హమ్మద్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులంతా కూడా పాల్గొనడం జరిగింది.

## భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం “చేనేత” కళ..మగ్గం



గొల్లపల్లి ఆగష్టు 07(తెలంగాణ పత్రిక):

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది “చేనేత” కళ అని గొల్లపల్లి మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య అన్నారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి చేనేత మగ్గం మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు. 1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి ,కార్యదర్శి అందే లక్ష్మణ్, కోశాధికారి ఇంకా లింబాద్రి , మండల పద్మశాలి నాయకులు అలిశెట్టి రవీందర్, కొక్కుల భూమయ్య, ఓడ్నాల అంజయ్య,కొక్కుల జలంధర్, సాంబారీ అర్జున్ ,గుంటుకల మహేందర్, వెంగల్ దాస్ మల్లేశం, ఎలగందుల సత్తయ్య,గుండ మహేష్, కొక్కుల బుచ్చన్న, కటకం రమేష్, కొండయ్య, కొక్కుల సత్తయ్య, గాజంగి సత్తయ్య, అందే శ్రీనివాస్,ఎనగందుల శంకర్, అనుమల వెంకటస్వామి, అంకం లక్ష్మీనారాయణ, కొండ వత్తిని రమేష్, సుదర్శన్ ,రఘు, సాంబయ్య,వివిధ గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు,పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బర్త్ సర్టిఫికెట్ అడిగితే డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన తహసీల్దార్ కార్యాలయ సెక్షన్ ఉద్యోగి

-ఇదేంటని అడిగితే సర్టిఫికెట్ ఇచ్చుదే ఎక్కువ అంటూ బెదిరించే ధోరణిలో సమాధానం.

-సదరు ఉద్యోగి పై క్రమశికణా చర్యలు తీసుకోవాలంటూ బాధితుల ఆగ్రహం.

కూసుమంచి: ఆగస్ట్ 7( తెలంగాణ పత్రిక న్యూస్ )

బర్త్ సర్టిఫికెట్ అడిగితే డెత్ సర్టిఫికెట్ ఇష్యూ చేసిన సంఘటన కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి.మాద.విద్య అనే బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరు నెలల తరువాత దరఖాస్తు చేసుకోగా పంచాయతీ లో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోమని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. కాగా సదరు బాలిక తల్లిదండ్రులు సంవత్సరం క్రితం బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అప్పటి నుండి అవి సరిగా లేవు ఇవి సరిగా లేవంటూ సెక్షన్ అధికారి గువ్వల.వెంకటేశ్వర్లు కాలయాపాన చేశారు.ఆగస్టు 4 వ తేది బర్త్ సర్టిఫికెట్ కోసం కార్యలయానికి వెళ్లగా బర్త్ సర్టిఫికెట్ తహసీల్దార్ కార్యాలయం ముద్ర వేసి మరి చేతికి



అందించాడు.బాలిక తల్లి మమత సర్టిఫికెట్ ను కాసేపాగి ఫోన్లో ఫొట తీసుకున్న అనంతరం పరిశీలించగా బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు గమనించింది.బాలిక తల్లి అధికారిని ఇది ఏమిటని అడుగగా వెంటనే ఆమే దగ్గర నుండి లాక్కొని చించి వేసాడు. మరల బర్త్ సర్టిఫికెట్ అందించాడు కాని అందులో ఎక్కడ డెలివరీ అయినా వివరాలు నమోదు చేయలేదు. అది పంచాయతీ సెక్రటరికి చూపించగా హాస్పిటల్ వివరాలు మరల నమోదు చేపించాలని కార్యాలయానికి వచ్చి సార్ మా సర్టిఫికెట్ లో హాస్పిటల్ వివరాలు నమోదు చేయమని అడిగితే నేను నీకు ఇది ఇవ్వడమే ఎక్కువ, అసలు నేను నీకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వను. తహసీల్దార్ ను వెళ్లి అడుక్కో పొ అంటూ ఆమెను తీవ్రంగా మందలించాడు. దీనితో వారు తహసీల్దార్ ను కలవడానికి వెళ్లగా తహసీల్దార్ రవి కుమార్ కోర్టు పని ఉండి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఇంటికి వెళ్లారు.సదరు బాలిక తల్లి మమత ఇటువంటి తప్పులు చేసి మరల పనుల నిమిత్తం కార్యలయానికి వచ్చిన ప్రజలను ఇష్టం వచ్చినట్లు దుషించే గువ్వల.వెంకటేశ్వర్లు వంటి అధికారుల పై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తహసీల్దార్ రవి కుమార్ వివరణ. తాను బుధవారం నాడు కోర్టు పని ఉండి కార్యాలయానికి రాలేదని, జరిగిన విషయం నాదృష్టికి సదరు బాలిక తల్లిదండ్రులు ఫోన్ లో విషయం తెలిపారని,మీరు మరల రేపు కార్యాలయానికి వస్తే సరి చేసి ఇస్తామని తెలిపినట్లు ఆయన చెప్పాడు. కాగా బుధవారం కార్యాలయం లో జరిగిన వివాదం తనకు పూర్తిగా తెలువదని అయన వివరణ ఇచ్చారు.

# రైల్వే కాలనీలో రెండు వైపుల విద్యుత్తు పోల్స్

-రైల్వే కాలనీలో రోడ్డుకు రెండు వైపులా విద్యుత్తు పోల్స్...

-తక్కువ ఎత్తులో విద్యుత్తు వైర్లు ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదాలు...

-నడిరోడ్డుపై విద్యుత్తు పోల్స్,ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలతో కాలనీవాసుల ఇబ్బందులు...

-ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

(తెలంగాణ పత్రిక ఆగస్టు 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్నటువంటి హైదరాబాదు తర్వాత అతిపెద్ద పేరుగాంచిన నగరంగా ఖమ్మానికి మంచి గుర్తింపు ఉంది.ఖమ్మం పట్టణంలోని మొట్టమొదటి కైకొండాయిగూడెం ఒకటవ డివిజన్ కార్పొరేషన్ లో రైల్వే కాలనీలో విద్యుత్తు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది.ప్రధానంగా నగరంలోని ఒకటో డివిజన్ కార్పొరేషన్ రైల్వే కాలనీలోరోడ్డు నెంబర్ మూడు లో విద్యుత్తు పోల్స్ రెండు వైపులా ఏర్పాటు చేయటంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒకపక్క రెండు వైపుల విద్యుత్తు పోల్స్ ఏర్పాటు కావడంతో విద్యుత్తు వైర్లు తక్కువ వ్యక్తులు ఉండటంతో ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.దీనికి తోడునడిరోడ్డుపై మూడో లైన్ లో ప్రధానంగా విద్యుత్తు పోల్స్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కాలనీవాసులు రాకపోకలు సాగించే సమయంలోస్కూల్ బస్సులు,కార్లు,ద్విచక్ర వాహనాలు,కాలనీవాసులకు సంబంధించి వివిధ రకాల వస్తువులకు సంబంధించినటువంటి దిగుమతులు ఎగుమతులకు సంబంధించినటువంటి రవాణా సౌకర్య విషయంలో కూడా వాహనాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.అంతేకాకుండా రైల్వే కాలనీ ఐదు ఆరో లైన్ లలో నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను ఏర్పాటు చేయటంతో ఇండ్ల పక్కనే ఇప్పటికే రెండు



మూడు కరెంటు పోల్స్ ఉన్నప్పటికీ పక్కనే మరొక ట్రాన్స్ఫార్మర్ దిమ్మ ఏర్పాటు చేయటంతో అక్కడ పక్కన ఉన్నటువంటి ప్రజలు కూడా ఆవేదన వ్యక్తపరిచి ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను తొలగించాలని ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.దీనికి సంబంధించి అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటును ఆపి మరొక పక్కన ఏర్పాటు చేసినప్పటికీ నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కోసం ఏర్పాటు చేసినటువంటి దిమ్మెను తొలగించకపోవడంతో ఆ ప్రాంతవాసులు రేపో మాపో సిసి రోడ్డు పడితే ఇబ్బందులు ఎదురవుతాయని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆ దిమ్మెను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ప్రధానంగా కరెంటు లైన్ లో రెండు వైపులా ఉండటం,తక్కువ ఎత్తులో ఉండటం గతంలో ఈ ప్రాంతంలో బిల్డర్లు ఇల్లు నిర్మించే సమయంలో తక్కువ వ్యక్తులు ఇండ్లను నిర్మించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసినటువంటి విద్యుత్తు పోల్సును కరెంటు శాఖ అధికారులు కూడా వాటినే కొనసాగించటం వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేస్తున్నారు.రెండు వైపులా విద్యుత్తు పోల్స్ తో పాటు కరెంటు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకునే అవకాశం లేక ప్రకృతిని



ఆస్వాదించే అవకాశం లేక ప్రజలు ఈ ప్రాంత కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తక్షణమే ఈ ప్రాంత విద్యుత్ శాఖ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి ఏ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తీసుకెళ్లి తక్షణమే ఎత్తైన కరెంటు పోల్స్ ఖమ్మం నగరానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసి ఒకవైపే కరెంటు లైన్ లో ఉండే విధంగా తక్కువ ఎత్తు నుండి ఎత్తైన పోల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని విద్యుత్తు ఉన్నత అధికారులకు ఉన్నత ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పంతులు తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు..!

-ఆడి పాడిన గిరిజన మహిళలు



అక్కన్నపేట మండలం తెలంగాణ పత్రిక ఆగస్టు 7

అక్కన్నపేట మండల పరిధిలోని పంతులు తండా తరాచంద్ తండాలలో ఘనంగా గిరిజనుల వేడుక అయినటువంటి తీర్పణలను నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గిరిజనులు తెలిపారు తొమ్మిది రోజులు గిరిజన యువతులు ఆడి పాడి గోధుమ నారును, అత్యంత ఆరాధ దైవంగా భావించే మేరా మా యాడి ఆశీస్సులతో ఈ తీజ్ ఉత్సవాలను గురువారంతో ముగింపు చేశారు గిరిజన కుల బాంధవులు పెద్దలు బంధువులు అందరూ ఈ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని ఆడి పాడి అనంతరం దగ్గరలో ఉన్నటువంటి చెరువులో వాటిని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్. ఆధ్వర్యంలో. ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాతృవియోగం

గంగాధర ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోత్తూరి బాబు తల్లి ఐదు రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ సిరిమల్ల చందు కొత్త జయపాల్ రెడ్డి కి తెలియజేయగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న జైపాల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి మిత్రమండలి ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు సిరిమల్ల చందు, పోతూరి ప్రభాకర్, బీరెడ్డి కరుణాకర్ రెడ్డి (అల్ ఇండియా రెడ్డి సంఘం అధ్యక్షులు), బండారి శ్రీనివాస్, గుర్రం రాజిరెడ్డి, ఊకంటి శరత్ రెడ్డి పాల్గొన్నారు.

## రానున్న బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర కీలకం

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ



చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, ఆగష్టు 07.

రాజన్న సిరిసిల్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు బీసీ మండల నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరై, బీసీ ఐక్యత, మహిళల సామాజిక-రాజకీయ పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా నాగారం కొమరవ్వ మాట్లాడుతూ,బీసీ హక్కుల సాధనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ఈ రాఖీ పండుగను పురస్కరించుకుని మహిళల మధ్య బంధాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని తెలిపారు. రేపటి బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర గొప్పదిగా ఉండాలి ఆకాంక్షించారు.మహిళా నాయకులు తమ సోదరులకు రాఖీలు కట్టి, ప్రేమ, ఆత్మీయత, బాధ్యతల బంధాన్ని పరస్పరం పంచుకునే రాఖీ పండగ గొప్పదనాన్ని తెలియజేప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.






Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి వినియోగదారుల సదస్సులు ఏర్పాటు





-వీణవంక మండల ట్రాన్స్కో అధికారులు..

వీణవంక ప్రతినిధి, ఆగష్టు 7( తెలంగాణ పత్రిక).

జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని వీణవంక మండలం చల్లూరు ట్రాన్స్కో సెక్షన్ పరిధిలోని ఎల్బాక గ్రామంలో విద్యుత్ వినియోదారుల సదస్సు గురువారం నిర్వహించారు. ఈ లోకల్ కోర్టు వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆధ్వర్యంలో జరిగింది. వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి లోకల్ కోర్టులను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం, లో వోల్టేజ్ తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్లను మార్చడం, సర్వీసులో పేరు మార్పు, వాడకానికన్నా ఎక్కువ బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు లాంటి సమస్యలపై రాతపూర్వకంగా వినియోదారుడి నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామన్నారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, సబ్ డివిజన్ అధికారులు,వీణవంక సెక్షన్ ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి,చల్లూరు సెక్షన్ ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాస్, జమ్మికుంట సబ్ డివిజన్ సంబంధించిన విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## బేతిగల్ లో అదనపు 5 మెగావాట్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన అధికారులు...



వీణవంక ప్రతినిధి, ఆగష్టు 7( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గురువారం 33/11కేవీ సబ్ స్టేషన్ లో అదనపు 5 మెగావాట్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటు కొరకు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చంద్ర మౌళి డి ఈ ఈ ఎం ఆర్ టి కన్స్ట్రక్షన్ కరీంనగర్, లక్ష్మారెడ్డి, డి ఈ ఈ, హుజూరాబాద్ కిరణ్, ఏడిఈ టి ఆర్ ఇ , కరీంనగర్ రమేష్, ఏ ఏ ఈ , టి ఆర్ ఇ , కరీంనగర్ సురేశ్వర చారి, ఏ ఈ వీణవంక విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కారణంగా దిగివచ్చిన బీడీ కంపెనీ యజమాన్యం

కామారెడ్డి, ఆగష్టు 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కార్మికులు, కార్మిక సంఘాల పోరాట ఫలితంగా, రెండు రోజుల పని దినాలు పెంపుదల కు ఒప్పుకున్న, శిసాగర్%ఐ%సాబ్లే వాఘ్రే బీడీ యాజమాన్యం. సెంటర్లు బంద్ కార్యక్రమం తాత్కాలికంగా విరమణ... శివసాగర్ సాబ్లేవాఘ్రే బీడీ కంపనీ లో పనిచేయు బీడీ కార్మికులకు ,నేలకు 26,రోజుల చేతినిండా పని ఇప్పించాలని,జిల్లా లేబర్ కమిషనర్ గారికి, కంపనీ జనరల్ మేనేజర్ కి,వినతిపత్రం ఇవ్వడం తో పాటు నిన్న,రెండు గంటల పాటు కంపెనీ జనరల్ మేనేజర్ తో చర్చలు చేయడం, ఈ చర్చల్లో నిన్న పని దినాల పెంపుదల పై స్పష్టంగా చేప్పకోవడం,ఆందోళన తీవ్ర చేయడం కోసం, రేపు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయాలని మా "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ" నిర్మాణం తీసుకుని ,కామారెడ్డి జిల్లా కార్మికుల ను ఆందోళన సిద్ధం చేస్తుండగా, కంపెనీ యాజమాన్యం, దిగివచ్చి, ఈ రోజు వరకు నెలలో 9,రోజులు కు బదులుగా,11,రోజు లకు ,అంటే, అదనంగా, రెండు రోజులు పెంపుదల కు శివసాగర్, %ఐ% సాబ్లేవాఘ్రే బీడీ కంపనీ,జనరల్ మేనేజర్, శ్రీ, ధర్మేంద్ర గాంధీ గారు ప్రకటించారు, ఇది కార్మికుల విజయం,టేకేదార్లు విజయం, కార్మిక సంఘాల విజయం, బిఎల్ టీయూ, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ,విజయం, బౌవిషత్ లో ఇలా ఐక్య తతో పోరాటం చేస్తే సాధించని ఏమి ఉండదు, అడుక్కుంటే,వచ్చేది, బిక్షం,పోరాడుతే వచ్చే ది,విజయం... నిజామాబాదు శివాజీ నగర్ హెడ్ ఆపీసు పరిధిలో ,నిజామాబాదు జిల్లా జగిత్యాల జిల్లా, నిర్మల్ జిల్లా, సిరిసిల్ల జిల్లా, కామారెడ్డి జిల్లా, మెదక్ జిల్లా తదితర జిల్లాలో, పనిచేయు, వేలాది మంది బీడీ కార్మికులకు, ప్యాకర్లకు,టేకేదార్లకు ,నేలకు 26,రోజుల పని లేదు, నెలలో కేవలం 9,రోజులు కంపెనీ పని కల్పించడం ద్వారా, వేలాది మంది కార్మికులు, కార్మిక కుటుంబంలు,అర్ధ ఆకలి తో పస్తులుంటున్నారు,అందుకాని పనిదినాలు పెంచాలని,"తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ" అందోళనాలు సేసి కంపెనీ కి అనేక సార్లు విన్నవించినా ఫలితం లేదు, అందువల్ల, జెన్నెపల్లి,లో రెండు సెంటర్లు, నందిపేట్, డిచ్పల్లి, కామారెడ్డి, బిక్కనూర్, కచపూర్ తదితర బీడీ సెంటర్లు, ఆందోళన చేసి ఫలితం లేనందున ,సెంటర్ బంద్ చేశారు,వీరి న్యాయ మైన సమస్యలు పరిష్కారం చేయాలని కంపనీ యాజమాన్యం కు ,ఒత్తిడి చేయగా, నిన్న కంపెనీ జనరల్ మేనేజర్, ధర్మేంద్ర గాంధీ, బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, "ను చర్చలు పిలవడం జరిగింది, ఈ చర్చలో, కంపెనీ జనరల్ మేనేజర్, శ్రీ ధర్మేంద్ర గాంధీ, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, దాదాపు రెండుగంటల పాటు, జరిగిన చర్చలలో, కార్మికు కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని అవి,ఎమిటి అంటే, ఖాలి అయిన కార్మికుల ,స్దానం లో కొత్త వారికి పి,యప్,నెంబర్లు ఇవ్వడానికి అంగీకరించారు, మరియు ,నడుస్తున్న పనిదినల్లో ఏదైనా సమస్యలతో ఆరోజు బీడీ గంప రాకుంటే,ఆపనిని ఇంకో రోజు ఇస్తామని, నాన్యమైన తునికాకు ఇస్తామని, ఒప్పుకున్నాడు, కాని,పని దినాలు పెంపు దల విషయంలో, సాయంత్రం వరకు కంపెనీ యాజమాన్యం తో చర్చించి, పని దినాలు పెంపుదల కు కృషి చేస్తామని, కంపనీ జనరల్ మేనేజర్, శ్రీ ధర్మేంద్ర గాంధీ, ఈ చర్చలో హామీ ఇచ్చారు,మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, కంపెనీ జనరల్ మేనేజర్ గారికి, పనిదినా పెంచే వరకు, సెంటర్లు బంద్ కొనసాగుతుంది, అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది,సాయంత్రం, వరకు కంపెనీ నుండి ఎలాంటి స్పందన లేనందున, నిన్న నిజామాబాదు అసిస్టెంట్ లేబర్ కమిషన్ కి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, వినతిపత్రం ఇవ్వడం జరిగింది, లేబర్ ఆదికారి,తక్షణమే స్పందించి, ఈ సమస్యలను కంపెనీ యాజమాన్యం తన దగ్గర కు చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేస్తానని హమి ఇచ్చారు, ఇప్పటికీ కై పై యాజమాన్యం కార్మికుల సమస్యలు సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని లేనిచో మా తో కల్సివచ్చే కార్మిక సంఘాల తో ఎలాంటి పోరాటం చేయడానికై సిద్దంగా వున్న మని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ప్రకటించడం జరిగింది, ఇట్టి విషయం కార్మికుల కు తెల్సిందే, తిరిగి ఆందోళన తీవ్ర చేయడం లో భాగంగా, రేపు, అనగా, శుక్రవారం రోజు కామారెడ్డి కలెక్టరు కార్యాలయం ముట్టడి చేయాలని, కామారెడ్డి, కచపూర్, బిక్కనూర్, సెంటర్ల కార్మికుల ను సిద్దాం చేయగా ,శివసాగర్, సాబ్లేవాఘ్రే యాజమాన్యం, ఈ రోజు దిగివచ్చి, రెండు రోజులు పెంపుదల కు ఒప్పుకోవడం, ద్వారా, సెంటర్లు బంద్ కార్యక్రమం,కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం లేదు, దినిని బీడీ కార్మికులు, ప్యాకర్లు, టేకేదార్లు, గమనించలని కోరారు

# ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి పటిష్ట చర్యలు:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడి భవనాన్ని కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్

ముస్తాబాద్ ఆగష్టు 07(తెలంగాణ పత్రిక)

ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కేకే మహేందర్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభించామని వివరించారు. అంగన్వాడీల కోసం నూతన భవనాలు నిర్మించి,మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ.. పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. పక్కా భవనాలతో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.

అన్నిటికి మూలం



అన్నిటికి మూలం అంగన్వాడీ విద్య అని కే కే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 98 అంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రీ ప్రైమరీ విద్య బలంగా ఉంటేనే మిగతా విద్యా అభ్యాసానికి ఇబ్బందులు రావని వివరించారు. నూతన అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా ఎక్కడైనా అంగన్వాడీ కేంద్రంలో అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిన భవనాలను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కార్పోరేట్ స్థాయి శిక్షణను ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి



లక్ష్మీరాజం,స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) మృతి బీజేపీ పార్టీకి తీరని లోటు బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

నర్సంపేట ఆగష్టు 7 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట టౌన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్(చిన్న ) అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఘన నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా



ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,రవీందర్ రెడ్డి, కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల



అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, కాసుల నాగేంద్రబాబు,వరంగంటి రాజకుమార్, తప్పేట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

## సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

మామడ మండల్ రిపోర్టర్ ఆగష్టు 7( తెలంగాణ పత్రిక)



మామడ మండలం కమల్ కోట్ గ్రామంలో రూ.5 లక్షలతో యాదవ సంఘ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం భూమి పూజ చేసారు. చేసిన అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మం బాపు రెడ్డి , రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జాలం సింగ్, రమణ,సూరి, తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంతులు తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు..!

-ఆడి పాడిన గిరిజన మహిళలు

అక్కన్నపేట మండలం తెలంగాణ పత్రిక ఆగష్టు 7



అక్కన్నపేట మండల పరిధిలోని పంతులు తండా తరాచంద్ తండాలలో ఘనంగా గిరిజనుల వేడుక అయినటువంటి తీర్పణలను నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గిరిజనులు తెలిపారు తొమ్మిది రోజులు గిరిజన యువతులు ఆడి పాడి గోధుమ నారును, అత్యంత ఆరాధ దైవంగా భావించే మేరా మా యాడి ఆశీస్సులతో ఈ తీజ్ ఉత్సవాలను గురువారంతో ముగింపు చేశారు గిరిజన కుల బాంధవులు పెద్దలు బంధువులు అందరూ ఈ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని ఆడి పాడి అనంతరం దగ్గరలో ఉన్నటువంటి చెరువులో వాటిని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్. ఆధ్వర్యంలో. ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

-స్టేట్ బ్యాంక్ మేనేజర్ టి కృష్ణ

కల్లూరు ఆగష్టు 8 (తెలంగాణ పత్రిక):



ప్రమాదాలు ఎప్పుడూ, ఎలా జరుగుతాయో ఎవరూ నిర్ణయించలేమని ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని కల్లూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ టి కృష్ణ బ్యాంకు ఖాతాదారులను కోరారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణాంతరం తన కుటుంబానికి ఆర్థిక ఆసరాగా జీవిత, ప్రమాద బీమాలు ఉపయోగపడతాయని తెలిపారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పథకాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ కల్పిస్తుందని ప్రతి ఒక్క ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడాదికి 2000 రూపాయలు చెల్లించి 40 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, వెయ్యి రూపాయలు చెల్లిస్తే 20 లక్షలు, 500 ప్రీమియంతో పది లక్షల వరకు పొందవచ్చని తెలిపారు. తేలు, పాము కాటు, పిడుగుపాటు, కరెంట్ షాక్ వంటి ఏ విధమైన ప్రమాదం వాటిలిన ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. అంతేకాకుండా పీ ఎం ఎస్ బి ఐ పథకంలో కేవలం 20 రూపాయలతో 70 సంవత్సరాల వరకు రెండు లక్షల ప్రమాద బీమా ఉంటుందని, 436 రూపాయల ప్రీమియంతో పి ఎం జె జె బి వై పథకం ద్వారా సహజ మరణానికి సైతం రెండు లక్షల ప్రమాద బీమా కలిగి ఉంటుందని తెలిపారు. అద్భుతమైన ఈ అవకాశాలను ఖాతాదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన పసుమర్తి



కల్లూరు, ఆగష్టు 07 (తెలంగాణ పత్రిక)

రాజీవ్ గాంధీ మెమోరియల్ స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఖమ్మం, కొత్తగూడెం జట్ల మధ్య జరుగుతున్నటువంటి క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ప్రారంభించారు. రాజీవ్ గాంధీ మెమోరియల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ మూడవ రోజులో భాగంగా కల్లూరు గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నందు గురువారం కొత్తగూడెం,ఖమ్మం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా పసుమర్తి చందర్ రావు హాజరై మ్యాచ్ కు ముందు ఇరుజట్ల క్రీడాకారులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఈటి వీర రాఘవయ్య, ఇరుజట్ల కోచులు, మ్యాచ్ రిఫరీ గౌతంరెడ్డి, రాహేల్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి హార్దిక సహాయం

నర్సంపేట ఆగష్టు 7 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం లోని జర్నీబావి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త కూస రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది, వారి ఆత్మకు శాంతి కలగాలని వారి ఎస్ఎస్ సి 1999-2000 బ్యాచ్ కి చెందిన స్నేహితులు వారి కుటుంబానికి50000=00యాబై వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముత్యాల స్వామి, బొగ్గుల దేవేందర్, బోగిరవిందర్,ాణి, మమత, రజిత, స్వప్న, రజినీ, నర్మద ,అంచురి శరత్, సురేష్, 30మంది స్నేహితులు

# గంభీరావుపేటలో తల్లి పాల వారోత్సవాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7

బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే ఆ బిడ్డకు రోగనిరోధక శక్తి పెంపొందుతుందని సూపర్వైజర్ రేణుక అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ రేణుక హాజరు కాగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి ముర్రుపాలు ఇవ్వాలని, ఆ బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు. ముర్రుపాలు బిడ్డకు సంజీవిని వంటి దన్నారు. బాల్యవివాహాలు జరపడం వల్ల ఆ కుటుంబాలు జీవితకాలం నిలవడం లేదన్నారు. పిల్లలు మేజర్లు అయ్యాకే వారి ఇష్టాలకు అనుగుణంగా వివాహాలు జరపాలన్నారు. బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని, ఒకవేళ అలా జరిపితే ఆ కుటుంబ సభ్యులంతా నేరస్తులేనన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి ఆమె వివరించారు. బాల్య వివాహం జరుగుతున్నాయని తెలుస్తే 1098 టోల్ ఫ్రి నెంబర్ కు తెలియజేయాలని చెప్పారు. గర్భవతులకు శ్రీమంతం, ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు ఈకార్యక్రమంలో సెక్టర్ టీచర్లు, ఏఎన్ఎం, ఆశాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.ం

# ఈ నెల 09 న మందకృష్ణ మాదిగ సత్తుపల్లి రాక

సత్తుపల్లి, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)



వికలాంగులు, వృద్ధులు, వితంతువులకై తెలంగాణ ప్రభుత్వంతో యుద్ధం ప్రకటించిన మందకృష్ణ మాదిగ ఈ నెల 09 న సత్తుపల్లికి వస్తున్నట్లు ఎంఆర్పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, సత్తుపల్లి ఇంచార్జ్ కూరపాటి సునీల్ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ముత్తారావు మాదిగ తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసం, వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్ 4000లకు, కండరాల క్షీణత కలిగిన వారికి 15000 లకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లో 09 తారీకున నిర్వహించే వీహెచ్పిఎస్ మహా గర్జన సన్నాహ సభకు ముఖ్యఅతిథిగా వచ్చుక్ మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావుకు నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు..

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్7



తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా మురళి, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిదేపల్లి వెంకటేశ్వర్లరావు జి.వి.ఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నర్సంపేట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక

ముద్దునూర్ గ్రామంలోని చాలా వెనుకబడిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్సీ కాలనీలో కోయిల రాధ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి. ముద్దునూరు గ్రామంలో గల .విభిన్నవంతులు గొప్ప గొప్ప మేధావులు యువకులు మంచి మనసున్న నాయకులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొదలగు గ్రామస్తుల సౌజన్యంతో కోయిల రాధా భర్త ఏలియా కుటుంబానికి ఆర్థిక సహాయంగా 17000 రూపాయలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అందించాము ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చింత కుమారస్వామి. ప్రధాన కార్యదర్శి గురిమిళ్ల శ్రీవర్ధన్ బోళ్లేపల్లి వెంకన్న. కోయిల రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు.పసుల సదానందం.

# పాఠశాల పూర్వ విద్యార్థుల శ్రమదానం

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, పేరెంట్స్.**

నేరేడువద్ద : ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



జడ్.పి.హెచ్.ఎస్ సోమవరంలో పూర్వ విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సమక్షంలో పిచ్చి మొక్కలు, ఆటస్థలం పారిశు ధ్య కార్యక్రమం నిర్వహించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సీనియర్ నాయకులు షేక్ రహీముద్దీన్ ఆదేశానుసారం పాఠశాల పరిసరాలు వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలనే సంకల్పంతో పూర్వ విద్యార్థులు దొడ్డపల్లి రవి ఆధ్వర్యంలో , గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారం తో పాఠశాల పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల మంజుల, ఉపాధ్యాయ బృందం కె సైదయ్య, కొడతల వినోద్‌కుమార్, సినాద్ శ్రీను, హరీష్ నాయక్ , అశోక్ , సైదమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన చందుర్తి ఎస్ఐ రమేష్

తెలంగాణ పత్రిక,చందుర్తి మండలం, ఆగష్టు 07.



డిజిటల్ యుగంలో సైబర్ నేరాల భూతం భయపడే స్థాయిలో విస్తరిస్తుందని, యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని చందుర్తి ఎస్ఐ రమేష్ అన్నారు. గురువారం చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లకు పంపే ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేస్తే పర్సనల్ డేటా దోచుకోవచ్చని హెచ్చరించారు. జాబ్ ఆఫర్లు, లోన్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్ పేరిట మోసాలు జరుగుతున్నట్లు వివరించారు. ఇటీవల వెలుగు చూస్తున్న డిజిటల్ అరెస్టు మోసం గురించి వివరించి, ఎలాంటి లింకులు, ఫోన్‌కాల్‌లను నమ్మవద్దని సూచించారు. "మీ మొబైల్ నంబర్ న్యాయస్థానం నుంచి అరెస్ట్ వారెంట్‌కు సంబంధించినది" అనే పేరుతో వచ్చే కాల్స్ పూర్తిగా నకిలీవేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఎలాంటి సందేహాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌లే ఉపయోగించాలని ఎస్ఐ రమేష్ పలు సూచనలు చేసారు.

# సినియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసులు ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**-సినియర్ సిటిజన్ సంరక్షణ చట్టం అమలు కు పకడ్బందీ చర్యలు**

**-సీనియర్ సిజన్ సంరక్షణ చట్టం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల ఆగస్టు 07(తెలంగాణ పత్రిక)



సినియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసులు ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం అమలులో భాగంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసులో మానిటరింగ్ సిస్టం తయారు చేయడం జరిగిందని అన్నారు.సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసులు ఆఫ్ లైన్ లో కాకుండా, ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాలలో సీనియర్ సిటిజన్ కేసుల ఆన్ లైన్ ఫైలింగ్ చేసుకోవాలని అన్నారు.ఆన్ లైన్ లో కేసు పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు తెలుస్తాయని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం అమలుకు పకడ్బందీ చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ శీలం కృష్ణారెడ్డి కుటుంబానికి gReat గ్రూప్ తరపున రూ.2 లక్షల ఆర్థిక సహాయం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





కుర్నవల్లి గ్రామం, ఖమ్మం జిల్లా ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుర్నవల్లి గ్రామానికి చెందిన శ్రీ శీలం కృష్ణారెడ్డి కుటుంబానికి %గ్రేమ్% గ్రూప్ సభ్యుల సౌజన్యంతో రూ.2,00,000/- (రెండు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామస్థాయిలోనే కాకుండా, సమాజానికి సేవ చేయాలనే %గ్రేమ్% గ్రూప్ వారి సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించబడింది. ఈ సహాయం, కుర్నవల్లి గ్రామానికి చెందిన యూట్యూబర్ శ్రీ %రాా%. రామ సేతిరెడ్డి గారు "ఈ వ్యాధికి వైద్యం లేదు %-% 1000 రోజుల వ్యాధి గురించి విన్నారా?" అనే శీర్షికతో తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వీడియోను %గ్రేమ్% గ్రూప్ సభ్యులు గమనించడంతో మొదలైంది. వీడియో చూసిన తర్వాత, సభ్యులు వెంటనే చర్చించి, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా, శ్రీ శీలం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మరియు కుర్నవల్లి గ్రామ పెద్దలు %గ్రేమ్% గ్రూప్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. %గ్రేమ్% గ్రూప్ ఈ సహాయాన్ని తాత్కాలికంగా మాత్రమే కాకుండా, శాశ్వతంగా ఆదరణ చూపే దిశగా చర్యలు చేపడుతోంది. ఈ కుటుంబానికి నెలనెలా ఆదాయ వనరులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రూప్ ప్రకటించింది. అదనంగా, ఈ కుటుంబంలోని విద్యార్థి ు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న శ్రీ శీలం కృష్ణారెడ్డి కుమారుడిని ఇంటర్మీడియట్ నుండి ఉన్నత విద్య వరకు చదివించేందుకు %గ్రేమ్% ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి విద్యా సహాయం అందించనున్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ ముఖ్య సభ్యులు: డా. కె. సత్యనారాయణ రెడ్డి %-% ట్రస్ట్ చైర్మన్ గాదె మాధవరెడ్డి - జనరల్ సెక్రటరీ వై. శ్రీకాంత్ రెడ్డి - వైస్ చైర్మన్ దగ్గుల మాధవరెడ్డి బ్రిజలర్ భీమిరెడ్డి కృష్ణారెడ్డి రిటైర్డ్ ఆర్డీవో దగ్గుల రఘుపతి రెడ్డి - రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి - రిటైర్డ్ హౌసింగ్ రామసహాయం అజిత్ కుమార్ రెడ్డి రిటైర్డ్ కర్నాటి సాంబశివరెడి గుమ్మగుంట్ల పురుషోత్తం రెడ్డి - హెల్త్ డిపార్ట్మెంట్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి - పోలీస్ డిపార్ట్మెంట్ జంగా నాగార్జున రెడ్డి %-% ఎణభీజ% బ్యాంకు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆర్మీజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కేర్ హెల్త్ సీనియర్ ప్లానర్ అయిలూరి కృష్ణారెడ్డి కుర్నవల్లి గ్రామ పెద్దలు ఈ మహత్తర కార్యక్రమం %గ్రేమ్% గ్రూప్ వారి నిస్వార్థసేవా భావాన్ని మరియు సమాజం పట్ల వారి బాధ్యతను చాటిచెప్పింది. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాబోయే ఎన్నికల వ్యూహాలపై సమగ్ర చర్చలు

సత్తుపల్లి, ఆగస్ట్ 07 (తెలంగాణ పత్రిక)



ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మద్దిశెట్టి సామేలు బెంగళూరులో జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర రైల్వే బోర్డు సభ్యులు యష్ పవార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు తెలంగాణలో రాబోయే ఎన్నికల వ్యూహాలపై, పార్టీ అభివృద్ధి గురించి, బలమైన యువతను ప్రోత్సహించడంపై సమగ్ర చర్చలు జరిపారు. అలాగే ఆగస్టు 9వ తేదీన జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానాన్ని యష్ పవార్ కి అందజేశారు.ఈ సమావేశాన్ని అభినందించిన యష్ పవార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్సీపీ పార్టీకి నూతన శక్తిని అందిస్తూ మద్దిశెట్టి సామేలు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. పార్టీకి పట్టుసంస్థలను తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. ఇక జాతీయ స్థాయిలో నూతన నాయకత్వానికి మద్దిశెట్టి సామేలు నిలబడ్డారని, ఎన్సీపీ యువజన జాతీయ అధ్యక్షుడు ధీరజ్ శర్మ, జాతీయ అధ్యక్షుడు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మద్దిశెట్టి సామేలు సేవలను ప్రశంసిస్తూ ఆశీర్వచనాలు పంపినట్లు యష్ పవార్ తెలిపారు. సమర్థతతో పనిచేసే నాయకులు నేటి రాజకీయాల్లో చాలా తక్కువగా ఉన్నారని, అలాంటి వారికి పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని అని ఈ సందర్భంగా యష్ పవార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేని శివ శంకర్ , పలగాని శ్రీనివాసరావు గౌడ్, శ్రీనివాస్ జి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్..

**-ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి అని రవీందర్ యాదవ్ కు తెలిపిన కేటీఆర్ ..**

**-కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి..**

**-కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆగం .. శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ ధ్వజం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 07,



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని శేరిలింగంపల్లి యువనేత రవీందర్ . గురువారం నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పరిస్థితులను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తాం అని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను అని వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్పితే హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. కనీసం హైదరాబాద్ జిల్లాకు మంత్రి కూడా లేదు అన్నారు. పేదల కోసం పని చేసిన పార్టీ బీ ఆర్ ఎస్ మాత్రమే అని, కమిషన్ ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారు అని ఆరోపించారు. కెసిఆర్ పై కుట్ర పూరితంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుంది అని మండిపడ్డారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించిన నేత కెసిఆర్ అని కొనియాడారు. రానుంది బీఆర్ఎస్ ప్రభుత్వమే నని ధీమా వ్యక్తం చేశారు..

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన దయానంద్



పెనుబల్లి, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)

పెనుబల్లి మండలం, ఉప్పలచలక గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బ్రెగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు, ఉపాధ్యాయుల రోజువారి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఉచిత షుగర్ పరీక్షలు..



తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్టు 7

ఎన్టీఆర్ కాలనీ నందు ఉచిత షుగర్ ,బిపి ,పల్స్ , వెయిట్, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ నందు ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్ ,నిర్ధారణ పరీక్షలు 55 మందికి చేయటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ నందు ఉచిత పరీక్షలు చేయించుకున్న వారిలో ఇద్దరికి బీపీ, షుగర్లు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి పరీక్ష చేయించుకుని మందులు వాడవల్సిందిగా తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ అంజనేయులు, డి సి దగ్గులరాజశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుంది

**-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 07 సంగారెడ్డి జిల్లా

చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుంది: అదనపు కలెక్టర్ ( స్థానికసంస్థలు ) చంద్రశేఖర్ జాతీయ చేనేత దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ చేనేత కార్మికులు తమ వృత్తిలో అధునాతన పద్ధతులు అవలంబించాలి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేనేత వృత్తి మరింత అభివృద్ధి చేనేత మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందాలి. చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానికసంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా చేనేత కల అంతరించిపోకుండా ఉంటుందన్నారు. చదువుకున్న యువకులు చేనేత వృత్తిలోకి వస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పని సులువు అవడంతోపాటు అనేక నూతన రకాల ఉత్పత్తులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో 4 చేనేత




సహకార సంఘాలలో 74 చేనేత మగ్గాలు జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నాణ్యమైన లుంగీలు, తువ్వాలలు, చేతి రుమాలు , మెరినో ఉన్ని బ్లాంకెట్ లు, మగ్గాలపై ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నేతన్న అభయహస్తం కార్యక్రమంలో భాగంగా రూ.168 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో చేనేత సహకార సంఘాల%ఎబ% పావుల వడ్డీ రుణాలు కామన్ వర్క్ షెడ్ ఏర్పాటు , 40% రాయితీపై నూలు, క్యాష్ క్రెడిట్, లాంటి పథకాల ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నేతన్న పొదుపు పథకం లో చేనేత కార్మికులు ఎనిమిది శాతం డబ్బులు చెల్లిస్తే ప్రభుత్వం ఎనిమిది శాతం డబ్బులు జమ చేస్తుందన్నారు జిల్లాలో అర్హత కలిగిన 31 మంది చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హత పొందినట్లు తెలిపారు. నేతన్న భద్రతా పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వల్ల చేనేత కార్మికులు మరియు మరమగాల కార్మికులు మరణించితే వారి నామినీకి జీవిత బీమా సంస్థ ద్వారా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం లో 54 మంది చేనేత కార్మికులు అర్హత పొందినట్లు తెలిపారు నేతన్న భరోసా పథకం లో జియో ట్యాగింగ్ నెంబర్ కలిగిన చేనేత కార్మికులకు వారి నిలవారి ఉత్పత్తి సామర్థ్యమును బట్టి సంవత్సరానికి 18000 మరియు అనుబంధ కార్మికులకు 6000 కార్మికుల ఖాతాలు జమ చేస్తున్నట్లు తెలిపారు ఈ పథకంలో జిల్లాలో 31 మంది చేనేత కార్మికులు నమోదైనట్లు తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచించారు ఈ పథకాలతో పాటు చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు డ్వాక్రా స్వయం సహాయక సంఘాల వలె సంఘాలుగా ఏర్పడి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఉపాధి పొందవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తామ వృత్తిలో ఇంకా మెరుగైన పద్ధతులు ఏమేమి చేస్తే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందో సమగ్రంగా నివేదిక సమర్పిస్తే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా కార్యక్రమాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ అధికారి వెంకట్రావు . హెచ్ డబ్ల్యు సి ఎస్ ప్రెసిడెంట్ వర్కల అశోక్, కృష్ణయ్య హెచ్ డబ్ల్యు సి ఎస్ డైరెక్టర్ వరలక్ష్మి, గిపేట నారాయణఖేడ్ చేనేత సహకార సంఘాల సభ్యులు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యశాల

**-బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7

భారతీయ జనతా పార్టీ జాతీయ,రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేడు హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భావితరాలకు తెలియపరచి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా ఈనెల 13, 14 తేదీలలో అన్ని గ్రామాలలో స్వతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయడంతో పాటు ప్రతి ఇంటిపై



జాతీయ జెండా ఆగస్టు 13 నుండి ఆగస్టు 15 వరకు త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి సాయంత్రం త్రివర్ణ పథకాన్ని గౌరవప్రదంగా అవనతం (తీసివేయాలి) చేయాలి మండల కేంద్రంలో త్రివర్ణ పతాకంతో ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు, దుంపటి ఎల్లెందర్,ప్రధాన కార్యదర్శి రామాపురం విగ్నేష్ గౌడ్, కార్యదర్శులు తోక స్వామి, దేవరాజు, కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్యం, ఆంజనేయులు, భాష వేణి సత్యనారాయణ, కొక్కు దేవేందర్ యాదవ్, బూత్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, మహేష్ యాదవ్, దేవేందర్ గౌడ్,రంగు దేవరాజు, మల్లు గారి శ్రీనివాస్ గౌడ్, దండవేణి నర్సింలు, పుల్యా నాయక్, దేవేందర్ నాయక్, జంగిటి రమేష్,పెండ్యాల బాలయ్య, మెట్టు నవీన్, శ్రీధర్ గౌడ్, నాయకపు నరేష్, మంద శ్రీనివాస్,రోడ్డ రాజు, మూడం నరేష్, రమేష్,దండవేణి హరీష్,నారాయణ తోపాటు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం..







**-వ్యవసాయ,సహకార,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్07తెలంగాణ పత్రిక : చేనేత రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.గురువారం నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా లోజాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ లతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగాఉందని స్వయం సహాయక సంఘాలకు దాదాపు కోటి 30 లక్షల లోపు బతుకమ్మ చీరలు అందించే దిశగా చేనేత కార్మికులకు ఎక్కువ శ్రమ తప్పదని అలాగే అందించే చీరలుకూడా ఎక్కువ మన్నికతో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 2016 నుండి జాతీయ చేనేత దినోత్సవాన్ని గొప్ప పండుగగా నిర్వహించు కుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు.దేశ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరు ప్రతిష్టలు అందుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.ముఖ్యంగా చేనేత కార్మికులకు మహనీయనేత కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందజేస్తున్నామని అన్నారు. అలాగే 2023 సంవత్సరం నుండి చేనేతరంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వివరించారు. తెలంగాణలోని గద్వాల,పోచంపల్లి, నారాయణపేట, సిద్ధిపేట గొల్ల భామ అలాగే వరంగల్ చేనేత చీరలకు ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి పేర్కొన్నారు.1905 లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెంగాల్ విభజనకు నిరసనగా ఆగష్టు 7 వ తేదినాడు స్వదేశీ ఉద్యమము ప్రారంభించబడిందని మంత్రి పేర్కొన్నారు.అదేవిదంగా భారత ప్రభుత్వం 2015 సంవత్సరంలో ఆగష్టు 7వ తేదీన, జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించిందని మంత్రి అన్నారు. అలాగే ఆగష్టు 7 న జాతీయ చేనేత దినోత్సవము జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వము చేనేత అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమము కొరకు వినూత్న పథకాలను రూపొందించి ఇక్కడ కూడా రాజీ పడకుండా అమలు చేయుటకు పూనుకొన్నదని మంత్రి పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయంలో ఆగిపోయిన పలు పథకాలకు నిధులను కేటాయించడం జరిగిందన్నారు.

**-తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం (నేతన్నకు చేయూత):**

చేనేత కార్మికుల లో పొదుపు అలవాటును పెంపొందించుటకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 16%,తెలంగాణ నేతన్న పొదుపు పథకం ద్వారా చేనేత కార్మికుల ఖాతాలలో జమ చేయుచున్నామని మంత్రి అన్నారు.జాతీయ చేనేత దినోత్సవము సందర్భముగా చేనేత జౌళి శాఖ వారు నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శనను మరియు అమ్మకాలు తెలంగాణాలోని పోచంపల్లి, ఇక్కాత్,గద్వాల్,నారాయణపేట, గొల్లభామ,కాటన్ మరియు పట్టు చీరలు,బెడ్ షీట్స్,లుంగీలు,టవల్స్,షర్ట్స్,డ్రెస్ మెటీరియల్ అమ్మకానికి ఉంచనైనదని టేస్కో వస్త్రాలపై 30% రిబేటు కలదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే చేనేత కార్మికులు అండగా నిలవాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి,ఎక్స్ చైర్మన్ ఆప్కోగడ్డం జగన్నాథం అధ్యక్షులు, కార్యదర్శులుజోలి శాఖ ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇండస్ట్రియల్ కారిడార్ నిమ్జ్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు07 సంగారెడ్డి జిల్లా ఇండస్ట్రియల్ కారిడార్ నిమ్జ్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సూచించారు గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్ భూ సేకరణ పనులు,నిమ్జ్ ఇండస్ట్రియల్ కారిడార్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష జరిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో తీసుకుంటున్న టీజీఐఐసి ప్రాజెక్టు జిల్లా పరిధిలో పారిశ్రామిక కారిడార్, నిమ్జ్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారుఈ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, జిల్లాలో



ఉద్యోగ అవకాశాల కల్పనకు మార్గదర్శకంగా నిలువనున్నట్లు తెలిపారు. నిమ్జ్ ప్రాజెక్టు ఫేజ్-1 (మొదటి దశ)కు సంబంధించి బర్దిపూర్, శీలపల్లి గ్రామాల్లో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం, ఇతర ప్యాకేజీల వివరాలు, భవిష్యత్తులో జరగనున్న గ్రామాభివృద్ధిపై సమగ్రంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు అలాగే ఫేజ్-2 (రెండవ దశ)లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందనీ, వాటికి సంబంధించిన పరిహార చెల్లింపులు త్వరితగతిన చెల్లించే దిశగా కలెక్టర్ పలు సూచనలు చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశ్రామిక కారిడార్ పరిధిలో వాటర్, రోడ్, ఎలక్ట్రిసిటీ, డ్రెయినేజ్ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు కూడా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జహీరాబాద్ నిమ్జ్ ప్రత్యేకాధికారి ఆర్ డి ఓ రాం రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**-సిరిసిల్లలోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కేకే మహేందర్ రెడ్డి**

రాజన్న సిరిసిల్ల ఆగష్టు 07(తెలంగాణ పత్రిక)





జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కేకే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు.జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు,స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, వస్త్ర పరిశ్రమ యజమానులు,ఆసాములు,నేత కార్మికులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్



నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆప్యాయంగా తమ తోబుట్టువులకు స్నేహితులకు రాఖీ కట్టి నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం పుణ్యభూమి అని, ఈ పుణ్యభూమిలో జన్మించడం పూర్వజన్మ సుకృతమని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడడానికి మనందరం పాటుపడాలని ఆకాంక్షించారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ భారతదేశం సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు నిలయమని, వాటిని మనందరం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు అనుముల వీరేశం, కత్తుల రాంరెడ్డి, రాగుల వీరారెడ్డి, దుద్దెడ పరశురాములు, శ్రీనివాస్, చేర్యాల సతీష్, బొజ్జ చంద్రకాంత్, ధీకొండ గోవర్ధన్, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్షాబందన్...వృక్షా బందన్



దుబ్బాక, ఆగస్టు07(తెలంగాణ పత్రిక):

అక్బర్ పేట భూంపల్లి మండలం కూడవెల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం రాఖీలు కట్టుకొని రక్షా బంధన్ పండుగను వృక్షా బంధన్ గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడూరు సంజీవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, మానవాళి మనుగడ కోసం చెట్లను రక్షించాలనే ఉద్యేశంతో ప్రతి సంవత్సరం విద్యార్థులు, గ్రామస్థులతో కలిసి చెట్లకు రాఖీలు కట్టిస్తున్నామని విద్యార్థులకు చెట్ల గొప్పతనం, అవసరము, ఉపయోగాల గురించి వివరించామన్నారు. ఒక విద్యార్థికి, ఒక్క చెట్టును దత్తత ఇచ్చి వారి పేరును చెట్టుకు రాసి, ఆ చెట్టు బాధ్యత వారికే ఇవ్వడం జరిగిందన్నారు. మొక్కల పెంపకం పట్ల విద్యార్థుల బాధ్యతను పెంచడం కోసం ప్రతి సంవత్సరం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెరుకు లావణ్య, ఎస్ఎంసి చైర్మన్ అనురాధ, వివోఏ ఎస్.రమాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ద

# తల్లిపాలు బిడ్డకు అమృతంలి

**ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంఘమిత్రలి**

(తెలంగాణ పత్రిక)ఆగస్టు 7:



ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రైతు వేదికలో తల్లిపాల వారోత్సవాలు నులి పురుగుల నివారణ పై సిబ్బందికి అవగాహన.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొనడం జరిగిందని తెలిపారు తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని బిడ్డకు జన్మనిచ్చిన ప్రతి ఒక్క తల్లి తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతుందని ఇప్పుడున్న రోజులలో డబ్బాలతో బిడ్డలకి పాలు తాగిస్తున్నారని అన్నారు తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండవచ్చునని తెలిపారు ఈరోజు ఎండిటి ప్రోగ్రాం గురించి ఎన్ డి డి అనగా నేషనల్ డి వార్మింగ్ డే గా వివరించడం జరిగిందన్నారు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కనుక నులి పురుగుల నివారణకై మెడిసిన్ ఆల్బెండజోల్ టాబ్లెట్ ఏ వయసుకు ఎంత డోసు ఇవ్వాలని సిబ్బందికి వివరంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవంత్,హెల్త్ ఎడ్యుకేటర్ టి రమాదేవి,హెల్త్ బి సులోచన, హెల్త్ సూపర్వైజర్ అసిస్టెంట్ ఎం నరేష్,ఏఎన్ఎం బి సుగుణ,టి రమణ,పి సావిత్రి,ఆశాలు,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లి అంగన్వాడీ కేంద్రం-2లో తల్లి పాల వారోత్సవాలు

వేములవాడ అర్బన్, ఆగస్టు,7, తెలంగాణ పత్రికలి



వేములవాడ మండలం సంకేపెల్లి గ్రామం లో అంగన్వాడీ కేంద్రం-2 లో గురువారం రోజున తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ దేవలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు)అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముక్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దేవలక్ష్మి, ఏఎన్ఎం సంధ్య, ఆశా వర్కర్ రేణుక, ఆయమ్మ మునమ్మ మరియు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పోరాటం



నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

బీసీ వర్గాల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తున్నదని సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న "చలో ఢిల్లీ – బీసీ హక్కుల పోరాటం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపట్టిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. బీసీలకు ప్రాముఖ్యత, గుర్తింపు, సాధికారత కల్పించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తోందని పేర్కొన్నారు. కేవలం తెలంగాణ స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా చర్చకు తీసుకురావాల్సిన అంశమని చెప్పారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు, బడుగు వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వివరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పటికీ బీసీ వర్గాలు అన్ని రంగాలలో అనేక అన్యాయాలు ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ మార్చగల పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పవన్ కుమార్ అన్నారు. ఇతర పార్టీలన్నీ బీసీలపై కేవలం హామీలతో పరిమితం అవున్నాయని చెప్పారు. వాస్తవిక చర్యలు చేపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారని తెలిపారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షుడు సాదుల సాయి ప్రతాప్, సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రాకేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, కర్రె మధు, నాయకం సాయి కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



మణుగూరు ఆగస్టు 7,తెలంగాణ పత్రిక.

11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నాడు మణుగూరు పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో మణుగూరులోని పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ.. మన పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి అన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతను, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి మరియు చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటాం అన్నారు. దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించరన్నారు. ఈ కార్యక్రమంలోమణుగూరు మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వ రపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి నరసింహారావు, కొరివి బసవయ్య, కూచన మల్లేష్, గోదారి రాజేశ్వరరావు, కోటా రాంబాబు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, చీకటి తిరుపతయ్య,ఎలగందల సురేష్, కోట వెంకటేశ్వరరావు, దాసరి అనిల్ కుమార్, కుచన రవి, తదితర కులబాంధవులు పాల్గొన్నారు.

# మాల్ లో బీజేపీ సంపర్క్ అభియాన్ విజయవంతం

యాచారం ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక ):-



యాచారం మండలం మాల్ గ్రామంలో బీజేపీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. ప్యాక్స్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,ప్రధాని మోదీ సారథ్యంలోని అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్,మారగోని శేఖర్,మేకం ఐలేష్,బన్నే శివ,డెరంగుల శివలింగం,చిన్నోళ్ల శ్రీకాంత్,పెద్దోళ్ల విజయ్,దేరంగుల ఆనంద్,గుండు సాయి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు మర్చిపోయి... తన బిజినెస్‌కే ముడిపడి పోయిన టీచర్!

తెలంగాణ పత్రిక అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 7

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రభుత్వం విద్య రంగాన్ని అభివృద్ధి పరచాలని అన్ని విధాల కృషి చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకాలు బాలలకు ఉచిత బుక్స్ డ్రెస్‌లు మధ్యాహ్న భోజనం డిజిటల్ తరగతులు వంటి ఎన్నో పథకాలు అమలవుతున్నాయి. కానీ ఆ ఆశయాలను కొందరు టీచర్లు తమ ఆచరణతో తుడిచిపెట్టేస్తున్నారు. అశ్వారావుపేట మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామం లో ఓ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు స్కూల్ టైములో స్కూల్‌లో ఉండాల్సిన సమయాల్లో వ్యక్తిగత పనులకోసం బయటకి వెళ్లిపోతున్నాడు. హెడ్ మాస్టర్ పరిమిషన్ అడిగి కూడా పిల్లల అవసరాల కోసం కాదు తన స్వంత బిజినెస్ అభివృద్ధి కోసం ఉపయోగించుకుంటున్నాడు. స్కూల్‌కు వచ్చినా%ె% ఫోన్‌లో మునిగిపోయి కుర్చీలో నిద్రపోయే ఉండే వాడే తప్ప, విద్య బోధన అతనికి ముఖ్యమేమీ కాదు. పిల్లలు ఏమవుతున్నారు. ఏం నేర్చుకుంటున్నారు అన్న స్పూర్తి గానీ బాధ్యత గానీ కనిపించడం లేదు. ఈ టీచర్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోంది. ప్రజల్లో ఆగ్రహావేశం ప్రభుత్వ స్కూల్



ఉపాధ్యాయుడిగా విధుల్లో ఉండి ప్రజల నుంచి జీతం తీసుకుంటూ విధులను నిర్లక్ష్యం చేయడం ఏమిటి? బిజినెస్‌నే చేయాలనుకుంటే విధులకు రాజీనామా చేసి బయట బిజినెస్ చేసుకోవాలి, అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యంపై ఎమ్ ఈ ఓ మరియు డి ఈ ఓ కలెక్టర్ వంటి అధికారులు వెంటనే స్పందించి, విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకోవాలి అనే డిమాండ్ ఉధృతమవుతోంది.



పూర్తి నిజాలు వెలికి తీయబోతున్నాం... ఈ టీచర్ వ్యవహారంపై పూర్తి వివరాలను డ్యూటీలో ఉన్న సమయంలో బయటపడ్డ ఆధారాలను బిజినెస్ లింకులు ప్రజల ఆవేదనను కలిపి తెలంగాణ పత్రిక లో ప్రత్యేక కథనంగా త్వరలో విడుదల చేయనుంది. బహుశా ఇది ఒక మండల పరిధిలో కాదు రాష్ట్రం మొత్తంలో చర్చనీయాంశం అయ్యే విషయమవుతుంది.

# పంటల దశల ఆధారంగా యూరియా సరఫరా.!

– దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య.

దుబ్బాక, ఆగస్టు07 (తెలంగాణ పత్రిక):

దుబ్బాక మండలంలోని పిఏసిఎస్ సొసైటీ, ఫెర్టిలైజర్స్ షాపులను గురువారం దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అందించడం జరుగుతుందని రైతులందరూ సహకరించాలన్నారు. పంటల దశలను బట్టి యూరియాను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పంటలకు ఒకే విడతలో పూర్తిగా సరిపడా యూరియాను ఒకేసారి తీసుకుపోదామని రైతులు అడగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. యూరియా ఎక్కువగా వాడడంతో



భూసారము క్షీణించి, చీడపురుగులు ఉధృతి పెరిగి దిగుబడులు తగ్గుతాయని తెలిపారు. దుబ్బాక మండలంలో 6 డిసిఎంఎస్, 2 హాకా సెంటర్లు, మన గ్రోమోర్ సెంటర్, పిఏసిఎస్ సొసైటీ ద్వారా రైతులకు యూరియా నిరంతరంగా సరఫరా చేయడం జరుగుతుంది, యూరియాకు బదులు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా వాడడం వల్ల భూమిలో రసాయనాలు పడవని, మొక్కకు అవసరం ఉన్న రసాయనాలు అందుతాయని అందువల్ల రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు. నానో యూరియాతోపాటు చీడపురుగుల మందు, పిచికారి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఒకసారి నానో యూరియా వాడితే దాదాపుగా 20 నుంచి 25 రోజుల వరకు సామర్థ్యం పంటలపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్ ,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం

– బీ ఆర్ ఎస్ నాయకుల విమర్శ

నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఉల్లి చిన్న మల్లయ్య, కర్ణకంటి వేణు, కనకయ్య, శ్రీకాంత్, రచ్చ సిద్దు, సిద్దేశ్వర్ గౌడ్, అనిల్, చింటూ గౌడ్, బన్నీ, అరవింద్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కొమురవెల్లి మల్లన్నపై ఒట్టు వేసి మరీ రూ.2 లక్షల లోపు ఉన్న పంట రుణాన్ని రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణాలను మాఫీ చేయకుండా మాట తప్పారని చెప్పారు. నంగునూరు మండలంలో మొత్తం 12,230 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారని చెప్పారు. వీరిలో కేవలం 5,663 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. రూ 2 లక్షల లోపు తీసుకున్న 2,946 రైతులకు, రూ.2 లక్షల



పైబడి రుణం తీసుకున్న 3,623రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. మండలంలో 46 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి, మిగతా 54 శాతం మందిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. రుణమాఫీ జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం అబద్ధమని, రైతులను మోసం చేశారని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చిందని, రైతులకు నేరుగా సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు.

# ఉద్వేగంతో సాగినా కామ్రేడ్ అయోధ్య అంతిమయాత్ర

-కన్నీళ్లు దిగమింగుకుని కడసారి వీడ్కోలు పలికిన ప్రజలు, అభిమానులు.

మణుగూరు ఆగస్టు 7, తెలంగాణ పత్రిక.

సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అయోధ్య అంతిమయా త్ర రామానుజవరం లో ఉద్వేగంగా సాగింది. కార్యక్రమానికి జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి సాబీర్ భాష, కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని, అయోధ్య పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలదండలతో ఘనంగా నివాళులర్పించారు. అయోధ్య అకాల మరణా నికి ఆకాశం కూడా కన్నీళ్లు పెట్టిన ట్టుంది, అంతిమయాత్రలో అప్పటికప్పుడు అకాల వర్షం చిరుజల్లులు అయోధ్య పై అక్షింతలుగా చల్లాయి. బాలసంచా మోత లతో ఆకాశం కూడా అరుణ వర్ణంగా మారింది. పార్టీ శ్రేణులు,



వందలా దిమంది నేతలు వెంట రాగా అయోధ్య భౌతిక కాయం తో వందలాది వాహనాలతో ర్యాలీగా అంతిమయాత్ర కొనసాగింది .అభిమాన నేతను కడసారి చూసేం దుకు ప్రజల సందర్శనార్థం అంబేద్కర్ కుడాలీలో, స్థానిక సిపిఐ కార్యాలయంలో, సందర్శ నార్థం వాహనాన్ని ఉంచారు. వందల సంఖ్యలో విద్యార్థులు, యువకులు పట్టణ ప్రజలు, వచ్చి నివాళులు అర్పించారు. అనంతరం అయోధ్య భౌతిక కాయాన్ని సిపిఐ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా నినాదాలు చేసుకుంటూ తన స్వగ్రామం రామానుజవరం తీసుకెళ్లారు. ట్రాఫిక్ జామ్ కావడంతో సిఐ నాగబాబు నేతృ త్వంలో సిబ్బంది వాహనాలను ట్రాఫిక్ ను క్లియర్ చేసి పక్కదా రులకు పంపిస్తున్నారు. పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు ఈ యాత్రలో పెద్దఎత్తున పాల్గొన్నా రు. 'లాల్ సలామ్ లాల్ సలామ్ కామ్రేడ్ అయోధ్య ' 'అయోధ్య అ మర్ రహే' 'రెడ్ సల్యూట్ కామ్రేడ్ అయోధ్య ' అన్న నినాదాలతో యాత్ర భాగించారు.

# నేడు పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లు

-ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలి

-స్పాట్ అడ్మిషన్ పొందిన వారికి ఫీ రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు వర్తించవు

- రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్

నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

పాలిసెట్ 2025 కౌన్సెలింగ్ ద్వారా భర్తీ కాకుండా మిగిలిపోయిన పాలిటెక్నిక్ డిప్లొమా సీట్లకు ఈ నెల ఎనిమిదవ తేదీన స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. పాలిసెట్ 2025 కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్ల అనంతరం కళాశాల స్థాయిలో నిర్వహించిన స్లైడింగ్ తరువాత రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఈసీఈ బ్రాంచిలో లో తొమ్మిది సీట్లు మిగిలాయని తెలిపారు. ఈ సీట్లకు శుక్రవారం




ఉదయం తొమ్మిది గంటలకు స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలిసెట్ ర్యాంక్ మెరిట్ కమ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తామని చెప్పారు. పాలిసెట్ రాసిన వారు స్పాట్ అడ్మిషన్ల సమయంలో అందుబాటులో లేనపుడు మాత్రమే ఎస్సెస్సీ మెరిట్ కమ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ఎస్సెస్సీ ఒరిజినల్ టీ సీ, పాలిసెట్ 2025 ర్యాంక్




కార్డు ఎస్సెస్సీ మార్కుల మెమో, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రాలతో రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో జరిగే స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ కు హాజరు కావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్స్ లో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీ రియింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వర్తించవని తెలిపారు. చేర్యాల, హుస్నాబాద్, సిరిసిల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా ఆయా కళాశాలల్లో శుక్రవారం స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఆయా కళాశాలల ప్రధానాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని చెప్పారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, ఆగష్టు 08 2025 కరీంనగర్



# ఉడుత - ఓ బుడుత గేయ సంపుటి పుస్తక ఆవిష్కరణ

**నంగునూరు ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి 300 పుస్తకాల అందజేత**

**నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):**





పెందోట వెంకటేశ్వర్లు రచించిన ఉడుత – ఓ బుడుత గేయ సంపుటి పుస్తకాన్ని గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు ప్రేరణ ఇచ్చే కవితలు, కథలు రాయడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కవి వెంకటేశ్వర్లు పాఠశాల గ్రంథాలయానికి సుమారు 300 పైగా పుస్తకాలు ఉచితంగా అందచేశారు, ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు 50 పుస్తకాల అందజేత....**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని గట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు తెలుగు బాల సాహిత్యానికి సంబంధించిన 50 పుస్తకాలను నంగునూరు మండలం బద్దిపడగకు చెందిన బాల సాహితీవేత్త, తెలుగు పండితుడు పెందోట వెంకటేశ్వర్లు అందించారు. గురువారం గట్ల మల్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ పుస్తకాలను పాఠశాలకు అందించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు రాసిన కథలతో పాటు, కవితలు, వ్యాసాలను సేకరించి పెందోట వెంకటేశ్వర్లు ప్రచురించారు. తను స్వయంగా రాసిన పుస్తకాలతో పాటు, సిద్ధిపేటకు చెందిన బాల సాహితీవేత్తలు రాసిన పుస్తకాలు వీటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు కవితలు కథలు రాసి పంపిస్తే వాటిని సవరించి ప్రచురించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. సందర్భంగా తమ పాఠశాలకు బాల సాహిత్య పుస్తకాలను అందించినందుకు వెంకటేశ్వర్లును సన్మానించారు.

# రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత

**-కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుని ఉదారత**



**నంగునూరు, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన చుక్క లక్ష్మయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్ లక్ష్మయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు గురువారం లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బెడ మహేశ్, కాయితి రమేశ్, పోతరబోయిన రమేశ్, రామారం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**-అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం**




**మణుగూరు ఆగస్టు 7, తెలంగాణ పత్రిక.**

మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి అంగన్వాడి సిడిపిఓ జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలను ఇవ్వడం వల్ల శిశువుకు ఆరోగ్యకరమైన జీవన ప్రామాణికత ఏర్పడుతుంది. కనీసం రెండు సంవత్సరాల వయసు వరకు తల్లిపాలను కొనసాగించడం శారీరక, మానసిక అభి వృద్ధికి ఎంతో కీలకం అని తెలిపారు. తల్లిపాలలో సహజ పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంపొందించే లక్షణాలు ఉన్నాయని వివరించారు. తల్లిపాల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం , ఆశా వర్కర్ లు, అంగన్వాడి టీచర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు

**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**



**నర్సంపేట ఆగస్టు 7 తెలంగాణ పత్రిక**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, శీలం సత్యనారాయణ,కొంపెల్లి రాజు పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ కుంభం కోమల్ రెడ్డి, , బానోత్ రమేష్,కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

# శ్రావణలక్ష్మీ!



సిరులను గురిపించు శ్రీమహాలక్ష్మియౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
వరములనొసగెడు వరమహాలక్ష్మియౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
సంతుక్షేమముఁ జూచు సౌభాగ్య లక్ష్మియౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
వైభవములనిడు వైభోగలక్ష్మియౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
ధనధాన్య ధైర్యమ్ము లొనగూర్చు మాతయౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
ముత్తైదు భాగ్యాల మురిపించు తల్లియౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి దేవి
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
సర్వశుభప్రద సంతోషిమాతయౌ
 శ్రావణ లక్ష్మికి స్వాగతమ్ము:
నిఖిలజగతినిఁ బాలించు నీరజాక్షి!
సకలజీవుల రక్షించు సన్నుతాంగి!
ఆర్తిగాఁ బిల్చు నతివల హారతిఁ గొని
యాదుకొనరావె,కనరావె యంబనీవె!

??? అరుణాస్వామి రాపోలు, సిరిపురం, యాదాద్రి భువనగిరి జిల్లా

# స్వచ్ఛత ఫ్రెండ్లీ రాఖీ వేడుకలు

**దుబ్బాక, ఆగస్టు07(తెలంగాణ పత్రిక):**



అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దుబ్బాక ప్రాజెక్టు రామక్కపేట సెక్టార్ పరిధిలోని రాజక్కపేటలో 3వ అంగన్వాడి కేంద్రంలో గురువారం 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన, ప్రీ స్కూల్ పిల్లలకు జన్మదిన వేడుకలు, స్వచ్ఛత ఫ్రెండ్లీ రాఖి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ ప్రతి తల్లి 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు నిండిన తర్వాత బాలామృతం ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు, బాలామృతంలో ఉండే పోషకాల గురించి అవగాహన కల్పించారు. ఏ కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, అంగన్వాడి టీచర్ చైతన్య, ఐకెపి సీఏ లావణ్య, తల్లులు, పిల్లలు, మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంచుకోవాలి

**– సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):**



విద్యార్థులు తమకిష్టమైన రంగంలో సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ విద్యాశాఖ, జిల్లా జౌళి శాఖల సౌజన్యంతో విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయా పోటీలలో విజేతలైన విద్యార్థులకు గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హైమావతి బహుమతులు అందజేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. బక్రి చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎండిన సంకటి సిరి చందన(9వ తరగతి) వ్యాస రచనలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని, దుగ్యాని చైతన్య (పదవ తరగతి) ఉపన్యాస పోటీలలో ద్వితీయ బహుమతి ని పొందారు. ఈ సందర్భంగా ఇది చెప్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, గైడ్ టీచర్ మామిడి పూర్ణచందర్ రావు సమక్షంలో బక్రి చెప్యాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు, బహుమతులను అందించారు. సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# హుజూరాబాద్ లో కార్డెన్ సర్చ్

**-సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం**

**హుజురాబాద్ ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)**





శాంతి భద్రతల పరిరక్షణకు భాగంగా పట్టణంలోని మామిండ్లవాడ కాలనీలో గురువారం భారీగా కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ వెంకటరమణ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు పలు ఇళ్లలో తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని 55 ద్విచక్ర వాహనాలు, 9 ట్రాక్టర్లు, 7 ఆటోలు, 3 కార్లు, 2 బొలెరో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు. అద్దెకు ఇచ్చే ముందు గుర్తింపు పత్రాలు పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏసీపీ వాసంశెట్టి మాధవి, నలుగురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, సుమారు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష రూపాయల విలువ గల ఆటోను సాయి ఆశ్రమానికి అందజేత



**జమ్మికుంట ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)**

మారుతి నగర్ లోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకు వీణవంక మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన అనుమండ్ల ఇందిరా ఆమె భర్త కీశే అనుమండ్ల సమ్మిరెడ్డి వారి కుమారుడు కిరణ్ కుమార్ కెనడాలో స్థిరపడి సి ఏ గా ఉద్యోగం చేస్తున్నారు.అనుమల్ల సమ్మిరెడ్డి జ్ఞాపకార్థంగా ఒక లక్ష రూపాయలు విలువ చేసే ఆటోను సాయి ఆశ్రమానికి వారు అందజేశారు.అట్టి ఆటోను హనుమకొండలో నివాసం ఉంటున్న వారి కూతురు అనూష చేతుల మీదుగా ఆటోను ప్రారంభించి ఆశ్రమానికి అందజేశారు.ఈ యొక్క ఆటోను అందజేయడానికి ప్రముఖ పాత్ర వహించింది, ఆశ్రమ ముఖ్య సలహాదారుడు ఆశ్రమ అభివృద్ధిలో అనునిత్యం పాలుపంచుకుంటున్న ముక్కా బాబన్న అనుసంధానకర్తగా వ్యవహరించి ఈ ఆటోను ఆశ్రమానికి అందించటానికి ముఖ్యపాత్ర వహించారు. జమ్మికుంట మండల పరిధిలో ఉన్న శాయంపేట,ధర్మారం,జమ్మికుంట,కొత్తపల్లి ఆబాది జమ్మికుంట చెలుపూరు తదితర గ్రామాలలో ఉన్న గ్రామాల నుండి డేస్ కాలర్స్ మానసిక దివ్యాంగ విద్యార్థుల కు ఈ ఆటో ఎంతగానో ఉపయోగపడుతుందని హనుమండ్ల ఇందిరా కుటుంబానికి ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు పేరెంట్స్ కమిటీ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...

# తెలంగాణ పత్రిక వార్తకు స్పందన

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6**




తెలంగాణ పత్రిక
ప్రధాన కూడలిలో వృధాగా పోతున్న మంచినీరు.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వృధాగా పోతున్న మంచినీరు అనే వార్త ఆగస్టు1 రోజున తెలంగాణ పత్రిక (తెలుగు దినపత్రిక) పేపర్ లో వచ్చిన వార్తకు గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి స్పందించి ఈరోజు కొత్త పైపును బిగించి లీకేజీ సమస్యను తీర్చారు ఇట్టి సమస్య పరిష్కారానికి కృషిచేసిన పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తెలంగాణ పత్రిక (తెలుగుదినపత్రిక) అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్ కి తరలింపు

**వేములవాడ రూరల్, ఆగస్టు,7 తెలంగాణ పత్రిక.**



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించటం, వీడియో తీయుటకు ప్రయత్నం చేయటం వంటి చర్యల కారణం గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ.మహిళల పట్ల అసభ్యకరం గా వ్యవహరించిన మహిళల ను శారీరకంగా మానసికంగా హింసించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని మహిళ లు వారి పై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించద్దు అని దైర్యం గా ముందు కు వచ్చి సంబందిత పోలీస్ స్టేషన్లో కానీ జిల్లా షీ టీమ్ కి గాని సంప్రదించాలి అని సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ పోరాటం ఉధృతం చేస్తాం

**భద్రాద్రి జిల్లా బిజెపి అధ్యక్షులు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రింట్ మీడియా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీజేపీ పార్టీ చేస్తున్న పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విరుద్ధంగా మత ప్రాతిపదికన ముస్లింలను బీసీలలో కలిపి, ముస్లింలకు 10% రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం అన్యాయం. ఇది జరిగితే మిగిలిన అసలైన బీసీ వర్గాలకు కేవలం 32% మాత్రమే మిగులుతుంది. ఇది బీసీల హక్కులపై జరగుతున్న ఘోరమైన మోసం. బీజేపీ పార్టీ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తుంది. బీసీల హక్కుల కోసం మేము చేస్తున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాము," అని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు, జిల్లా నాయకుడు జల్లారపు శ్రీను, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకుడు గొడుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించిన

**-పాఠశాల కరస్పాండెంట్ ఆరిపోయిన హుస్సేన్**




**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు,మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ అలరించారు. విద్యార్థినులు పాఠశాలలోని సోదరులకు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరె బోయిన హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావాన్ని కలిగి ముందుకు కొనసాగాలని, అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల అనుబంధం చాలా విలువైనదన్నారు. అదేవిధంగా విద్యార్థులు విద్యలో ముందుకు వెళుతూ ప్రతిభను సాధించి ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి

**-బీసీ రిజర్వేషన్ ను 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలి**

**-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. గురువారం కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ అంబేడ్కర్ సెంటర్ వరకు బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, కాసోజు రామాచారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీత లక్ష్మి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 42% బీసీ రిజర్వేషన్ ను సాధించేవరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి సత్రం అభివృద్ధి కి దాతల విరాళాలు

**మఠంపల్లి, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక)**



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి రెడ్డి అన్నదాన సత్రంలో అభివృద్ధి కోసం మిర్యాలగూడ యాదగిరి పల్లికి చెందిన జొన్నలగడ్డ ముకుందారెడ్డి తండ్రి మదన్ మోహన్ రెడ్డి, ఒక లక్ష 116 రూపాయలు అదేవిధంగా రంగారెడ్డి 50వేల రూపాయలు,నరసింహారెడ్డి 25 వేల రూపాయలు విరాళంగా సత్రం చైర్మన్ స్వాముల వెంకటేశ్వర రెడ్డి కి అందజేయడం జరిగింది. దాతల కుటుంబానికి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మునుముందు కూడా ఇటువంటి కార్యక్రమాల్లో మా భాగస్వామ్యం ఉంటుందని చెప్పి తెలియజేసినారు దీనిలో సత్రం జనరల్ సెక్రెటరీ సెప్టెంబర్ రెడ్డి,నాగిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సౌదా రెడ్డి, మదనమోహన్ రెడ్డి 15 ఆగస్టున సత్రంలో సుదర్శన హెూమం జొన్నలగడ్డ మదనమోహన్ రెడ్డి కుటుంబీకులు నిర్వహించుకోవడం కూడా జరుగుతుంది జొన్నలగడ్డ వారి సహాయ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పి తెలియజేసినారు. వారికి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

# రైతులకు సరిపడా యూరియా

**- రైతులు ఆందోళన చెందవద్దు...**

**-యూరియాను నిల్వ చేసి కృత్తిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు..**

**- మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ..**

**చిగురుమామిడి,ఆగస్టు07 (తెలంగాణ పత్రిక):**



మండలంలోని 17గ్రామాల రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందని,రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలోని ప్యాక్స్,డీసీఎంఎస్,ప్రైవేట్ డీలర్లు,మార్క్స్,ఎఫ్‌సీఓలు వంటి అన్ని అధికృత పంపిణీ కేంద్రాలకు యూరియా సరఫరా సజావుగా సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు భయంతో క్యూ కట్టాల్సిన అవసరం లేదని,భవిష్యత్‌లో కొరత వస్తుందని తప్పుగా అంచనా వేసి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి నిల్వ పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ చేస్తుందని,యూరియాను నిల్వ చేసి ఎవరైనా కృత్తిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అందుచేత,రైతులు తమ పంటల అవసరాన్ని బట్టి మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని కోరారు. నానో యూరియా (ద్రవ రూపకం) బాటిల్లు వాడకాన్ని రైతులు అలవాటుపరుచుకోవడం ఎంతో అవసరం ఉందని,భవిష్యత్‌లో చైతన్యవంతమైన,శాస్త్రీయమైన రైతు బాధ్యతగా మారుతోందన్నారు. మరిన్ని వివరాలకు రైతులు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను,వ్యవసాయ అధికారిని,ప్యాక్స్,డీలర్,డీసీఎంఎస్ కేంద్రాలను సంప్రదించాలని వారు కోరారు.

# గీత కార్మికుల హక్కులకై పోరాడుదాం

**-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు...**

**-సుందరగిరికి చేరుకున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర...**

**-బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన గీత కార్మికులు..**

**చిగురుమామిడి,ఆగస్టు07 (తెలంగాణ పత్రిక):**



అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,గీత కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరుల యాదిలో చైతన్య యాత్ర కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చేరుకున్న యాత్రకు గౌడ సంఘం నాయకులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరై గురువారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యతోపాటు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 2నుండి 18వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర వివిధ మండలాల మీదుగా కొనసాగుతుందని చెప్పారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్లుగీత కార్మికుల కొరకు ప్రజల కొరకు అహర్నిశలు పనిచేసి ఈ ప్రాంతంలో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరుడైన దేశిని చిన్నమల్లయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బైకు ర్యాలీ ప్రారంభం చేసి జిల్లా నలుమూలల్లో అమరులైన అమరులను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా 18న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. జిల్లాలోని కల్లుగీత కార్మికులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957లో 67సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం,తొట్ల మల్సూర్,బైరు మల్లయ్య,దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ,టిఎఫ్ టీల ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికె హక్కు,ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లుగీత వృత్తిపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్,థమ్స్ అప్ కోక్ కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందనీ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారన్నారు. ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయని,కల్లుతో పాటు నీరా,తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4వేలకు,ఎక్స్ గ్రేషియా 10లక్షలకు పెంపు,సొసైటీకి 5ఎకరాల భూమి,నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి అభివృద్ధి చేయాలన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని,ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12కోట్ల 94లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌనిసాంబయ్య,బుర్ర శ్రీనివాస్,కక్కెర్ల లక్ష్మీనారాయణ,తాళ్లపల్లి చిన్నరాజయ్య గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,గుడాల సంపత్ గౌడ్,తాళ్లపల్లి చిన్నచంద్రయ్య గౌడ్, కక్కెర్ల అనుమానులు గౌడ్,కక్కెర్ల చంద్రయ్య గౌడ్,మిడ్డి మల్లేష్ గౌడ్,బుర్ర సంపత్ గౌడ్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,కక్కెర్ల వెంకటస్వామి గౌడ్,కక్కెర్ల రాజయ్య గౌడ్,ముంజల అచ్చయ్య గౌడ్,కక్కెర్ల నారాయణ గౌడ్,పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్,కక్కెర్ల చంద్రయ్య గౌడ్,బొమ్మగాని రాజు గౌడ్ ,కక్కెర్ల రాజు గౌడ్,బొమ్మగానీ కృష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీకి మించి అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**

**-నిల్వల బోర్డులు, పూర్తి రికార్డు తప్పనిసరి...**

**-అమ్మిన ప్రతి బస్తాకు పూర్తి రికార్డు ఉండాలి...**

**-కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) 07 ఆగస్టు**





రిజిస్టర్లలో లోపాలు,అధికారులపై కలెక్టర్ ఆగ్రహం ఎరువుల విక్రయాల సరైన పత్రాలు అందుబాటులో లేనందున అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే, రిజిస్టర్ లో నమోదు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎరువుల దుకాణాల వద్ద రాసిపెట్టిన నిల్వలు, షాపు మరియు గోదాములో ఉన్న నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ఎరువుల విక్రయ వివరాలు మరియు నిబంధనల ప్రకారం ఉండకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా లేకపోవడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. సరైన పత్రాలు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అధికారులను ప్రశ్నించారు. పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘానికి 405 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఇప్పటివరకు 395 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు రిజిస్టర్లు నమోదు చేశారని, ఒక్కో రైతుకు సరఫరా కన్నా ఎక్కువ యూరియాను అందించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల ఆధారంగా యూరియాను అందించాలని ఇదివరకే అనేకమార్లు ఆదేశించిన, ఎందుకు పాటించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బస్తాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరలను పర్యవేక్షించాలనీ, తరచూ ఆకస్మిక తనిఖీలు చేయాలనీ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు అవసరానికి మించి ఎరువులు ఇవ్వరాదని, అదివల్ల కృత్రిమ కొరతలు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద నిల్వలు మరియు ధరల వివరాలు బోర్డులపై స్పష్టంగా చూపించాలనీ సూచించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వల పరిస్థితిని పరిశీలించారు. అమ్మిన ప్రతి బస్తా పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీజేపీ పార్టీ మతిస్థిమితం కోల్పోయింది - కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపి 50శాతం పరిమితిని ఎత్తివేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోవడం లేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోంది. పార్లమెంటులో బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరగా,ఇప్పటి వరకు సమాధానం రాలేదు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు,బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు,కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదు. రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు.ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు. బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపిస్తారని,రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు అని బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు,కరణ్, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాజన్ సంపర్క్ అభియాన్. ఇంటింటికి బిజెపి కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**చుంచుపల్లి మండల బిజెపి అధ్యక్షులు. బలగం శ్రీధర్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ (పోలింగ్ బూత్ నెం. 206, 207)లో మండల అధ్యక్షులు శ్రీ బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన, మహాజన్ సంపర్క్ అభియాన్ – ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ దేవకి వాసుదేవ రావు పాల్గొన్నారు. ముందుగా ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాల పంపిణీ, డోర్ స్టిక్కర్లు అంటించడం జరిగింది. అదేవిదంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ విఫలతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ పాలనలో గ్రామాభివృద్ధి: 24,948 కోట్లతో 12,000 కి.మీ. రోడ్ల నిర్మాణం, 383 వంతెనల నిర్మాణం 17.3 లక్షలకు పైగా వీధిదీపాల ఏర్పాటు 100% ఇళ్లకు తాగునీరు, 31.27 లక్షల మరుగుదొడ్లు ఇంటింటికి ఎల్ఈడి. బల్బుల పంపిణీ అంత్యోదయ లక్ష్యం... అన్నదాతకు మోదీ అండ: 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల లబ్ధిదారులకు ఉచిత బియ్యం 58 లక్షల మందికి ఉపాధి – 22,000 కోట్లు వెచ్చింపు 31.3 లక్షల రైతులకు పెట్టుబడి సాయం 80,000 కోట్ల ఎరువుల సబ్సిడీలు వరి సేకరణకు ?1.5 లక్షల కోట్ల వ్యయం మహిళా సాధికారత బీజేపీ ధ్యేయం: ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు ట్రిపుల్ తలాక్ రద్దు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బీజేపీ గ్యారంటీలు: రామగుండం ఎరువుల కర్మాగార పునరుద్ధరణ ఎయిమ్స్ సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ మిల్‌కు మద్దతు వందే భారత్ రైళ్ల కేటాయింపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి, అభివృద్ధి యాత్రను కొనసాగించాలి అంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు: జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నగంటి రాజు, జనరల్ సెక్రటరీ బుర్ర సతీష్, మాజీ మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు జల్లాపురం శ్రీను, గొడుగు శ్రీధర్, బడే రమేష్, సుప్పరి క్రాంతి, తుంపురు శివ, కృష్ణారెడ్డి, గుంపుల మహేష్, భూపతి రమేష్, మహంకాళి శంకర్, బానోత్ చంద్రమౌళి, జానకిరామ్, అన్ని పాసి మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

**-మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం వ్యక్తం చేసిన.**

**-ఐ ఎన్ టి యు సి, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై ఐఎన్టి యుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సూచన మేరకు, సత్తుపల్లి లోని జే.వి.ఆర్,ఓపెన్ కాస్ట్,కిష్టారం ఓపెన్ కాస్ట్, మరియు సత్తుపల్లి,సి.హెచ్.పి, పి.వి.కే,5 షాఫ్ట్ మైన్,జీ.కే,ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలు ఏరియా వర్క్ షాప్,ఆర్.సి.హెచ్.పి, సివిల్, ఎస్.ఎస్.పి.సి, జి.వి.టి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రెస్క్యూ స్టేషన్,తో సహా ఏరియా లో ఉన్న ఆల్ హెచ్.ఓ.డి,లకు డిమాండ్లతో పొందుపరిచిన మెమొరండం ఐఎన్టియుసి సెంట్రల్ మరియు బ్రాంచ్, ఫిట్ కార్యదర్శి,ఆల్ కమిటీ మెంబర్స్,కార్యకర్తలు,ఉద్యోగులందరూ కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది, అలాగే ప్రతి ఉద్యోగి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, పి.వి.కే,5 షాఫ్ట్ లో జరిగిన కార్యక్రమంలో రజాక్, మాట్లాడుతూ 11 ఏరియాలలో కార్మికులకున్న సమస్యలను 15 డిమాండ్స్,మెమొరండంలో పొందుపరిచి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లకు ఇవ్వడం జరిగింది, అలాగే స్థానికంగా ఉద్యోగులకు ఉన్న సమస్యలను కూడా డిమాండ్స్ లో పొందుపరచడం జరిగింది, ముఖ్యంగా కారుణ్య నియామకాలు ప్రతినెల నిర్వహించాలి, సొంత ఇంటి పథకం కలను, నెరవేర్చేలా తగు చర్యలు తీసుకోవాలి, ఇన్కమ్ టాక్స్ మూడు నుండి నాలుగు నెలల జీతం ఇన్కమ్ టాక్స్ కట్టడంలోనే సరిపోతుంది, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలి, భూగర్భ గనులు మూతపడే అవకాశం ఉన్నందున రానున్న రోజులలో కొత్త బొగ్గు బావులని సింగరేణి సంస్థతోనే ఏర్పాటు చేయాలి, సింగరేణి సంస్థలో ఉన్న అన్ని హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేసేందుకు స్పెషలిస్ట్ వైద్యులను ఏర్పాటు చేయాలి, అన్ని ఏరియాలలో ఉన్న హాస్పిటల్ లను అప్ గ్రేడ్ చేయాలి, హాస్పిటల్స్ నందు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేటట్టు చేయాలి, మెరుగైన క్యాడర్ స్కీమ్ ని విధానాన్ని ప్రవేశపెట్టి, నూతన ప్రమోషన్ పాలసీ ప్రవేశపెట్టాలి,ఎన్నో రోజులుగా ఊరిస్తున్న ఉద్యోగుల మారు పేర్ల సమస్యను త్వరగా పరిష్కరించాలి, 2024-25 సం"లాభాల వాటా వెంటనే ప్రకటించి, 35% శాతం బోనస్ ఉద్యోగులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలి, విజిలెన్స్ లో ఉన్న పెండింగ్ కేసులన్నీ త్వరగా పూర్తి చేయాలి, వివిధ కారణాల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారికి మరో అవకాశం కల్పించాలి, మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్ మరియు రెస్ట్ రూమ్ లో ఏర్పాటు చేయాలి, పైన పేర్కొన్న వివిధ డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేయడమైనది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూటిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు మేంగాని అశోక్, తీగల క్రాంతి కుమార్,కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎన్.రామారావు,గోపు కుమారస్వామి,ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి,జి.బాలాజీ, పి.నాగేశ్వరరావు,కే.నట్రాజ్,డి.శంకర్ బాబు, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, కిషోర్,బొద్దుల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్, బొజ్జ వెంకటస్వామి, కృష్ణ, సాగర్, చందులాల్, జయరాజ్,ఉమేష్, కే కుమార్, జయరాం, హనోక్ రాజ్, రమేష్, వీరభద్రం, సీతారాముడు, త్రిపాటి, భాను కమల్, విజయ్, లెనిన్ బాబు, ప్రసాద్, ఉమర్, కిషోర్, కృష్ణ, నాగుల శంకర్, సంపత్, కే నాగేశ్వరరావు, నజీర్, నవీన్, అన్వర్, హమీద్, వెంకట్ స్వామి, రాజశేఖర్, రెడ్డి, ఈశ్వర్, కాజా పాషా, కొప్పుల కుమార్, సలీం, సందీప్, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, డీలర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఓ ప్రైవేట్ స్కూల్ పై వేటు

**-ఇంచార్జి డీఈఓ అదేశాలనుసార సీజ్ చేసిన చుంచుపల్లి ఎం.ఈ.ఓ బాలాజీ**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనుమతులు లేని ఓ ప్రైవేట్ పాఠశాలను ఎట్టకేలకు చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు.నందా తండా పంచాయతీలో గత మూడేళ్ళుగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఒకటవ తరగతి నుంచి ఐదవవ తరగతి వరకు తరగతులు అక్రమంగా కొనసాగుతున్న ఆ పాఠాశాలకు గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.ఈ క్రమంలో నూతనంగా ఇంచార్జి డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి ఆదేశాలనుసారం మేరకు ఆ పాఠశాలకు చేరుకొని అనుమతులు ఉన్నాయా అని మరోసారి అడిగి, లేవని నిర్ధారించుకొని వేటు వేసి చర్యలు తీసుకున్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం నీరజ, డిసిబి సెక్రటరీ , సి.ఆర్పి.ఎస్ తో కలిసి వెళ్లి సీజ్ చేసినట్లు చుంచుపల్లి ఏంఈవో బాలాజీ తెలిపారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులను కొత్తగూడెం పట్టణంలోని వేరే బ్రాంచ్ కి పాఠశాల బస్సుల్లో తరలించారు.ఈ సమాచారం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అనుమతులు తీసుకోకుండా ఏ విధంగా పాఠశాలను కొనసాగించారని మండిపడ్డారు. తమ చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని లబోదిబోమన్నారు. అత్యధిక ప్రమాణాలు కల్పిస్తామంటూ అడ్మిషన్లు సమయంలో చెప్పే పాఠశాల యాజమాన్యం,సిబ్బంది కనీస వసతులు లేకుండా.. అనుమతులు పొందకుండా.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం సరికాదనే వాదన బలంగా వినపడుతుంది.

## ఆగస్టు 11న గిరిజన హక్కుల గర్జన

**- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు.బాలు నాయక్**

మఠంపల్లి, ఆగస్టు 7( తెలంగాణ పత్రిక)



ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఆగస్టు 9 నుండి 11వ తేదీ వరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తండాలు, మండల కేంద్రాల్లో నిర్వహిస్తూ ఆగస్టు 11వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి గిరిజన హక్కుల గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష మాలోతు.బాలు నాయక్..మాట్లాడుతూ రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించిందని అన్నారు. అందులో భాగంగా గిరిజనులను చైతన్యం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా గిరిజన హక్కుల దినోత్సవంగా జరుపుతున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగంలో ఆదివాసీ గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సవరణ చట్టాన్ని 2023లో ఆమోదించిందని ఆరోపించారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## జాతీయ చేనేత దినోత్సవం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 7 (తెలంగాణ పత్రిక):

శాయంపేట మండలం కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సహకార భవనంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి సింబల్‌గా నిలిచే చేనేతకు గుర్తుగా దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ నాగరికత ప్రగతిలో చేనేతకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేనేత పునరుజ్జీవం కోసం, చేనేత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం పని చేస్తోందని తెలిపారు. చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, రూ.లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ చేశామని గుర్తు చేశారు. నేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు, నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట చేనేత సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు పాల్గొన్నారు.

## నేడు అచ్చంపేట కు రానున్న మాజీ మంత్రి హరీష్ రావు..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) 07 ఆగస్టు



అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో గువ్వల బాలరాజు భారతీయ జనతా పార్టీలో చేరుతారని ప్రచారం సాగుతుంది, ఈ క్రమంలో గువ్వల బాలరాజు రాజీనామా చేసిన తర్వాత అచ్చంపేట నియోజకవర్గం లోని తన అనుచరులతో కలిసి గువ్వల సమావేశాన్ని నిర్వహించారు, అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ నేత పోకల మనోహర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజకీయ భిక్ష పెట్టిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. గువ్వల బాలరాజు రాజీనామా చేసిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది ఇటు గువ్వల బాలరాజు వెంబడి పోవాలా లేక బిఆర్ఎస్ పార్టీలో ఉండాల అనే ఆలోచనలో పడ్డారు కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం కావడానికి టిఆర్ఎస్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం రోజున అచ్చంపేటకు రానున్నారు కార్యకర్తలకు ధైర్యాన్ని ఇవ్వడానికి వస్తున్నారని సమాచారం, మొత్తానికి గువ్వల రాజీనామాతో అచ్చంపేటలో రాజకీయాలు రసవంతరంగా మారనున్నాయి.

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఎస్సై సుధీర్ కుమార్

కోదాడ : ఆగస్టు 07 ( తెలంగాణ పత్రిక )



రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఏ వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు. గురువారం జగయ్య పేట కొడాలి సుబ్బారావు సూపర్ స్పెషలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జగ్గయ్యపేట మండలం అగురారం గ్రామనికి చెందిన సీతమ్మ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం ప్యాకెట్ ఓ పాజిటివ్ అవసరం పడగా వారు ఏ వన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి కోదాడ టౌన్ ఎస్సై బొలిశెట్టి సుధీర్ కుమార్ కోదాడ టౌన్ పోలీస్ ఫోన్ చేయగా మేమిస్తామని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు. నజీర్ మాట్లాడుతూ. ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 9989197468 ఫోన్ చేసిన సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం

**-వివాహానికి హాజరవుతానన్న మాజీ మంత్రి**

హైదరాబాద్, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):



షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి... తన సోదరుడి కుమార్తె వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ నెలలో జరిగే పెళ్లి వేడుకకు రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ స్వయంగా కలవడం ప్రారంభించారు.ఈ క్రమంలో గురువారం ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లో ప్రత్యేకంగా కలిశారు. వివాహ పత్రికను అందజేస్తూ, కుటుంబ సభ్యుల తరఫున ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,వివాహానికి తప్పకుండా హాజరవుతాను" అని హామీ ఇచ్చినట్లు సమాచారం.ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి అన్ని రాజకీయ పార్టీల అగ్రనేతలతో సత్సంబంధాలు ఉన్నాయి. అందుకే వివాహానికి వారందరినీ స్వయంగా కలిసి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి హరీష్ రావును కూడా కలిసి పెళ్లి పత్రిక అందజేశారు.

## ప్రజాక్షేత్రంలోకి ఎలక్ట్రీషన్ తాజ్

**-నేడు తాజ్ పుట్టినరోజు వేడుకలు**

మఠంపల్లి, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక)



అతడిది కష్టపడే తత్వం గ్రామంలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ అందరి వాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.అతడే మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ ఎలక్ట్రిషియన్ తాజుద్దిన్. గ్రామంలో ఇప్పటి వరకు విద్యుత్ సమస్య లేకుండా ఉన్నది అంటే అది సయ్యద్ తాజుద్దిన్ కృషి అని గ్రామస్థులు పేర్కొంటున్నారు.ఒక పక్క మదీనా యూత్ ఉపాధ్యక్షుడు గా సేవలందిస్తూనే ఒకానొక సందర్బంలో తన విధులలో భాగంగా విద్యుత్ స్థంభం పై పని చేస్తుండగా విద్యుత్ అధికారి నిర్లక్ష్యం వల్ల విద్యుత్ షాక్ తగిలి మృత్యువుతో పోరాడి గెలిచాడు. ఆరోగ్యం సహకరించపోయిన గ్రామస్తుల క్షేమం కోసం తన విధులలో చేరివిద్యుత్ లో ఎలాంటి సమస్య లేకుండా తన విధులు నిర్వహించడం జరిగింది. గ్రామస్థుల నోటిలో నాలుకలా ఉండే తాజ్ గ్రామస్థుల కోరిక మేరకు తన పుట్టినరోజు సందర్బంగా రాజకీయాలలో ప్రవేశస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రజల దీవెనలతో రాజకియ రంగంలో కూడా విజయం సాధించాలని కోరుకుందాం

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన

**–బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి.**

నల్లబెల్లి ఆగస్టు 7 తెలంగాణ పత్రిక



ముచింపుల్ల తండా గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు సదర్ లాల్ నిన్న నల్లబెల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండ లోని చక్ర వర్తి హాస్పిటల్ లో అడ్మిట్ కాగా హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి మాజీ ఉప సర్పంచ్ గుగులోతు రాజు నాయక్, గుగులోత్ రవీందర్ తో పాటు గ్రామ పార్టీ నాయకులు పరామర్శించారు.

## పాలస్తీనా పై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలి. సిపిఐ



(తెలంగాణ పత్రిక ఆగస్టు 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలస్థీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఈరోజు సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు జరిగే నిరసన ప్రదర్శన ఉదయం 10 గంటలకు స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి జడ్పీ సెంటర్ వరకు కొనసాగుతుందని దీనిలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఇజ్రాయిల్ ఖండించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు ఈరోజు స్థానిక రైతు బజార్ కాంగ్రెస్ ఆఫీస్ సెంటర్ బస్టాండ్ తదితర సెంటర్లలో కరపత్రాలు పంచుతూ సభ నిర్వహించారు ఈ సందర్భంగా మహమ్మద్ సలాం సాంబశివరెడ్డిలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పాలస్థినపై ఇజ్రాయిల్ దాడి చేస్తూ మారన్ హెూమాన్ని ఇప్పటికే 90000 వరకు చనిపోయారని లక్షల మంది వికలాంగులుగా మారారని ఆకలి కేకలతో పసిప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని పసిపిల్లల్ని తుపాకులతో కాల్చి పారేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరు కూడా ఖండిస్తూ ఏడో తేదీన జరిగే సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు జాలా నరసింహారావు ఎస్కే చానా డి శేఖర్ నాయక్ చింతకుంట్ల దుర్గానాథ్ ఎండి రహిమాన్ రాజు శ్రీదేవి లాలు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినబిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేష్టం



కొడకండ్ల ఆగస్టు 8( తెలంగాణ పత్రిక) :

పుట్టినబిడ్డకు ముర్రుపాలు తప్పకుండా పట్టాలని అవి ఎంతో శ్రేష్టమని ఎంఆర్వో కోల చంద్రమోహన్ అన్నారు. మండలకేంద్రంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఆర్వో కోల చంద్రమోహన్, డా.భారతి పాల్గొన్నారు. డా.భారతి మాట్లాడుతూ ముర్రుపాలు త్రాగిన పిల్లలు చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ఇదే సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరళ, అంగన్వాడీ కార్యకర్తలు ఉప్పల సరిత, ఉప్పలక్ష్మీ, మహమూద , నర్మెట మంజుల, శారద , వినోద, చిన్నారుల తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువులకు తల్లిపాలు ముఖ్యం - కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా: శివరాం.



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) 07 ఆగస్టు

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా నవజాత శిశువుల తల్లులు, రోగి సహాయకుల సమక్షంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాలు తాగించడం వలన శిశువుకి మరియు తల్లులకు చాలా రకాలుగా ఉపయోగకరంగా ఉంటుందని పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపొదించడంతో పాటు నిమోనియా, విరోచనాలు, చర్మపు ఎలర్జీలు రాకుండా ఉండటానికి తోడ్పడుతుందని,అందుకే మొదటి ఆరు నెలల పాటు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే పట్టించి ఆరు నెలల తర్వాత పిల్లల ఎదుగుదలకు అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించడం మంచిదని సూచించారు. తల్లిపాలు ఇచ్చే తల్లులకు గర్భసంచి మరియు రొమ్ము క్యాన్సర్ వంటివి రాకుండా తోడ్పడుతుందని డాక్టర్ యశోద సూచించారు.కార్యక్రమంలో డాక్టర్లు పాండురంగ, విష్ణు, షకీల్, సుష్మ ,స్వప్న, ఉదయ్, శిరీష మరియు నర్సింగ్ ఆఫీసర్స్ పారమెడికల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# అప్పు తీర్చమన్నందుకు హతమార్చాలనుకున్నాడు

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక.

అప్పు ఇచ్చిన మహిళనే కిడ్నాప్ చేసి హతమార్చాలనుకున్నాడొక దుర్మార్గుడు కిడ్నప్ చేసి తీసుకెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది దాంతో విషయం బయటపడింది.శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలుఅప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్ గౌడ్ ఆమె పై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఆశాజ్యోతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్, వెంకటేష్, సాయితో కలిసి మారుతి ఎర్టిగా వాహనంలో ఆసుపత్రి గేటు వద్దకు వచ్చి ఆమెను



బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి చంపేస్తామని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద



ముందు వైపు నుండి వస్తున్న బీఎండబ్ల్యూ వాహనాన్ని ఢీకొట్టింది. ఫలితంగా పద్మజకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం శంషాబాద్ పట్టణంలోని ఆర్కాన్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంచుకోవాలి

**– సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులు తమకిష్టమైన రంగంలో సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ విద్యాశాఖ, జిల్లా జౌళి శాఖల సౌజన్యంతో విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయా పోటీలలో విజేతలైన విద్యార్థులకు గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హైమావతి బహుమతులు అందజేశారు. సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. బక్రి చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎండిన సంకటి సిరి చందన(9వ తరగతి) వ్యాస రచనలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని, దుగ్యాని చైతన్య (పదవ తరగతి) ఉపన్యాస పోటీలలో ద్వితీయ బహుమతి ని పొందారు. ఈ సందర్భంగా ఇది చెప్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, గైడ్ టీచర్ మామిడి పూర్ణచందర్ రావు సమక్షంలో బక్రి చెప్యాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు, బహుమతులను అందించారు. సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# భూమి సునీల్ ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన

నేరేడుచర్ల ఆగస్టు 07: తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశంలోనే గొప్ప చట్టం అని భూమి, రెవెన్యూ చట్టాల న్యాయ నిపుణులు భూమి సునీలు అన్నారు. గురువారం లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లిప్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాగు న్యాయ యాత్రలో భాగంగా నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూభారతి రెవెన్యూ, వ్యవసాయం, విత్తన చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విత్తనాలకు సంబంధించి 50 చట్టాలు ఉన్నాయని, 25 చట్టాలు రాష్ట్ర పరిధిలో, మరో 25 చట్టాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని వెల్లడించారు.విత్తన చట్టాలు మొత్తం 174 వరకు ఉన్నాయని, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు నష్ట పరిహారము పొందాలంటే విత్తనాలు కొన్న రసీదు, సంబంధిత వివరాలు



ఉండాలన్నారు. విత్తనాలు అమ్మాలంటే సీడ్ లైసెన్స్ ఉండాలని,లైసెన్స్ ఉన్న షాపులోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలు కోర్టుకు వెళ్లకుండానే రెవెన్యూ అధికారుల పరిధిలోనే పరిష్కారమవుతాయన్నారు. రైతులు భూ చట్టాలు, హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అంతకు ముందు రైతులు భూమికి సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. భూదాన రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు.పురుగు మందులు విపరీతంగా ఉపయోగించటం వల్ల మట్టి విషతుల్యమైందని విచారం వ్యక్తం చేశారు.విషపూరితమైన మట్టిలో పండిన పంటలు విషపూరితమై ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. నకిలీ విత్తనాలు వాడకుండా లోకల్ సీడ్స్ వాడాలన్నారు. తెలంగాణ విత్తనాలు మేలు రకంగా ఉంటాయని, వాటినే వాడాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సురిగి సైదులు, హుజూర్నగర్ వ్యవసాయ సాయ సంచాలకుడు రవి, మండల వ్యవసాయ అధికారి జావేద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

# జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**-ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**-ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**

**-సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల ఆగష్టు 07(తెలంగాణ పత్రిక)





గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ఎం.పి. ఓ.పంచాయతీ కార్యదర్శులు,ఏ.ఎన్.ఎం.లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ డెంగ్యూ,మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని,ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి అరికట్టాలని అన్నారు.డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ప్రత్యేకంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని,చుట్టుపక్కల ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి బాధ్యతతో గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, నీటి నిల్వ ఉండకుండా చర్యలు, అధికంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యల చేపట్టాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ఏరియాలను గుర్తించి అక్కడ డ్రై డే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు.ప్రతి గ్రామంలో వారానికి రెండు సార్లు మంగళవారం,శుక్రవారం డ్రై డే కార్యక్రమం జరగాలని అన్నారు.ఆశా, ఏ.ఎన్.ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి నీటి నిల్వ వల్ల కలిగే నష్టాలు,దోమల తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు.ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు.డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని,మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు.ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగి కు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించడం పరిసర ప్రాంతాల పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు.డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని,రక్త కణాలు ఎలా ఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు.మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని,దయచేసి అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విడుదల నిర్వహించాలని అన్నారు.సిరిసిల్ల,వేములవాడ ఆసుపత్రులకు అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు.ప్రతి పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు,వ్యాధి నిర్ధారణ కిట్లు 20% బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో ఆస్తిపన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రజిత, సిరిసిల్ల,వేములవాడ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు పెంచలయ్య,జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్టిన్,ఎం.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు,ఏ.ఎన్.ఎం.లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.